ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam ,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
5-9-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 218 పేజీలు: 12 వెల: 6.50

నేపాల్ కరెన్సీపై భారత్ భూగాగాల మ్యాప్‌లు!
రాహుల్‌తో భేటీ అయిన రెజ్లర్లు ఫొగట్, పూనియా
5లో

# వరద బాధితులకు పూర్తి సాయం


బుధవారం బుడమేరు ముంపులో లోతట్టు ప్రాంతాలు


## బుడమేరు వరదకు గత ప్రభుత్వ తప్పిదాలే కారణం

### మంచి చేస్తుంటే బురద జల్లడమేమిటి?

### బాధితులకు 25 కిలోల బియ్యం, అన్ని నిత్యావసరాలు

### మృతుల కుటుంబాలకు రూ. 5లక్షల ఆర్థిక సాయం

### నాలుగవ రోజున వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సిఎం చంద్రబాబు


బుధవారం విజయవాడలో మీడియాతో సిఎం చంద్రబాబు

**విజయవాడ సెప్టెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా అంబులెన్స్‌లను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలపై మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి కుటుంబానికి సాయం అందించాలన్నారు. వరదల్లో చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించాలని చెప్పారు. ఎవరూ రాకపోతే ప్రభుత్వం తరపునే గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి నిత్యావసరాలు అందజేయాలి. 25 కిలోల బియ్యం, లిటర్ పామాయిల్, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళదుంపలు, కిలో చక్కెర ఇవ్వాలి. మొబైల్ రైతుబజార్లు ఏర్పాటు చేసి తక్కువ ధరకు కూరగాయలు అందజేయాలి. ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా చర్యలు చేపట్టి సాధారణ స్థితికి తీసుకొస్తున్నాం. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం తరపున అందించాలి. జ్వరాల నుంచి జాగ్రత్తలపై కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్యపరచాలి. ఎవరికి ఏ మెడిసిన్ కావాలన్నా అందుబాటులో ఉంచాలి. పంటనష్టంపై అంచనాలు నమోదు చేయాలి అని చంద్రబాబు తెలిపారు. విధుల్లో ఉన్న హెలికాప్టర్ల ద్వారా అందుతున్న సాయంపై వివరాలు అడిగి సిఎం తెలుసుకున్నారు. మిగిలిన హెలికాప్టర్లను కూడా వీలైనంత త్వరగా రప్పించాలని అధికారులకు ఆదేశించారు. ఆహార పంపిణీ ఎంతమేరకు పంపిణీ చేశారో డివిజన్ల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఇతర జిల్లాల్లో తయారు చేసి తరలిస్తున్న ఆహారంపైతో పాటుగా పునరావాస కేంద్రాలకు వచ్చే వారికి దుస్తులు సిద్ధంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేసారు. బాధి >>2

# శాంతించని వరుణుడు

## విజయవాడ, పలు జిల్లాల్లో మోస్తరునుంచి భారీ వర్షాలు

## రాష్ట్ర వ్యాప్తంగా 23 మంది మృతి, 78 చెరువులు, కాలువలకు గండ్లు

**విజయవాడ సెప్టెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వరుణుడు ఇంకా శాంతించడం లేదు. బుధవారం పలు చోట్ల మళ్లీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలు, వరదలు తగ్గుముఖం పట్టినప్పటికి, ఇప్పటికే ముంపులో వున్న ప్రాంతాల్లో నీరు తగ్గడం లేదు...భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 23 మంది మృతిచెందారని ఏపీ ప్రభుత్వం వర్గాల సమాచారం. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో 12 మంది, గుంటూరు జిల్లాల్లో ఏడుగురు, పల్నాడు జిల్లాలో ఒకరు మరణించినట్లు వెల్లడించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. >>2


బాలింతలు, గర్భిణులను ఆస్పత్రులకు తరలిస్తున్న సహాయక సిబ్బంది

## బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం

### భారీ వర్షసూచన

**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి మరో ముప్పు పొంచి ఉన్నట్లు తెలుస్తోంది. బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని వాతావరణ నిపుణులు తెలిపారు. దీని ప్రభావంతో మరోసారి భారీ నుండి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలోని గోదావరి జిల్లాలతో పాటు విజయ >>2


బుధవారం పునరుద్ధరించిన ట్రాక్‌పై వెళ్లుతున్న ట్రైన్

## విజయవాడ-హైదరాబాద్ మధ్య రైళ్ల పునరుద్ధరణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 4ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకారణంగా రైల్వే ట్రాక్ దెబ్బతినడంతో విజయవాడ ....హైదరాబాద్ మధ్య రైళ్ల రాకపోకలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. వర్షాల కారణంగా పలు జిల్లాల్లో రైల్వే ట్రాక్‌లు దెబ్బతిన్నాయి. మహబుబాబాద్ జిల్లా ఇంటికన్నె వద్ద రైల్వే ట్రాక్ కొట్టుకుపోయింది. దీంతో రైలు రాకపోకలు నిలిచిపోయాయి. రైల్వే ట్రాక్ దెబ్బతిన్న ప్రాంతాల్లో రైల్వే అధికారులు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టారు. కేవలం 36 గంటల్లోనే మరమ్మతు పనులు పూర్తి చేశారు. బుధవారం సాయంత్రం ట్రాక్‌పై ట్రయల్ రన్ నిర్వహించారు. రైల్వే ఉన్నతాధికాలు నుంచి క్లియరెన్స్ వస్తే యధావిధిగా కొనసాగుతాయని దక్షిణ మధ్యరైల్వే అధికారులు పేర్కొన్నారు. మహబుబాబాద్ కేసముద్రం సమీపంలో మరమ్మతు పనులు పూర్తి కావడంతో >>2

# అలసత్వం వద్దు

## వరదల పరిస్థితి, ఎగువనుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని అంచనా వేయండి

## ఏలేరు ముంపు ప్రభావ గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయండి

## వైఎస్సార్సీ నేతలు ఆరోపణలు మాని, వరద సహాయంలో పాల్గొనాలి

## మొత్తం 6 కోట్ల విరాళం ప్రకటించిన డి.సిఎం పవన్


బుధవారం వరదలపై సమీక్షిస్తున్న డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ సెప్టెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద సహాయక చర్యలను అశ్రద్ధ,అలసత్వం లేకుండా చేపట్టాలని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అధికారులకు సూచించారు. వరదల పరిస్థితి,ఎగువ ప్రాంతాలనుంచి వస్తున్న నీటి ప్రవాహంపై దృష్టి, ముంపు అవకాశాలున్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ప్రజలకు నిత్యావసరాలు, ఆహారం, తాగు నీరు, ఔషదాలు అందుబాటులో ఉంచాలి, ఏలేరుకు వరదపై జిల్లా కలెక్టర్, అధికారి యంత్రాంగానికి దిశానిర్దేశం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న జలప్రవాహంతో ఏలేరు జలాశయానికి వరద ముప్పులు పొంచిఉన్నందున ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడ జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై పవన్ కల్యాణ్ జిల్లా అధికార యంత్రాంగంతో మాట్లాడారు. ఏలేరుకి వచ్చిన వరద నీరు, ఈ రోజు సాయంత్రం నుంచి విడుదల చేయాల్సిన పరిస్థితిని కలెక్టర్ వివరించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకి ఏలేరుకి వచ్చిన వరదనీరు, ఈరోజు సాయంత్రం నుంచి విడుదల చేయాల్సిన పరిస్థితిని కలెక్టర్ వివరించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకి ఏలేరు రిజర్వాయర్ కి 20.2 టీఎంసీలు నీరు చేరుకుందనీ, క్రమంగా నీరు వదలాల్సి ఉంటుందని తెలిపారు. ఈ రోజు సాయంత్రం 500 క్యూసెక్కులనీరు విడిచిపెడతామని చెప్పారు.

పిఠాపురం, పెద్దాపురం, నియెజక వార్గలవైపు నీరు మళ్లుతుందన్నారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ అధికారులకి దిశానిర్దేశం చేశారు. పిఠాపురం నియోజకవర్గంలో గొల్లప్రోలు ప్రాంత ప్రజలను రైతులను అప్రమత్తం చేయాలి. జగనన్న కాలనీ ఇప్పటికే మంపులో ఉన్నందున అక్కడివారికి నిత్యావసరాలు అందించాలి. ఇబిసి కాలనీ, సూరంపేట రైల్వే స్టేషన్ ఏరియా సితానగరం, లక్ష్మణపురం, మల్లవరం, ఎ.విజయనగరం, ఏకే మల్లవరం గ్రామాల >>2

## వైఎస్సార్సీ నేతలకు హైకోర్టులో చుక్కెదురు

### అరెస్టునుంచి మినహాయింపునకు కోర్టు తిరస్కృతి

**విజయవాడ,సెప్టెంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేతలకు హైకోర్టులో చుక్కెదురైంది. తెలుగుదేశం పారీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ముందస్తు బెయిలుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ప్రస్తుత సిఎం,అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నివాసంపై దాడి కేసులోను ముందస్తు బెయిల్‌కు హైకోర్టు నిరాకరించింది. దీనిపై సుప్రీంకోర్టులో అప్పీలు చేసుకునే వరకు అరెస్ట్ చేయకుండా ఆదేశాలివ్వాలని వైకాంగ్రెస్‌నేతలు న్యాయస్థానానికి విజ్ఞప్తి చేశారు. అరెస్ట్ నుండి మినహాయింపు ఇవ్వొద్దని తెలుగు దేశం పార్టీతరపు న్యాయవాదులు కోర్టును కోరారు. దీనిపై మధ్యాహ్నం తర్వాత హైకోర్టు నిర్ణయం వెలువరిస్తానని స్పష్టం చేసింది.అయితే సాయంత్రం హైకోర్టు ఈ కేసులో పైకోర్టుకు అప్పిల్‌కు అవకాశం ఇచ్చిన, అప్పటి వరకు అరెస్ట్‌లు ఆపలేమని స్పష్టంచేసింది. టిడిపి కార్యాలయంపై దాడి చేసిన వారికి ముందస్తు >>2

## మావోయిస్టు అగ్రనేత జగన్ కాల్పుల్లో మృతి

### కేంద్ర కమిటీ సభ్యుడిగా బాధ్యతల నిర్వహణ

### అతని తలపై రూ.25 లక్షల రివార్డు

### ధ్రువీకరించిన ఛత్తీస్‌గఢ్ ఐజి సుందర్‌రాజన్



**చర్ల, ప్రభాతవార్త :** మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ మంగళవారం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దంతెవాడ, బీజాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలోని కోహగావ్ పురంగోల్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో మృతిచెందాడు. మంగళవారం జరిగిన ఎదురుకాల్పుల్లో 9 మంది మావోయిస్టులు మృతిచెందగా అందులో ఆరుగురు మహిళలు ఉన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు మాచర్ల ఏసోబు >>2

## తెలుగు రాష్ట్రాల మీదుగా పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త:** రానున్న గణేష్ చతుర్థి, దసరా, దీపావళి, చాట్ పండుగల నేపథ్యాన్ని పురస్కరించుకుని రైల్వే శాఖ వివిధ ప్రాంతాలకు పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను >>2

# వరద తగ్గినా.. బురదలోనే

## విరామం లేకుండా సేవలందిస్తున్న కేంద్ర, రాష్ట్ర సహాయక బృందాలు

## బుడమేరు గండిని పూడ్చే పనులను స్వయంగా పర్యవేక్షించిన మంత్రి లోకేష్


రాష్ట్రంలో వరద పరిస్థితిని పరిశీలిస్తున్న మంత్రి లోకేష్

**విజయవాడ సెప్టెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరంలో బుధవారం మోస్తరు వర్షం కురుస్తోంది. దీంతో వరద ముంపులో ఉన్న పలు ప్రాంతాల్లో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. విజయవాడలోని వరద భాధితులు నాలుగోరోజు కూడ ముంపులోనే ఉన్నారు. పలు చోట్ల ప్రవాహం తగ్గినా దిగువ ప్రాంతాలను వరద వీడలేదు. ఇప్పటికే వేల మంది భాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. వేర్వేరు ప్రాంతాల్లో మంగళవారం ఒక్కరోజే 12 మృతదేహాలు లభ్యమయ్యాయి. వరద భాధితులకు స్వచ్ఛంధ సంస్థలు సహాయం చేస్తున్నాయి. ఆయా సంస్థల తరపున ఆహార పొట్లాలను పంపిణీ చేస్తున్నారు.ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజక వర్గంలో భారీ రోడ్లు దెబ్బతిన్నాయి. కట్టలేరు ఉధృతితో అప్రోచ్ రోడ్డుకు గండిపడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. టేకులపల్లి-గానుగపాడు మార్గంలో వంతెన, రహదారికి గండ్లుపడ్డాయి. తిరువూఉ-అక్కపాలెంరహదారి కోతకు గురై రాకపోకలు నిల్చిపోయాయి.ఎన్టీఆర్ జిల్లాలో మున్నేరు సాధారణ ప్రవాహ స్థాయికి చేరింది. నందిగామ నియోజక వర్గంలో 13,800 హెక్టార్లలో పంట నష్టం ఏర్పడింది. వరి,పత్తి,మిర్చి,పెసర,మినుము పంటలకు నష్టం చేకూరింది. నియోజక వర్గంలో 30 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయి. జగ్గయ్యపేట నియోజక వర్గంలో 4 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. జగ్గయ్యపేట మండలం అన్నవరం-బూదవాడ మధ్య రహదారి దెబ్బతింది. వత్సవాయి మండలం ఆళ్ళూరుపాడు, వేమవరంలో, పెనుగంచిప్రోలు మండలం ముచ్చింతల, అనిగండ్లపాడులో రోడ్లు దెబ్బతిన్నాయి.వివిధ ప్రాంతాల నుండి వస్తున్న పారిశుధ్య కార్మికులు,రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున పారిశుధ్య కార్మికులు విజయవాడకు చేరుకుంటున్నారు. వరద ప్రభావం తగ్గినప్రాంతాల్లో వారు పనులు చేపడుతున్నారు. అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతంలో వరద ప్రభావం >>2

# ఏ బ్యాంకు నుంచైనా పింఛన్ 'డ్రా'

## వచ్చే జనవరి నుంచి అమలు

## -కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఇపిఎఫ్ పింఛన్ దారులకుకేంద్రం గుడ్‌న్యూస్‌చెప్పింది. దేశంలో ఎక్కడినుంచి అయినా ఏ బ్యాంక్ నుంచి అయినా పింఛన్ తీసుకునేందుకు వీలు కల్పించింది. ఈ మేరకు సెంట్రలైజ్డ్ పెన్షన్‌పేమెంట్ వ్యవస్థను తీసుకొచ్చేందుకు ఇపిఎఫ్ ఆమోదం తెలిపినట్లుకేంద్ర కార్మిక మంత్రి ఇపిఎఫ్‌ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్‌మన్సుఖ్ మాండవీయా వెల్లడించారు. 2025 జనవరి ఒకటినుంచి ఈ సదుపాయం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. దీనివల్ల 78 లక్షలమంది పింఛన్ దారులకు ప్రయోజనం కలగనుందని తెలిపారు. ఈపీఎఫ్‌ఒ ఆధునీకరణలో సెంట్రలైజ్డ్ పేమెంట్ సిస్టమ్ కీలక మైలురాయి అనిమాండవీయ పేర్కొన్నారు. పింఛన్‌దారులు ఏళ్లుగాచేస్తున్న డిమాండ్‌కు దీనితో పరిష్కారం లభిస్తుందని చెప్పారు. దీనివల్లపెన్షనర్లు ఇకపై దేశంలోని ఏప్రాంతం నుంచి అయినా ఏ బ్యాంకుకు చెందిన ఏశాఖనుంచి అయినా పింఛన్‌పొందే వీలుంటుందన్నారు. పింఛన్‌దారులు ఒకప్రాంతంనుంచి ఇంకోప్రాంతానికి వెళ్లినపుడు పెన్షన్ పేమెంట్ ఆర్డర్ బదిలీచేసుకోవాల్సిన అవసరం ఉండదు. దీనితోపాటు ఏదైనా బ్యాంక్ లేదా శాఖను మార్చుకునే సందర్భంలో కూడా ఈ సదుపాయం ఎంతో మేలుచేస్తుంది. ప్రస్తుత పెన్షన్ పంపిణీ వ్యవస్థలో సిపిపిఎస్ సమూల మార్పులకు శ్రీకారంచుట్టనుంది. ప్రస్తుత ఇపిఎఫ్ఒ జోనల్, ప్రాంతీయ కార్యాలయాలు కేవలం 3-4 >>2



వరద ముంపు ప్రాంతంలో జెసిబిలో ఒక బాలికను ఓదారుస్తున్న చంద్రబాబు

# శాంతించని వరుణుడు

>> రాష్ట్ర వ్యాప్తంగా 1,74,370 ఎకరాల్లోపంట, 18,424 ఎకరాల్లో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. 2.34 లక్షల మంది రైతులు నష్టపోయారు. 60వేల కోళ్ళు , 222 పశువులు మృతిచెందాయి. వరదల వల్ల 22 సబ్‌స్టేషన్‌లు, 3312 కి.మీ మేర రోడ్లు దెబ్బతిన్నాయి. 78 చెరువులు, కాలువలకు గండ్లు పడ్డాయి. వర్షం, వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా 6,44,536 మంది నష్టపోయారు.

193 రిలీఫ్ క్యాంపుల్లో 42,707 మంది ఆశ్రయం పొందుతున్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు 50 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. ఆరు హెలికాప్టర్లు పనిచేస్తున్నాయి. 228 బోట్లను రెస్క్యూ ఆపరేషన్‌కు వినియోగిస్తున్నాం. 317 గజ ఈతగాళ్లను రంగంలో దింపినట్లు అని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ తెలిపారు. విజయవాడలో కురిసిన మోస్తరు వర్షంతో వరద బాధితులకు అందించే సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది.

ఉమ్మడి గోదావరి జిల్లాల్లోను గుంటూరు, బాపట్ల, గోదావరి జిల్లాల్లో బుధవారం ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో భారీ వర్షం పడుతోంది. రాజమహేంద్రవరం నగరంతో పాటు అమలాపురం, మండపేట, పి.గన్నవరం, కొత్తపేట, రాజోలు, రాజానగరం, అనపర్తి, కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురంలో వర్షం జోరుగా కురుస్తోంది. దీంతో గోదావరిలో వరద ప్రవాహం పెరిగింది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 7.6 అడుగులకు చేరడంతో సముద్రంలోకి 4.64 లక్షల క్యూసెక్కుల వరద విడుదల చేస్తున్నారు.బాపట్ల జిల్లాలోని కృష్ణానది తీరంలో మళ్లీ వరద కురుస్తుండటంతో లంక గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రేపల్లె, కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో వర్షం పడుతోంది. వరద తగ్గి ఊపిరి పీల్చుకుంటున్న సమయంలో మళ్లీ వర్షాలు కురుస్తుండటంతో తీరప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వరద తగ్గుతోంది. 4.81 లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది. మధ్యాహ్నానికి ఇది మరింత తగ్గే అవకాశముంది. ప్రస్తుతం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. పులిచింతల ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 2.36 లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది. అక్కడ వరద తగ్గడంతో ప్రకాశం బ్యారేజీపై ఒత్తిడి తగ్గింది. మరోవైపు బుడమేరు గండికి దేవినగర్ భాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. నిడమానూరు, ఎనికేపాడు, ప్రసాదంపాడు కాల్వగట్ల ప్రాంతవాసులకు రాష్ట్ర ప్రభుత్వం అలెర్ట్ మెసేజ్‌లు పంపింది. సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించింది. బుడమేరు గండితో కాల్వ గట్లపై ఉన్న ఇళ్లలోకి వరద రావొచ్చని హెచ్చరించింది. ఇదే సందర్భంలో మున్నేరు. పాలేరు తదితర ఉపనదులకు వరద ప్రవాహం తగ్గింది.బుడమేరు నదికి మళ్లీ వరద నీరు పెరుగుతుంది.దీంతో వరద ముంపు ప్రాంతాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

# పూర్తి సాయం

>> తులు సెల్‌ఫోన్ ఛార్జింగ్ కోసం పవర్ బ్యాంకులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. కమ్యూనికేషన్‌లో అంతరాయం ఏర్పడకుండా చూడాలన్నారు.ఆహారంతో పాటు వంట్లపంపిణీ కూడా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా చర్యలు చేపట్టి సాధారణ స్థితికి తీసుకొస్తున్నామని, ప్రతి ఇంటికి సహాయం అందించాలని, వరదల్లో చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాల వారికి అప్పగించాలని, ఎవరూ ముందుకు రాకపోతే ప్రభుత్వం తరఫున గౌరవంగా అంత్యక్రియలు జరగాలని ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారాన్ని ప్రభుత్వం తరఫున అందించాలన్నారు. విద్యుత్ పునరుద్ధరణ వేగవంతం చేయాలని, శానిటేషన్ పనులు ఒక యుద్ధంలా జరగాలన్నారు. ప్రతి సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి, ఎవరికి ఏ మెడిసిన్ కావాలన్నా అందించాలని, పంటనష్టంపై అంచనాలు నమోదు చేయమన్నారు. సమావేశంలో మంత్రులు,అధికారులు పాల్గొన్నారు.ఈ ఉదయం 2.3 లక్షల ఆల్పాహార ప్యాకెట్లు పంపిణీ చేశామని, 4.5 లక్షల మందికి మధ్యాహ్నం,సాయంత్రానికి భోజనం సిద్ధం చేస్తున్నామన్నారు. 2.5 లక్షల పాల ప్యాకెట్లు,5 లక్షల వాటర్ బాటిళ్లతో పాటు 117 ట్యాంకర్లను పంపించాం.మరో 6 లక్షల నీళ్ల బాటిళ్లను సిద్ధంగా ఉంచామని, వాటర్ ప్యాకెట్లు 10 లక్షలు తరలించామని మరో 6 లక్షలు సిద్ధంగా ఉన్నాయన్నారు.ప్రస్తుతం 50 ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉన్నాయని, వాటితో పారిశుధ్య పనులు మొదలుపెట్టామన్నారు.వరదల్లో చిక్కుకున్న ప్రైవేటు బోటులకు ప్రభుత్వమే డబ్బు చెల్లిస్తోందన్నారు.ఎవ్వరైనా బాధితులనుంచి డబ్బు వసూలు చేస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు వరుసగా నాలుగవ రోజు వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. అధికారుల నుంచి తాజా సహాయక చర్యలపై ఆరా తీశారు.బాధితులందరికీ ఆహారం,నీరు తప్పని సరిగా అందాలని ఆదేశించారు.ఎక్కడైనా అధికారులు అలసత్వంతో వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.వరదలకు బుడమేరు కీలక కారణమన్నారు..గత ప్రభుత్వం ఈ యేరు అభివృద్ధిని విస్మరించిందన్నారు.బుడమేరు ఎన్నో ఏళ్లుగా విజయవాడకు సమస్యగా మారిందన్నారు. 20 ఏళ్లుగా విజయవాడ పట్టణం విస్తరిస్తోంది.ఫలితంగా ఆక్రమణలు జరుగుతున్నాయి, బుడమేరును కొందరు కబ్జా చేసేశారు. బుడమేరుకున్న గండ్లు పూడ్చినా ఈ పరిస్థితి ఉండేది కాదన్నారు.తాము మంచి చేస్తున్నా బురద జల్లడం,ఎదురుదాడి చేయడం మంచిది కాదన్నారు.ఉద్యోగులు స్వచ్ఛందంగా రోజు వేతనం విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు.

సిఎం చంద్రబాబు నాలుగవ రోజు బుధవారం విజయవాడ నగరంలో వరద ముంపు ప్రాంతాల్లో జేసీబీలో పర్యటించారు.బాధితుల సమస్యలను తెలుసుకుని వారికి అండగా ఉంటా మని తెలిపారు.ఆయా వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలతో చంద్రబాబు నేరుగా ఇంట్రాక్ట్ అయ్యారు. పిల్లలను ఆయన ఒడిలోకి తీసుకుని ఓదార్చారు. వరదలకు దెబ్బతిన్న చిన్నచిన్న వ్యాపార దుకాణాలను, ఇతరాలను పరిశీలించి వారికి అండగా ఉంటామన్నారు.వరద సహాయక చర్యలపై సిఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు మీడియా సమావేశాలు నిర్వహించి, ప్రజలకు వెల్లడిస్తున్నారు.

# అలసత్వం వద్దు

>> వారిని అప్రమత్తం చేయండి. ముంపు గ్రామాల ప్రజలకు అవసరమైన ఆహారం, తాగునీరు, ఔషదాలు పూర్తి స్థాయిలో సిద్ధం చేసుకోవాలి. రెవెన్యూ ,ఇరిగేషన్ పంచాయతీరాజ్ అధికారులతో సమన్వయం చేసుకొని రైతాంగానికి, ప్రజలకి ధైర్యం చెప్పాలి అన్నారు.బుడమేరులోని 90 శాతం అక్రమణలే విజయవాడకు శాపంగా మారాయని పవన్ అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సిఎంచంద్రబాబు సమర్థంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ వయసులోనూ జెసిబిలు, ట్రాక్టర్లు ఎక్కి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారన్నారు. ఆయన్ను అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడం సరికాదని వైఎస్సార్సీ నేతలను ఉద్దేశించి హితవు పలికారు. తాను వెళ్తే సహాయక చర్యలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. అధికార యంత్రాంగానికి ఒత్తిడి ఉంటుందని చెప్పడంతో తాను వెళ్లలేదని చెప్పారు. ఇంకా విమర్శించాలనుకుంటే వైఎస్సార్సీ నేతలు నాతో పాటు ఎక్కడికైనా రావొచ్చు నా కాన్వాయ్‌లోనే తీసుకెళ్తాను నాతో నడవండి ఎలా ఉంటుందో చూడండి. ప్రతి గ్రామ పంచాయతీకి వరద సహాయక చర్యల కోసం రూ..లక్ష చొప్పున 400 గ్రామ పంచాయితీలకు రూ.నాలుగు కోట్లు విరాళం అందిస్తున్నట్లు ప్రకటించారు.ఇప్పటికే రూ.కోటి విరాళం ఆయన ప్రకటించారు.ఈ రూ.అయిదుకోట్లు కాక,తెలంగాణా రాష్ట్రానికి మరో రూ.కోటి ప్రకటించారు.మొత్తం వరద సహాయక చర్యలకు రూ.ఆరు కోట్లు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.సాధ్యమైనంత వరదల్లో నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామన్నారు.



బుధవారం భీమిలీ తీరంలో హోటల్ కోసం వేసిన నిర్మాణాలను తొలగిస్తున్న దృశ్యం

# విజయసాయిరెడ్డి కుమార్తె అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**విశాఖపట్నం, సెప్టెంబర్4 ప్రభాతవార్త:** వైఎస్సార్సీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి సిఆర్‌జెడ్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ కట్టడాలను జివిఎంసి అధికారులు బుధవారం కూల్చివేశారు. విశాఖ జిల్లా భీమిలీ తీరంలో వైఎస్సార్సీ అధికారంలో ఉన్నప్పుడు నిర్మాణాలు చేపట్టారు. భీమిలీ జోన్ పట్టణ సహాయ ప్రణాళికాధికారి బి.శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో సిబ్బంది ఉదయం 7 గంటల నుంచి బీచ్ ఒడ్డున హోటల్ కోసం వేసిన కాంక్రీట్ పిల్లర్స్, గోడలు, ఇతర నిర్మాణాలను తొలగించారు. కూల్చివేతల సందర్భంగా భీమిలీ పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ తొలగింపు ప్రక్రియను ఎవరూ అడ్డుకోక పోవడంతో సజావుగా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు.

# బురదలోనే

>>తగ్గుతోంది. రాష్ట్ర గృహ నిర్మాణం,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కృష్ణాజిల్లా పెనమలూరు నియోజక వర్గంలోని శ్రీనగర్,పులిపాక వరద ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఉదయం విస్తృతంగా పర్యటించారు. ముందు భాధితులకు అందుతున్న సహాయక చర్యను స్వయంగా పర్యవేక్షించారు. ఆహారం, మంచినీరు,మందులు తదితరాలను ప్రభుత్వం అందిస్తోందని.భాధితులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని మంత్రి అన్నారు.

**గర్భిణీలను ఆస్పత్రులకు తరలించిన వైద్య ఆరోగ్యశాఖ**

విజయవాడలో మరో పది రోజుల్లో ప్రసవమయ్యే అవకాశం ఉన్న 154 మంది గర్భిణులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు తెలిపారు. విజయవాడలోని వరద బాధితుల్లో గర్భిణులను గుర్తించి ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో 14 వైద్య శిబిరాలు, వాటికి అదనంగా 20 సంచార వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు వైద్య శిబిరాల ద్వారా 17,538 మంది సేవలు పొందారని తెలిపారు. అత్యవసర సేవల కోసం 25 అంబులెన్సులు, వ్యాధులను దృష్టిలో ఉంచుకుని నగరంలోని అన్ని వార్డుల్లో వైద్య శిబిరాలతో పాటు మందులూ అందుబాటులో ఉంచామని వివరించారు. విజయవాడ డాబాకొట్ల రోడ్డులోని ఇంటి చుట్టూచెరువును తలపించేలా నీరు. ఆ ఇంట్లో నెలలు నిండిన మహిళకు రెండు రోజులుగా కంటి మీద కునుకు లేదు. ఈ క్రమంలో మంగళ వారం తెల్లవారుజామున ఆమెకు పురిటినొప్పులు వచ్చాయని వరద నీటి మధ్యలోని ఇంట్లోనే ఆడ బిడ్డకు జన్మనిచ్చిందన్నారు.

**స్వయంగా బుడమేరు గండిని పూడ్చే పనులు పర్యవేక్షిస్తున్న మంత్రి నారా లోకేష్**

విజయవాడ వరద ముంపుకు గురిచేసిన బుడమేరు గండిని పూడ్చేపనులను ప్రభుత్వం యుద్ధప్రతిపా దికన జరిపిస్తోంది.మానవ వనరులశాఖా మంత్రి నారా లోకేష్ ఈ పనులను స్వయంగా పర్యవేక్షి స్తున్నారు..ఆయన పనుల్లో పటిష్టత ఉండే చర్య లను తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. నగరంలోని ముంపు ప్రాంతాల్లోను మంత్రి లోకేష్ పర్యటించి,సహాయక చర్యలను పర్యవేక్షిం చారు. కమాండ్ కంట్రోలు రూమ్‌నుంచి ఆయన ఎప్పటికప్పుడు పరిసితులను తెలుసుకున్నారు.

# చుక్కెదురు

>> బెయిల్‌ను తిరస్కరించడమే కాకుండా,సుప్రీంకోర్టుకు వెళ్లేలోపు అరెస్ట్‌లు ఆపాలన్న అభ్యర్ధను హైకోర్టు తోసిపుచ్చిన నేపథ్యంలో,వైకాంగ్రెస్ నేతలను అరెస్ట్ చేసే దిశలో పోలీసులు సిద్ధమయ్యారు.వైకాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వందలాది మంది దాడికి పాల్పడ్డారు. కార్యాలయంలో ఫర్నిచర్,ఇతర వస్తువులను ధ్వంసం చేశారు.ఈ కేసులో మాజీ మంత్రి జోగి రమేష్,ఎంఎల్‌సిలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం,మాజీ ఎంపి నందిగం సురేష్,వైకాపా నేత దేవినేని అవినాష్ తదితరులు నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని వారు హైకోర్టును ఆశ్రయించడంతో న్యాయస్థానం విచారణ చేపట్టింది.ఈ నేపథ్యంలో నిందితులను అరెస్ట్ చేసేందుకు వారి ఇళ్లకు ఇప్పటికే పోలీసులు వెళ్ళినట్లు సమాచారం. పోలీసుల అరెస్ట్‌కు వస్తున్నారనే సమాచారం రావడంతో ఎంపీ నందిగం సురేష్ బయటకు వెళ్లిపోయినట్లు సమాచారం.

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 359250
2nd Prize Rs.7000/- 96410
3rd Prize Rs.3500/-
03638 12547 19107 31449 37649
46313 83048 89680 90674 94791
4th Prize Rs.200/-
0474 1095 3020 3515 6964
7680 8192 8281 8680 9940
5th Prize Rs.100/-
0878 1168 2747 3724 5462
5853 6160 7129 9734 9851
6th Prize Rs.50/-
0093 1289 2672 4764 7156 8173
0189 1329 2717 5039 7163 8194
0292 1485 3073 5251 7230 8235
0351 1542 3111 5407 7249 8317
0396 1736 3122 5556 7291 8407
0399 1870 3263 5702 7312 8429
0466 1884 3295 5744 7349 8884
0588 2090 3397 6057 7430 8984
0691 2123 3443 6171 7577 9053
0713 2127 3592 6224 7702 9331
0758 2176 3655 6298 7704 9456
0970 2242 3794 6303 7906 9513
0990 2302 4197 6312 7969 9514
1130 2353 4234 6552 8007 9535
1183 2385 4367 6610 8053 9682
1192 2492 4424 7024 8093
1282 2520 4430 7127 8152

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 458520
2nd Prize Rs.7000/- 10405
3rd Prize Rs.3500/-
04111 11040 27463 27644 32718
38270 46372 51587 89491 96718
4th Prize Rs.200/-
0367 2321 3290 3835 6078
7099 8480 8596 9537 9731
5th Prize Rs.100/-
1512 2706 2746 4105 5214
7672 8523 9523 9887 9958
6th Prize Rs.50/-
0071 1506 3243 5024 7293 9192
0236 1546 3415 5128 7310 9201
0313 1707 3447 5299 7314 9331
0373 1716 3612 5403 7371 9402
0554 1861 3627 5899 7433 9428
0610 2093 3692 5960 7629 9429
0659 2236 3932 6177 7843 9481
0699 2316 3995 6263 8016 9561
0792 2328 4031 6322 8019 9565
0806 2494 4057 6421 8179 9594
0841 2578 4134 6531 8282 9603
0846 2592 4187 6548 8340 9615
0852 2605 4262 6748 8445 9624
1026 2937 4781 6988 8661 9694
1053 2938 4911 7052 8696 9943
1261 2978 4922 7064 8827
1393 3101 5002 7273 8847

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 558562
2nd Prize Rs.7000/- 51767
3rd Prize Rs.3500/-
07668 15401 20918 31225 40120
46307 66417 71041 87307 98739
4th Prize Rs.200/-
0620 1565 3054 3243 4857
5671 7799 8425 8887 9554
5th Prize Rs.100/-
0599 0906 2586 2806 3308
7967 8177 9101 9881 9899
6th Prize Rs.50/-
0075 1777 3841 5388 6415 8253
0086 1906 3953 5419 6628 8406
0294 1980 3967 5437 6719 8418
0354 2070 3970 5555 6732 8476
0559 2198 4048 5764 6850 8718
0564 2302 4297 5787 6996 8839
0644 2458 4378 5788 7094 8861
0843 2808 4444 5804 7116 9209
0900 2983 4512 6073 7271 9216
0946 3055 4626 6103 7332 9417
1026 3155 4671 6152 7350 9489
1230 3296 4891 6172 7391 9690
1412 3300 4930 6174 7533 9777
1537 3377 4935 6179 7712 9798
1638 3407 5218 6336 7913 9950
1721 3526 5247 6354 8084
1732 3817 5383 6376 8137

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 632339
2nd Prize Rs.7000/- 58671
3rd Prize Rs.3500/-
13473 14578 22937 30963 51200
53847 56609 57415 86846 97178
4th Prize Rs.200/-
1155 3723 3869 4592 4784
5873 7286 8003 8011 9887
5th Prize Rs.100/-
0926 1251 1898 2657 3593
4781 5809 6122 6491 9305
6th Prize Rs.50/-
0076 1507 3126 4515 6131 8131
0131 1746 3179 4650 6145 8285
0382 1833 3199 4676 6156 8409
0430 1920 3296 4731 6344 8530
0438 2001 3365 4773 6483 8730
0601 2021 3449 4861 6620 8770
0649 2067 3556 4883 6727 9259
0760 2205 3614 4893 7065 9306
1078 2307 3671 4908 7105 9319
1119 2416 3811 5340 7320 9424
1165 2477 4003 5388 7444 9564
1242 2552 4025 5553 7504 9672
1304 2609 4260 5699 7524 9700
1334 2675 4269 5700 7548 9811
1357 2722 4314 5804 7666 9958
1386 2785 4419 5916 7894
1387 2830 4423 6005 7907

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 649699
2nd Prize Rs.7000/- 82600
3rd Prize Rs.3500/-
08926 25323 26001 38463 50715
51867 56754 59949 65668 75135
4th Prize Rs.200/-
0781 2555 2863 5523 5564
5713 7326 7439 8827 9965
5th Prize Rs.100/-
0957 2303 3695 4511 4603
4871 6828 7087 7558 9784
6th Prize Rs.50/-
0035 1633 2832 4981 6680 8318
0135 1703 2988 5079 6759 8405
0253 1873 3006 5122 6799 8487
0571 1938 3170 5167 6850 8704
0828 1977 3320 5264 6903 8910
0865 2042 3587 5333 6972 8946
0904 2075 3605 5686 7020 8975
1013 2154 4009 5752 7243 9048
1175 2162 4015 5801 7273 9183
1215 2253 4456 5900 7297 9239
1302 2375 4548 5944 7343 9359
1305 2471 4664 6154 7648 9535
1322 2482 4825 6196 8012 9546
1422 2616 4827 6432 8061 9925
1424 2636 4954 6451 8071 9937
1471 2654 4978 6539 8190
1560 2731 4979 6575 8262

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 971925
2nd Prize Rs.7000/- 89767
3rd Prize Rs.3500/-
08582 12485 30292 37984 39311
59459 60023 64455 67453 70901
4th Prize Rs.200/-
1049 5279 5450 6136 6578
7509 8167 8257 9622 9858
5th Prize Rs.100/-
1802 2904 4062 4109 4418
5626 6072 6153 9437 9536
6th Prize Rs.50/-
0066 1575 3345 5155 6687 8579
0199 1583 3373 5175 6753 8864
0485 1994 3497 5210 6756 8917
0523 1995 3656 5314 6907 8953
0607 2298 3730 5349 6970 8956
0782 2359 3731 5511 7027 9074
0913 2361 3840 5558 7253 9127
0953 2584 3849 5588 7269 9242
0983 2669 4065 5618 7368 9281
1086 2895 4134 5700 7756 9305
1254 2903 4212 5818 7786 9412
1296 3162 4459 5832 7904 9576
1319 3187 4586 5889 8002 9681
1352 3191 4641 5992 8022 9703
1380 3197 4826 6049 8286 9714
1429 3306 5125 6061 8349
1566 3327 5140 6190 8575

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 823109
2nd Prize Rs.7000/- 79686
3rd Prize Rs.3500/-
30197 50230 55110 55520 62336
62450 70623 75802 81977 88374
4th Prize Rs.200/-
0541 0737 1081 2134 2458
3088 4072 7558 7922 9681
5th Prize Rs.100/-
0570 2428 2994 3680 5825
5826 6592 8854 9630 9818
6th Prize Rs.50/-
0143 2031 3466 5166 6633 9158
0410 2124 3477 5538 6778 9213
0588 2169 3612 5685 6782 9330
0631 2264 3708 5836 6890 9438
0827 2418 3740 5973 6905 9663
1137 2593 3951 5992 6957 9674
1177 2642 3996 6036 6976 9796
1215 2735 3998 6074 7057 9813
1224 2792 4063 6076 7075 9847
1312 2884 4326 6096 7877 9867
1315 2963 4436 6166 7921 9934
1335 3066 4582 6237 8100 9943
1611 3123 4586 6262 8116 9945
1619 3204 4771 6356 8215 9966
1826 3251 4839 6389 8529 9981
1839 3351 4862 6527 8583
1981 3457 4958 6564 8921

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 719701
2nd Prize Rs.7000/- 91760
3rd Prize Rs.3500/-
00849 09024 16086 21372 47078
48077 63326 82142 86687 87863
4th Prize Rs.200/-
0600 1759 3828 4654 4727
5199 5273 6852 7206 9181
5th Prize Rs.100/-
1712 1745 3372 3745 3876
4087 4622 7119 7381 7653
6th Prize Rs.50/-
0317 1705 3257 5608 7011 8442
0471 1774 3561 5753 7157 8773
0549 1917 3897 5774 7176 8930
0579 2019 3941 5886 7418 9090
0769 2108 4037 5888 7430 9118
0943 2116 4179 5907 7507 9149
0997 2200 4383 6039 7620 9175
1015 2202 4403 6042 7622 9211
1023 2532 4484 6117 7647 9214
1136 2576 4569 6214 7665 9273
1272 2642 4705 6402 7852 9314
1299 2659 4813 6414 7950 9500
1478 2733 4867 6581 8014 9516
1558 2898 5074 6762 8045 9536
1597 2994 5157 6780 8097 9793
1624 3044 5400 6923 8099
1667 3064 5410 7003 8195

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 275343
2nd Prize Rs.7000/- 76430
3rd Prize Rs.3500/-
01234 03493 11051 27333 44892
56475 64932 78500 84883 96338
4th Prize Rs.200/-
1235 1804 2168 3382 3702
5310 5483 8057 9709 9929
5th Prize Rs.100/-
1470 2578 2717 3467 3989
5027 5048 5195 6946 8792
6th Prize Rs.50/-
0167 1891 3107 4915 6379 8758
0305 1920 3119 4920 6615 8981
0361 1997 3200 4971 6965 9238
0452 2247 3404 5000 7048 9265
0648 2287 3504 5200 7159 9391
0871 2400 3583 5372 7165 9410
0919 2417 3617 5390 7282 9443
1002 2470 3648 5521 7467 9446
1084 2554 4031 5555 7501 9514
1205 2564 4043 5570 7509 9543
1225 2583 4058 5857 7573 9661
1295 2599 4303 5861 7626 9702
1474 2689 4363 5952 7695 9704
1482 2696 4632 6074 7859 9796
1552 2740 4792 6134 7976 9865
1606 2807 4834 6320 8570
1810 2970 4870 6371 8733

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 746802
2nd Prize Rs.7000/- 51696
3rd Prize Rs.3500/-
18059 21095 28354 40703 41774
51926 74890 90364 95759 97606
4th Prize Rs.200/-
0301 0899 0991 1617 1793
1979 3500 3652 5960 9560
5th Prize Rs.100/-
0181 2821 2836 3898 4179
4314 6071 8186 8242 8941
6th Prize Rs.50/-
0329 2132 2928 4641 5850 8037
0587 2194 2962 4666 5973 8104
0603 2196 2968 4729 6040 8120
0657 2264 3173 4781 6053 8150
0696 2303 3312 4807 6105 8166
0825 2321 3463 4841 6201 8332
0928 2429 3515 4921 6546 8522
1085 2431 3524 5031 6731 8573
1187 2462 3577 5076 6771 8595
1399 2585 3680 5167 6819 8760
1517 2608 3780 5242 7025 8775
1694 2743 3909 5254 7085 8955
1772 2754 3917 5308 7272 9069
1930 2762 4175 5321 7294 9181
1993 2788 4347 5503 7389 9353
2038 2825 4511 5508 7662
2126 2861 4543 5828 7737

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 139695
2nd Prize Rs.7000/- 85158
3rd Prize Rs.3500/-
17509 28543 39276 41195 41821
52113 52774 74443 85809 96265
4th Prize Rs.200/-
0459 1126 2650 3664 3762
6904 8933 9136 9673 9865
5th Prize Rs.100/-
1190 1616 4416 4512 4574
5493 6045 6583 8961 9769
6th Prize Rs.50/-
0021 1337 3509 5359 6788 8780
0147 1354 3571 5695 6852 8841
0201 1830 3640 5752 7055 9032
0285 2004 3652 5774 7162 9191
0382 2075 3659 5796 7301 9207
0625 2223 3876 5890 7569 9342
0847 2482 3883 5960 7692 9374
0946 2501 4239 5969 7792 9376
0977 2779 4301 6023 7798 9418
0985 2852 4661 6149 7895 9425
0997 2856 4670 6251 7903 9460
1021 2921 4712 6372 8073 9581
1070 2996 4910 6395 8100 9604
1128 3112 5006 6437 8106 9680
1157 3255 5306 6540 8109 9707
1270 3294 5324 6735 8331
1312 3308 5337 6761 8636

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 351329
2nd Prize Rs.7000/- 62822
3rd Prize Rs.3500/-
16844 27755 38492 49224 51932
62387 73216 84571 95613 95752
4th Prize Rs.200/-
0381 0973 4104 5950 6512
6869 8039 8790 9008 9279
5th Prize Rs.100/-
0815 1540 2069 2136 3818
5640 5859 7048 7754 7995
6th Prize Rs.50/-
0107 1916 2896 5018 7479 9074
0115 1959 3018 5035 7661 9088
0225 2071 3120 5073 7863 9099
0333 2109 3251 5101 8150 9157
0348 2143 3408 5117 8194 9238
0425 2146 3958 5237 8266 9255
0626 2176 4032 5519 8316 9282
0734 2181 4038 5648 8357 9433
1065 2192 4080 5913 8417 9551
1135 2221 4213 6115 8545 9596
1414 2348 4272 6387 8568 9637
1468 2501 4551 6501 8637 9716
1552 2507 4692 6636 8778 9726
1714 2548 4827 6803 8801 9798
1788 2733 4863 6808 8822 9989
1800 2860 4917 6887 8874
1817 2888 4928 6985 8900

# ప్రత్యేక రైళ్లు

>> నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**సికింద్రాబాద్-బరంపురం ప్రత్యేక రైళ్లు :**

సికింద్రాబాద్ నుంచి బరంపురం వెళ్లే నెంబర్ 07027 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 06 నుంచి నవంబర్ 29 వరకు ప్రతి శుక్రవారాల్లో రాత్రి 8:15 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, శనివారం మధ్యాహ్నం 2:45 గంటలకు బరంపురం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బరంపురం నుంచిసికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07028 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 07 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి శనివారాల్లో సాయంత్రం 4:45 గంటలకు బరంపురం నుంచి బయల్దేరి మరుసటిరోజు ఆదివారం 11:35 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గం మధ్యలో నల్గొండ, మిర్యాల గూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లి గూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి, అనకాపల్లి, దువ్వా, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం, నౌపాడ, పలస, సోంపేట, ఇచ్ఛాపురం, స్టేషన్లలో నిలుస్తాయి.

**సీమాంధ్ర మీదుగా భువనేశ్వర్-బెల్గాం ప్రత్యేక రైళ్లు :**

సీమాంధ్ర మీదుగా భువనేశ్వర్ నుంచి బెళగాని వెళ్లే నెంబర్ 02813 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 09 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి శనివారాల్లో సాయంత్రం 7:15 గంటలకు భువనేశ్వర్ నుంచి బయల్దేరి సోమవారం తెల్లవారుజామున 3:00 గంటలకు బెళగావి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెళగావి నుంచి భువనేశ్వర్‌కు బయల్దేరే నెంబర్02814 ప్రత్యేక రైలు ఈ నెల 09 నుంచి డిసెంబర్ 02 వరకు ప్రతి సోమవారం 2:30 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ఖుర్దారోడ్, బరంపురం, పలస, శ్రీకాకుళం, విజయనగరం, పెందుర్తి, దువ్వా, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు, నంద్యాల, డోన్, గుంతకల్లు, బళ్లారి, తోరణగల్లు, హోస్పేట్, మునిరాబాద్, కొప్పల్, గదగ్, హుబ్లీ, ధార్వాడ్, ఆల్నావార్, లోండా స్టేషన్లలో నిలుస్తాయి.

**సికింద్రాబాద్-విశాఖపట్నం ప్రత్యేక రైళ్లు :**

సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 07097 ప్రత్యేక రైళ్లు ఈ నెల 08 నుంచి డిసెంబర్ 01 వరకు ప్రతి ఆదివారం సాయంత్రం 4:35 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి సోమవారం ఉదయం 6:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07098 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 09 నుంచి డిసెంబర్ 02 వరకు ప్రతి సోమవారం రాత్రి 7 : 50 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి మంగళవారం ఉదయం 11 : 15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గ మ ధ్యంలో ఈరైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెన పల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లి గూడెం, రాజమండ్రి,సామర్లకోట,అన్నవరం, యల మంచిలి, అనకాపల్లి, దువ్వాడలో నిలుస్తాయి.

# రైళ్ల పునరుద్ధరణ

>>రైలు సర్వీసులు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్ వెళ్లే రైళ్లను వరంగల్ మీదుగా పంపిస్తున్నారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే రైళ్లను వరంగల్ మీదుగా పంపిస్తున్నారు. రైల్వే ట్రాక్ గాలిలో వేలాడుతుండగా రైల్వే అధికారులు, సిబ్బంది శ్రమించి ఈ పనులు చేపట్టారు.ఆఫ్‌లైన్‌లో సర్వీసులను పునరుద్ధరించామని, డౌన్‌లైన్లో బుధవారం అర్థరాత్రికి పనులు పూర్తి చేస్తామని దక్షిణ మధ్యరైల్వే అధికారులు పేర్కొన్నారు.

# కాల్పుల్లో మృతి

>> అలియాస్ జగన్ అలియాస్ రణధీర్ మృతిచెందినట్లు బస్తర్ రేంజ్ డీఐజీ సుందరరాజన్, దంతెవాడ ఎస్పీ గౌరవ్‌రాయ్ మీడియాకు తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టులపై రూ.60లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడించారు. మృతుల వివరాలు, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు రణధీర్ అలియాస్ మాచర్ల ఏసోబు, శాంతి, పీఎల్ సభ్యురాలు మడకం సుశీల, ముచికి గంగీ, మాద్వీ, కోస లలిత, కవిత, మక్రం హిద్మే, కమలేష్ ఉన్నట్లు వెల్లడించారు. ఎన్‌కౌంటర్‌లో భారీ ఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామని నిరంతరం కూంబింగ్ జరుగుతుందని తెలిపారు.

**ముగిసిన ఉద్యమ కెరటం**

మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మావోయిస్టు అగ్రనేత మాచర్ల ఏసోబు దంతెవాడ జీజాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో మృతి చెందడంతో మావోయిస్టుల్లో నిస్తేజం అలుము కుంది.

# మళ్లీ అల్పపీడనం

>> వాడలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఆంధ్రాతో పాటు సరిహద్దుల్లోని తూర్పు, ఉత్తర తెలంగాణాలోను భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయన్నారు. ఇప్పటికే పలు చోట్ల వర్షాలుప్రారంభమయ్యాయి.దీంతో రైతులు, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. విజయవాడ,ఎన్టీఆర్‌జిల్లా,కృష్ణా,గుంటూరు,ఏలూరు జిల్లాల్లో ఉదయం సన్నపాటి వర్షాలు పడ్డాయి.

# పింఛన్ 'డ్రా'

>> బ్యాంకులతోమాత్రమే ఒప్పందాలు కలిగి ఉన్నాయి. పింఛన్‌ప్రారంభ సమయంలో పింఛన్‌దారులు ధృవీకరణకోసం సంబంధిత బ్యాంకుకు వెళ్లాల్సిన అవసరం ఉంటుంది. సెంట్రలైజ్డ్ విధానంవల్లబ్రాంచ్‌ను సందర్శించాల్సిన అవసరం తప్పుఉంది. ఈకొత్త వ్యవస్థతో పింఛన్ పంపిణీలో ఖర్చుసైతం తగ్గుతుందని ఈపిఎఫ్‌ఒ భావిస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 05-09-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
విదియ మ.12.21,
ఉత్తర ఉ.6.13,
వర్జ్యం మ.3.44-5.33
దు.ఉ.10.10-11.00, 2) మ.3.08-3.58,
శుభసమయం : ఉ.7.30-8.10,
2) సా.5.30-6.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు. రుణ ఒత్తిడులనుండి బయటపడతారు.

**వృషభం:** కాంట్రాక్టులు లాభిస్తాయి. ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం. వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం:** వృత్తి - వ్యాపారాలలో లాభాలు పొందుతారు. తండ్రిద్వారా ఆస్తి లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. వివాహయత్నాలు ఫలిస్తాయి.

**సింహం :**సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఇంటాబయిటా ప్రోత్సాహం.

**కన్య :** పెండింగ్‌లో పడిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** శత్రువులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు.

**ధనుస్సు:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలవారికి ఊహించని సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**మకరం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వాహన సౌఖ్యం.

**కుంభం :** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**మీనం :** అందరిలోను ప్రత్యేక గుర్తింపు పొందుతారు. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

05-9Pg3exHMNWJQEKC.qxd:05-9Pg3exHMNWJQEKC.qxd 1/1/02 5:46 AM Page 1



## తెలుగు రాష్ట్రాలకు జస్టిస్ ఎన్వి రమణ విరాళం

**విజయవాడ,సెప్టెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లో వరద భాధితుల సహాయార్థం సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ విరాళం అందచేశారు. తెలుగు రాష్ట్రాలకు చెరో రూ.10 లక్షల విరాళం ప్రకటించిన ఆయన ఢిల్లీలో ఏపీ,తెలంగాణ భవన్‌ల రెసిడెంట్ కమిషనర్లకు చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కష్ట సమయంలో ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత సాయం చేయాలని పిలుపునిచ్చారు. సమాజం కోసం అందరూ ముందుకు వచ్చి ఆదుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలుగు ప్రజలను ఉదారంగా ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల వితరణ ఏపీ ప్రభుత్వ ఉద్యోగులు నెలలో ఒక్క రోజు బెసిక్ జీతాన్ని వరద సహాయ నిధికి ఇవ్వాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని ఏపీ ప్రభుత్వానికి తెలియచేసారు. వారిని సీఎం చంద్రబాబు నాయుడు, డి.సీఎం పవన్ కల్యాణ్‌లు ప్రత్యేకంగా అభినందించారు. సహాయక చర్యల్లో ఉద్యోగులు స్వచ్ఛంధంగా పాల్గొనడమే కాకుండా ఆర్ధికంగా అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## తీరప్రాంత రక్షణ కోసం షార్ చుట్టూ సాగర్ కవచ్


సాగర్ కవచ్‌లో పాల్గొన్న భద్రత సిబ్బంది

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట సమీపంలో తీరప్రాంత రక్షణకు సాగర్ కవచ్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. బుధ, గురువారాలలో ఈ గస్తీ కొనసాగుతుంది. శ్రీహరికోట తీరంలోని మెరైన్ పోలీసుస్టేషన్, నాయుడుపేట, గూడూరు సబ్ డివిజన్ పోలీసు బృందాలతో పాటు కేంద్ర పారిశ్రామిక భద్రత దళాలు ఇందులో పాల్గొంటున్నారు. షార్‌కు దగ్గరగా సముద్రం, పులికాట్ సరస్సు ఉన్నాయి. అక్కడికి వెళ్లేందుకు ఉన్న ప్రధాన రహదారితో పాటు సూళ్లూరుపేట రైల్వేస్టేషన్, మరికొన్ని జల రవాణా మార్గాల దగ్గర గస్తీ ఏర్పాటు చేశారు. అత్యంత భద్రతా ప్రదేశమైన షార్‌ను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన అవసరం గుర్తించి అన్ని విభాగాల భద్రత దళాలు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తించారు. బుధవారం అనేక కీలక ప్రాంతాల్లో పోలీసులు నిఘా ఉంచగా, గురువారం మరిన్ని ప్రాంతాల్లో ఈ గస్తీ కొనసాగనుంది.


ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

## వరద బాధితులకు స్వయంగా ఆహార పదార్థాలు పంపిణీ చేసిన మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ సెప్టెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ చిట్టి నగర్ బుడమేరు ముంపు ప్రాంతాల్లో బాధితులకు ఆహార పదార్థాలు పంపిణీ చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి. ముంపులో ఉన్న నివాసాలకు స్వయంగా వెళ్లి ఆహార పదార్థాలు తాగునీరు ,పాలు అందజేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు ఆటోలో ముంపు ప్రాంతాల శివారు ప్రాంతాల పర్యవేక్షణకు వెళ్లిన మంత్రి అచ్చెన్నాయుడు. ప్రతి ఇంటికి ఆహార పదార్థాలు అందించే విధంగా ప్రత్యేక చర్యలు. ట్రాక్టర్, ఆటో, ద్విచక్ర వాహనాలు, నడక మార్గంలో బాధితుల నివాసాలకు నేరుగా వెళ్తున్న మంత్రి అచ్చెన్నాయుడు. ప్రతి ఇంటికి ప్రభుత్వ సాయం చేరాలని ఆదేశాలు, ప్రత్యక్షంగా పరిశీలించారు. వారికి అవసరమైన సహాయక చర్యలను స్వయంగా అందించే దిశలో ఆయన అధికారులకు ఆదేశాలను జారీ చేస్తున్నారు. వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలందరికీ ఆహారం పదార్థాలు అందించే విధంగా చర్యలు చేపట్టారు. వరద నీరు ఇంకా ఉన్న ప్రాంతాల వారిని పునరావాస కేంద్రాలకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

అందరికి అవసరమైన సహాయాన్ని అందిస్తామన్నారు. వరదలు తగ్గుముఖం పట్టేవరకు వారిని పునరావాస శిభిరాల్లో ఉంచుతామన్నారు.

## గురువులకు గురువు డాక్టర్ సర్వేపల్లిరాధాకృష్ణన్

### -నేడు ఉపాధ్యాయ దినోత్సవం

**తొట్టంబేడు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** నేడు సమాజనిర్మాణానికి తోడ్పడుతున్న ఉపాధ్యాయులకు నీరాజనం అర్పించే సుదినం గురుపూజోత్సవం. టీచర్స్ డే. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న గురుపూజా దినోత్సవాన్ని విద్యార్థులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. మౌనంగానే ఎదగమని మొక్కనీకు చెబుతుంది..ఎదిగిన కొద్దీ ఒదగమనీ అర్థమందులో ఉంది. అన్నాడో కవి..ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలనే అర్థం చెబుతోంది ఆవాఖ్యం. తల్లి, తండ్రి, తర్వాత గురువుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. అందుకే 'గురుబ్రహ్మ, గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరా, గురుస్సాక్షాత్ పరబ్రహ్మ, తస్మైశ్రీ గురవేనమః' అన్నారు. విద్యాబుద్ధులు నేర్పించిన గురువును మరిచిపోతే కన్న తల్లిదండ్రులను మరిచిపోయినట్లే. అలాంటి గురువును ఎల్లవేళలా గుర్తించుకుని ఆయనకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నారు. ఆయనే డాక్టర్ సర్వేపల్లి.రాధాకృష్ణన్. ఈయన భారత మొదటి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా పదవులు అలంకరించారు. సర్వేపల్లిరాధాకృష్ణన్ సెప్టెంబర్ 5, 1888తో మద్రాసు రాష్ట్రంలోని తిరుత్తణిలో సర్వేపల్లి.వీరాస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించారు. ఆయన విద్యాభ్యాసం అంతా తిరుత్తణి, తిరుపతిలోని లూథరన్‌మిషన్‌లో సాగింది. మద్రాసుక్రిష్టియన్ కళాశాలలో పట్టభద్రుడయ్యాడు. పట్టభద్రుడవగానే ప్రొఫెసర్‌గా ఉద్యోగం సాధించారు. అనంతరం వేలూరుకు చెందిన శివకావమ్మను వివాహం చేసుకున్నారు. మద్రాసులోని ప్రెసిడెన్సీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా 1909లో చేరారు. విద్యతో మాత్రమే ఒకసమాజం దృడంగా నిర్మించబడుతుందని త్రికరణశుద్ధిగా నమ్మినవారు రాధాకృష్ణన్. భారతీయ దౌత్యవేత్త, స్కాలర్‌గా, దేశాధ్యక్షుడిగా అన్నింటికంటే మంచి బోధకుడిగా జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించిన మహనీయులు రాధాకృష్ణన్. గురువు లకు గురువుగా పేరు పొందిన ఆయన ఏప్రిల్ 17, 1975లో మృతి చెందారు.



టీచర్స్ డే ఎలా వచ్చిందంటే.. రాధాకృష్ణన్ 1962లో భారత రాష్ట్రపతిగా పదవీప్రమాణం చేసిన సందర్భంగా కొంత మంది విద్యార్థులు, స్నేహితులు కలసి ఆయన పుట్టినరోజును ఘనంగా జరిపేందుకు అనుమతిని కోరగా, తన పుట్టిన రోజును ప్రత్యేకంగా జరిపేందుకు బదులుగా ఆరోజును 'ఉపాధ్యాయులరోజు'గా జరుపుకుంటే తనకు చాలా సంతోషంగా ఉంటుందని ఆయన సూచించారు. ఉపాధ్యాయ వృత్తికి డాక్టర్ రాధాకృష్ణన్ ఎంత ప్రాధాన్యత ఇచ్చారో దీన్ని బట్టి అర్థమవుతోంది. అప్పటి నుంచి ప్రతి ఏటా సెప్టెంబర్ 5ను గురుపూజోత్సవంగా జరుపుకుంటున్నాం. తాము ప్రభావితం చేసే విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దగల శక్తి ఉపాధ్యాయుల్లో ఉంది. ఎందుకంటే గురువు వద్ద నేర్చుకున్న పాఠాలు, విలువలు, విద్యార్థుల జీవిత పర్యంతం నిలిచి ఉంటాయి. అందుకే మన ఉపాధ్యాయులను ఎప్పుడూ గౌరవించాలి. అలాగే విద్యార్థుల ఉన్నతిపట్ల గురువులు చూపుతున్న శ్రద్ధాసక్తులను సమాజం కూడా ప్రోత్సహించాలి. తమకు విద్యనేర్పే గురువులను చూసినపుడు కలిగే భావోద్వేగాలు అనిర్వచనీయాలు. ఏది ఏమైనా సమసమాజ నిర్మాణానికి పౌరులను తయారుచేస్తున్న గురువులకు శిరస్సువంచి నమస్కరిస్తు 'ప్రభాతవార్త' ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తోంది.

## పునరావాస కార్యక్రమాలు వేగవంతం చేయాలి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త :** వరద బాధితులకు సత్వరం తాగునీరు,పాలు అందించాలని అధికారులను రాష్ట్ర సూక్ష్మ చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. వరద పీడిత ప్రాంతాల్లో చిరుజల్లు పడుతున్న నేపథ్యంలో ఆహారం తాగునీరు పాలు వేగవంతంగా పంపిణీచేయాలి. ప్రతి వ్యక్తికి తప్పనిసరిగా పాలు,మంచినీరు,ఆహార పదార్థాలు అందాలి శాఖలతో సంబంధం లేకుండా ప్రభుత్వ ఉద్యోగులందరూ స్వచ్ఛందంగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. వరద ముంపు నివారణ చర్యల్లో సాంకేతిక విభాగానికి సంబంధించిన అధికారులు ముందుండాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సారధ్యంలో సహాయక చర్యలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా జరుగుతున్నాయని మనవంతుగా అందరూ సహకరించాలని ఆదేశించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి ఒక నెల జీతం విరాళంగా ఇచ్చిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ.సెప్టెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** విపత్తుల నేపథ్యంలో పుట్టిన రోజు వేడుకలను రద్దు చేసుకుని శాసనసభాపతి ముఖ్యమంత్రి సహాయనిధికి ఒక నెల జీతం విరాళం విరాళంగా ఇచ్చారు. శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు తమ పుట్టినరోజును ఈ రోజు నర్సీపట్నంలో జరుపుకోవాలనుకున్నారు. అయితే,రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత విపత్తులపే దృష్టిలో ఉంచుకొని పుట్టిన రోజు వేడుకలనురద్దు చేసుకొని,సిఎం సహాయనిధికి ఒక నెల జీతం మొత్తాన్ని విరాళంగా ప్రకటించారు. అంతేకాకుండా,ప్రతి ఒక్కరికి సిఎం సహాయనిధికి తమ సామర్థ్యానికనుగుణంగా సమాయం అందచేయాలని గౌరవ శాసనసభాపతి విజ్ఞప్తి చేశారు.

## తిరుమల సమాచారం

### అన్ని టిటిడి ఆలయాల్లో తిరుమల లడ్డూలు

- భక్తులనుండి అనూహ్యస్పందన



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తుల కోరిక మేరకు దేశవ్యాప్తంగా ఉన్న టిటిడి సమాచార కేంద్రాలు, పలు ఆలయాల్లో స్వామివారి లడ్డూప్రసాదం విక్రయాలు ప్రారంభమైందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. గత నాలుగురోజులుగా చేపట్టిన నూతన విధానంలో ఆయా ప్రాంతాల్లో భక్తుల నుండి అనూహ్యస్పందన వస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న అనేక చోట్ల లడ్డూప్రసాదాలు ఈనెల 2వతేదీ 50వేలు, 3వతేదీ 13వేలు, 4వతేదీ 10వేల లడ్డూలు విక్రయాలు జరిగాయన్నారు. బుధవారం ఉదయం తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ గోడౌన్ వద్ద బెంగుళూరుకు చెందిన నందిని నెయ్యి లారీ తిరుమలకు బయలుదేరింది. ఈ సందర్భంగా ఇక్కడ టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ గౌతమి, సివిఎస్ఒ ఎస్.శ్రీధర్‌తో కలసి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. శ్రీవారి భక్తుల విజ్ఞప్తి మేరకు తిరుమల లడ్డూప్రసాదాన్ని టిటిడి స్థానిక ఆలయాలు, సమాచార కేంద్రాల్లో కూడా అందుబాటులో ఉంచి విక్రయిస్తున్నట్లు చెప్పారు. టిటిడి స్థానిక ఆలయాలు తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయం, తిరుపతిలోని కోదండరామస్వామి ఆలయం, గోవిందరాజస్వామి ఆలయం, శ్రీనివాసమంగాపురంలోని కల్యాణవెంకటేశ్వరస్వామి ఆలయం, అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయం, దేవుని కడప, హైదరాబాద్ హిమాయత్‌నగర్, జూబ్లీ హిల్స్, అమరావతి, విజయవాడ, రాజమండ్రి, పిఠాపురం, విశాఖపట్నం, రంపచోడవరం, చెన్నైలోని శ్రీవారి ఆలయాలలో, బెంగుళూరు,వేలూరులోని సమాచార కేంద్రాల్లో లడ్డూల విక్రయాలు చేస్తున్నామన్నారు. భక్తులు లడ్డూలకోసం ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. ఆయా ప్రాంతాల్లోని భక్తులు స్వామివారి లడ్డూప్రసాదాలు పొందవచ్చని ఇఒ శ్యామలరావు తెలిపారు.

### రేపు మధ్యాహ్నం డయల్ యువర్ 'టిటిడి ఇఒ'



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలోగానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు,సలహాలు తెలిపేందుకు ఈనెల 6వతేదీ శుక్రవారం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం మధ్యాహ్నం 2గంటల నుండి 2.50గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ శ్యామలరావుతో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

### రోగులకు మెరుగైన వైద్యసౌకర్యం

- బర్డ్ఆసుపత్రిని మరింతగా తీర్చిదిద్దుతాం: ఇఒ శ్యామలరావు



**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** పలు రకాలుగా ఆస్పత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్యసౌకర్యం అందించడమే లక్ష్యంగా పనితీరు సాగుతుందని, బర్డ్ ఆస్పత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది సేవాభావంతో సేవలందిస్తున్నారని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. కాళ్ళు, చేతులు కోల్పోయిన వారికి అత్యాధునికంగా ఆర్టిఫిషియల్ పరికరాలు తయారుచేసి అమర్చుతున్నామన్నారు. బర్డ్‌కు దేశవ్యాప్తం నుండి వస్తున్న రోగులకు సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని, ఓపి సేవలు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకువచ్చా మన్నారు.

ఇక్కడ చికిత్స పొందుతున్న పలువురు రోగులను స్వయంగా కలసి సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. బర్డ్ అంటేనే సేవాదృక్పథం, మానవత దృక్పదంతో కూడుకున్నదని అన్నారు.

బుధవారం సాయంత్రం చేపట్టిన తనిఖీల్లో టిటిడి జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మాం, సిఇ సత్యనారాయణ, సీనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం సిఎం సహాయ నిధికి పెద్ద ఎత్తున విరాళాలు

### ముఖ్యమంత్రికి చెక్కులు, నగదు అందజేసిన ప్రముఖులు, సంస్థలు

### విరాళాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు


వరదబాధితుల కోసం సీఎం చంద్రబాబుకు రూ.కోటి విరాళం అందిస్తున్న బీఎస్ఆర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఎండీ బలుసు శ్రీనివాసరావు

**విజయవాడ సెప్టెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద ప్రభావిత ప్రజలకు ఆదుకునేందుకు మానవతా దృక్పథంతో విరివిగా విరాళాలు అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు అనేక మంది వ్యక్తులు, సంస్థలు విరాళాలు అందించేందుకు ముందుకు వస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం విజయవాడ కలెక్టరేట్ వద్ద ముఖ్యమంత్రిని కలిసి పలువురు విరాళాలు అందించారు. బీఎస్ఆర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఎండీ బలుసు శ్రీనివాసరావు రూ.1కోటి, సినీ నిర్మాత అశ్వనీదత్ రూ.25 లక్షలు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రూ.25 లక్షలు, సిద్ధార్థ వాకర్స్ క్లబ్ రూ.5 లక్షలు, టీడీపీ మహిళా నాయకురాలు రాయపాటి శైలజ రూ.5 లక్షలు, డాక్టర్ ఐ.నలినీ ప్రసాద్ రూ.1లక్ష, పొట్లూరి విజయ్‌కుమార్ రూ.1 లక్ష, అల్లూరి అచ్యుతరామరాజు రూ.1లక్ష, వల్లభనేని రవి రూ.1 లక్ష విరాళం అందించారు. ఈ మేరకు సంబంధిత చెక్కులు, నగదును సీఎం చంద్రబాబు నాయుడును కలిసి అందజేశారు. విపత్కర పరిస్థితుల్లో బాధితుల పక్షాన నిలిచేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి తమవంతు సాయం అందించామని దాతలు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపుతో ముందుకొచ్చి తమ దాతృత్వాన్ని చాటుకొని విరాళాలు అందించినందుకు దాతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. అమరావతి మునిగిపోయిందని తప్పుడు ప్రచారం చేయడం సరికాదు. ఇలాంటి రాజకీయ నేరస్తులను తప్పుడు ప్రచారం చేసేవారిని సంఘ బహిష్కరణ చేయాలి. వైకాపాలాంటి పార్టీకి రాష్ట్రంలో ఉండే అర్హత లేదు. సాయం చేయకపోగా నిందలేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజల కోసం నేను యజ్ఞం చేస్తుంటే వైకాపా నేతలు రాక్షసుల్లా అడ్డం పడుతున్నారు. ప్రజలకు సేవ చేస్తూ రాక్షసులతో యుద్ధం చేయాల్సి వస్తోంది. ఇకనైనా బురద చల్లడం ఆపి ప్రజలకు క్షమాపణ చెప్పాలి. కేంద్రమంత్రి అమిత్ షాతో ఫోన్లో మాట్లాడాను వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని కోరా. విజయవాడ అమరావతి ముంపు బారిన పడకుండా కార్యాచరణ రూపొందిస్తాం. వరద బాధితులను బోట్లలో తీసుకెళ్లడం కోసం డబ్బులు అడిగితే అరెస్టు చేసి కేసులు పెడతాం. ప్రైవేటు బోట్ల వాళ్లు కూడ డబ్బుబలు వసూలు చేయొద్దని చెప్పారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచుకుండా ఉండేలా ప్రణాళిక రూపొందించామన్నారు.

### గుంతకల్లు-చిక్ జాజూర్ పాసింజర్ నాలుగు వారాల పాటు మళ్లీ రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** అనంతపురం, కర్నూలు జిల్లా వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే గుంతకల్లు- చిక్‌జాజూర్- గుంతకల్లు పాసింజర్ రైలు సర్వీసులను మరో నాలుగు వారాలపాటు రద్దుచేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే జోన్‌లోని చిక్‌జాజూర్-రాయదుర్గం సెక్షన్‌లో జరుగుతున్న రైలు మార్గం అభివృద్ధి పనుల కారణంగా గుంతకల్లు- చిక్‌జాజూర్- గుంతకల్లు మధ్య ప్రతి రోజు తిరిగే నెంబర్ 07586/85 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 08 నుంచి అక్టోబర్ 06 వరకు రద్దు చేశారు.



## నాణ్యమైన నెయ్యితోనే రుచికరమైన లడ్డూ

### - త్వరలో అత్యాధునిక లేబొరేటరీ - నందినినెయ్యిట్యాంకర్ల ప్రారంభోత్సవంలో టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** నాణ్యమైన నెయ్యిద్వారా లడ్డూనాణ్యత పెరుగుతుందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. ఇందుకోసమే నాణ్యత ఉన్న కర్నాటక నందిని డైరీ నుండి స్వచ్ఛమైన ఆవునెయ్యి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో నెయ్యిసరఫరాదారులు నాణ్యత,రుచి,వాసనలేని ఆవునెయ్యి సరఫరా చేశారని, దాని వినియోగంతోనే లడ్డూనాణ్యత లేకపోయిందని స్పష్టం చేశారు. నెయ్యినాణ్యత,రుచిని మెరుగు రచడానికి టెండర్ షరతులను సవరించామన్నారు. కొత్తటెండర్ షరతు ప్రకారం డెయిరీలు నెయ్యిలో ఉడకబెట్టడానికి ముందు కొన్నిగంటల పాటు ఎంపిక చేసిన స్టార్టర్ కల్చర్‌తో వెన్నని పక్కానికి తీసుకురావాలన్నారు. కర్నాటక కోఆపరేటివ్ మిల్క్ ప్రాడెక్ట్(నందిని నెయ్యి) ని ఆమోదించి, నేరుగా కంపెనీ నుండి నెయ్యిని కొనుగోలు చేస్తున్నట్లు ఇఒ శ్యామలరావు వివరించారు. తిరుమలకు ఇకనుండి నందిని నెయ్యిట్యాంకర్లుద్వారా నెయ్యి సరఫరా అవుతుందన్నారు. బుధవారం ఉదయం తిరుపతిలోని టిటిడి మార్కెటింగ్ గోడౌన్ వద్ద బెంగుళూరుకు చెందిన నందిని నెయ్యి లారీ తిరుమలకు బయలుదేరింది. ఈ సందర్భంగా ఇక్కడ టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ గౌతమి, సివిఎస్ఒ ఎస్.శ్రీధర్,నందిని డైరీ లైజానింగ్ అధికారి మల్లికార్జున్‌రెడ్డితో కలసి వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ నాణ్యతతో ఉన్న నందిని నెయ్యికొనుగోలుతో భక్తులకు మరింత రుచికరమైన లడ్డూలు తయారీచేయడానికి వీలుకలిగిందన్నారు. రానున్న ఏడునెలల కాలానికి లడ్డూప్రసాదాలకు అవసరమైన నెయ్యి సరఫరా టెండర్లను 2024-25కుగాను 350 టన్నుల నెయ్యి సరఫరా చేసేందుకు కర్నాటక మిల్క్‌ఫెడరేషన్ (కెఎంఎఫ్)తో టిటిడి ఒప్పందం కుదుర్చుకున్నారు. నాణ్యతతోకూడిన ఆవునెయ్యి కిలో 470రూపాయలు లెక్కన కొనుగోలు చేసి, లడ్డూప్రసాదాల తయారీకి రోజుకు 10వేల కిలోల నెయ్యి టిటిడి వినియోగిస్తారు. దేవుని లడ్డూప్రసాదాల తయారీలో వినియోగించే నెయ్యినాణ్యత ఉందనే అంశంపై పరిశీలనకు తిరుమలలో టిటిడి వద్ద ప్రత్యేక పరిశోధనశాల(ల్యాబరేటరీ)లేదని, త్వరలోనే అత్యాధునిక సౌకర్యాలతో దీన్నిఏర్పాటు చేయడానికి చూస్తున్నామని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి తెలిపారు. నెయ్యిపరిశీలనకు సరైన పరిశోధన శాల లేదని, ప్రైవేట్ ల్యాబరేటరీ సౌకర్యం ఉన్నా పరిశీలించలేదన్నారు. ఇందులోని సిబ్బందికి మైసూర్‌లో శిక్షణ ఇస్తున్నామన్నారు.

## సాంఘికశాస్త్రం.. చాలా సులభతరం

### - శ్రీకాళహస్తి ఉపాధ్యాయుడికి 'జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు' - నేడు రాష్ట్రపతిచే ప్రదానం

**.శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** ప్రతి విద్యార్థి సాంఘికశాస్త్రమంటే తలలు పట్టుకుంటారు. ఎందీబాబు ఈచరిత్ర. రాజులు, వారి చరిత్రలు, యుద్ధాలు, వారి వంశాలు గుర్తించుకోవాలంటే ఇబ్బందులు పడుతుంటారు. అయితే ఆయన మాత్రం విద్యార్థులకు సాంఘికశాస్త్రాన్ని సులభతరంగా మార్చివేసి పలుపుస్తకాలు, వర్క్‌బుక్కులు, ప్రత్యేక చిత్రాలతో కూడుకున్న సిడిలను రూపొందించడంలో పాటు ఆన్‌లౌన్‌లో పాఠ్యాంశాలు వినేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేశారు. ఈనేపథ్యంలో ఆయన సాంఘికశాస్త్రానికి చేసిన సేవలకు నిదర్శనంగా నేడు ఉపాధ్యాయ దినోత్సవం రోజున డిల్లీలో రాష్ట్రపతి ద్రౌపతీ ముర్ముచే జాతీయ అవార్డును అందుకోనున్నారు. ఊరందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు కూనాటి సురేష్. ఈసందర్భంగా ఆయన గురించి.. శ్రీకాళహస్తి మండలంలోని అక్కుర్తి ఆయన స్వగ్రామం. తల్లితండ్రులు మీరయ్య, పద్మావతిలకు రెండవ కుమారుడు. కష్టపడి చదివి ఉపాధ్యాయ ఉద్యోగాన్ని పొందాడు. ఎవ్వరు ఎంచుకోని సాంఘికశాస్త్రాన్ని ఎంచుకుని అందులో కష్టేపలి అన్నట్లుగా విప్లవాత్మక మార్పులు రూపొందించి అందరికీ సాంఘిక శాస్త్రంపై మక్కువ పెంచుకునేలా చేశారు. ఆయనకు సతీమణి శాంతి. ఇద్దరు కుమారులు, పెద్దకుమారుడు రాజ్‌కుమార్ ఎంబిబిఎస్ చేస్తుండగా, చిన్నకుమారుడు హేమకుమార్ ఇంటర్ చదువుతున్నాడు. విద్యార్థులకు అవసరమైన వర్క్‌బుక్కులు తయారు చేయడంతో పాటు విక్టోరియల్ సోషల్ స్టడీస్ అనేటటువంటి పుస్తకంలో దాదాపు 10 00 చిత్రాలను మ్యాపులతో కూర్చి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా తయారు చేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు విజయోస్తు, విజయ సాధన ,సంకల్పం, మహా సంకల్పం, విజయ స్ఫూర్తి వంటి మెటీరియల్స్ ను తయారు చేసి


జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన కూనాటి సురేష్

జిల్లా సాంఘికశాస్త్ర ఫలితాల్లో విద్యార్థులు ముందుండేలా చేయడంలో కీలక పాత్ర పోషించారు. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడుగా తొలుత ఎంపియుపి పాఠశాల బత్తలవల్లంలో పనిచేశారు. అనంతరం సత్య వేడు మండలం ఇరుగులంలో పనిచేయగా, సుమారు 8 సంవత్సరాల పాటు శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడుగా సేవలందించి బదిలీల్లో భాగంగా సమీపంలోనే ఉన్న శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7 సంవత్సరాలుగా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నారు. కేంద్రప్రభుత్వం అందించి జాతీయ ఉత్తమ ఐసిటి ఉపాధ్యాయ అవార్డు, ఆంధ్రరత్నం అవార్డు, గ్లోబల్ బెస్ట్ టీచర్ అవార్డు, బిఆర్ అంబేద్కర్ ప్రతిభా పురస్కార్ అవార్డు, గురుమిత్ర అవార్డు రెండుసార్లు ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డుపొందారు.

5-9Pg6exHMNWJQE.qxd:5-9Pg6exHMNWJQE.qxd 1/1/02 6:43 AM Page 1



# ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గానికి వెయ్యికోట్ల నష్టం

## - మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను


వరద తాకిడితో జగ్గయ్యపేట రైలు బ్రిడ్జి వద్ద ధ్వంసమైన రహదారిని పరిశీలిస్తున్న మాజీప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఉగ్రరూపం చూపించటంతో ప్రజానీకం రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడటంతోపాటు భారీగా నష్టపోయారని, ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గానికి దాదాపు వెయ్యికోట్ల నష్టం వాటి ల్లిందని మాజీ ప్రభుత్వవిప్, మాజీ ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్యపేట ప్రాంతంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైఎస్‌ఆర్‌సిపి స్థానిక నాయకులతో కలిసి పర్యటించిన ఉదయభాను తుఫాను సృష్టించిన బీభత్సాన్ని గమనించి తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ప్రజలు, రైతులు కష్టాల్లో ఉన్నారని, బాధితులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. రైతులు ఎక్కువగా ప్రత్తి, మిర్చి, వరి వంటి వాణిజ్యపంటలు వేశారని వేలాది ఎకరాల్లో పంటలు ధ్వంసం కావటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో దయనీయంగా ఉన్నారన్నారు. పాలేటి వరద ప్రవాహం కారణంగా కె అగ్రహారం బ్రిడ్జి,

లింగాల మునేటి కాజ్‌వే పూర్తిగా ధ్వంసమయ్యాయన్నారు. పట్టణ పరిధిలో మంచినీటి సరఫరాకు సంబంధించిన హెడ్ వాటర్ వర్క్స్ యూనిట్ దెబ్బతిన్నదని, మంచినీటి సరఫరా పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.2.50 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# విజయవాడలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సహాయక చర్యలు

## - బాధితులకు ఆహారం, మంచినీళ్లు, పాలు, బిస్కట్ ప్యాకెట్స్ సరఫరా
## - కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త:** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విజయవాడలోని వరద ముంపు ప్రాంతాల్లో ప్రాణాలకు తెగించి సేవలందిస్తున్నారు. మోకాల్లోతు నీటిలో.. నడిచి మరి బాధితుల వద్దకు వెళ్లి అండగా నిలుస్తున్నారు. ట్రాక్టర్, జెసిబిలతో విజయవాడలోని సింగ్‌నగర్‌లో గల 58, 59 డివిజన్‌లలో వరద ప్రవాహాన్ని సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆయన అభిమానులు, కూటమి నాయకులు సహాయక చర్యలను చేపట్టారు. జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ సహాయక కార్యక్రమాలు ముమ్మరం చేశారు. మంగళవారం రాజానగరం నుంచి 5వేల బిర్యానీ ప్యాకెట్లు, 5వేలకు పైగా వాటర్ బాటిల్‌లను తీసుకువెళ్లి వేలాది మందికి పంచిన ఆయన బుధవారం కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. వరద ప్రవాహాన్ని ఏమాత్రం లెక్కచేయకుండా నడుములోతు వరకు నీటిలో దిగి బాధితులకు ఆహారం, పాలు, మంచినీరు, బిస్కెట్ ప్యాకెట్లును అందజేశారు. వారందరికీ ధైర్యం చెప్పారు. వరదల వల్ల నష్టపోయిన ప్రతీ ఒక్కరిని ముఖ్యమంత్రి చంద్రబాబు,

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వరదల్లో చిక్కుకున్న వృద్ధులు, మహిళలు,

చిన్నపిల్లలను ట్రాక్టర్లు, జెసిబిలుపై సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వారందర్ని పునరావాస కేంద్రాల్లో ఉంచి వారికి తగిన సౌకర్యాలు కల్పించడంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ కృషి చేశారు.

# వరద ముంపునకు గురైన ప్రతి ఎకరాకు ప్రభుత్వసాయం

## - వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం : జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త :** అతిభారీ వర్షాలతో నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ హామీ ఇచ్చారు. జోరువానలో కూడా నియోజకవర్గంలో అవిశ్రాంతంగా పర్యటించిన రాజగోపాల్ వర్షం తగ్గిన తర్వాత కూడా ముంపులోవున్న గ్రామాలను బుధవారం సందర్శించారు. తుఫాను బీభత్సానికి దెబ్బతిన్న ప్రాంతాలకు వెళ్ళి రైతుల, ప్రజల కష్టనష్టాలను అడిగి తెలుసుకుంటూ బాధిత కుటుంబాలకు ఆహారం, పండ్లు, మంచినీరు అందిస్తూ సహాయ సహకారాలతో వారికి అండగా నిలిచారు. జగ్గయ్యపేట మండలంలోని బూదవాడ గ్రామం వర్షాలకు, పాలేటి వరదకు తీవ్రంగా నష్టపోగా నివాసాల్లో ఇంకా నిలిచివున్న నీటిలో నడిచి బాధితులను పరామర్శించారు. విలేకరులతో మాట్లాడుతూ భారీ వర్షాలతో నష్టపోయిన పంటలు, పైర్లు, కూలిపోయిన ఇండ్లు, నిరాశ్రయులు వారికి జరిగిన నష్టాలను అంచనా వేసేందుకు సంబంధిత రెవిన్యూ, వ్యవసాయ, పంచాయితీ శాఖల సిబ్బంది కార్యోన్ముఖులు కావాలని ఆయన ఆదేశించినట్లు తెలిపారు. గ్రామంలో దావాపు వారంగా నిలిచిపోయిన విద్యుత్‌ను పునరుద్ధరించాలని ట్రాన్స్‌కో అధికారులకు సూచనలిచ్చినట్లు చెప్పారు. పాలేటి బ్రిడ్జిని తిరిగి వినియోగంలోకి తెచ్చేందుకు కెసిపి సిమెంట్స్ యాజమాన్యంతో చర్చించి మరమ్మతులను చేయించావున్నారు. తీవ్రంగా నష్టపోయిన బూదవాడ గ్రామాన్ని ఆదుకోవాల్సి వుందని, అదే గ్రామంలోని ఆల్ట్రాటెక్ సిమెంట్స్ యాజమాన్యం బాధితులకు ఆశ్రయం కల్పించి నీరు, ఆహారం అందించారని, అలాగే గ్రామ అవసరాలు గుర్తించి ఆదుకునేందుకు కూడా యాజమాన్యం ముందుకు రావాలని కోరినట్లు తెలిపారు. వరదలకు గ్రామంలో 50 నుండి 80 ఇండ్లు దెబ్బతిన్నాయని, 200ల నుండి 250 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని అన్నారు. వరదల ఉధృతికి ఇండ్లు కొట్టుకుపోవటంతోపాటు పొలాల కాగితాలు, టీవీలు, గ్యాస్ సిలెండర్లు, ఫ్రిజ్‌లు కూడా వరదకు కొట్టుకుపోయాయన్నారు. కాగా కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణప్రసాద్, మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, నాయకులు గడ్డం


వరద నీటిలో నడుస్తూ బాధితులతో మాట్లాడుతున్న జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ రాజగోపాల్

హుస్సేన్, శీలం లక్ష్మయ్య, మైలా రమణారెడ్డి, బాలాజీ, సోమ్లానాయక్, బుజ్జిబాబు పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు. జగ్గయ్యపేట పట్టణంలో వరదల కారణంగా నష్టపోయి ఇబ్బందులు పడుతున్న నాగమయ్య బజార్ కుటుంబాలకు బుధవారం స్థానిక విశాఖ ఉక్కు కళావేదిక ప్రాంగణంలో ఐకెపి సిబ్బంది స్వచ్ఛందంగా భోజనాలు ఏర్పాటుచేశారు. మున్సిపల్ కమిషనర్ ఎం రామ్మోహన్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా బాధితులకు భోజనాలు వడ్డించారు. ఐకెపి ఉద్యోగులు, ఆర్‌పిల ఆధ్వర్యంలో ఈకార్యక్రమం జరిగింది.

# వరద బాధితుల్ని ఆదుకునేందుకు సిఎం చంద్రబాబు ఏం చేయడం లేదు : మాజీ సిఎం జగన్


వరద బాధితులను పరామర్శిస్తున్న జగన్

**విజయవాడ.ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** వరద బాధితులన్ని ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు ఏం చేయడం లేదని వైకాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు.భారీ వర్షాలు,వరద సమాచారం ముందస్తుగా ఉన్నా అసలు ప్రణాళికబద్దంగా వ్యవహరించి ఉంటే పరిస్థితి ఇలా ఉండేది కాదన్నారు,.రాజరాజేశ్వరిపేట వరద ప్రభావిత ప్రాంతాల్లో జగన్ పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం సీఎం చంద్రబాబు తప్పిదం వలనే విజయవాడ ముంపుకు గురైందన్నారు.ఈ తప్పుకు ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.వరదలుపై ముందస్తు సమాచారం ఉన్నప్పుడు ప్రజలపై చంద్రబాబు కనికరం చూపలేదన్నారు.ఎక్కడా సహాయక శిబిరాలు ఏర్పాటు చేయలేదన్నారు.ముంపు అవకాశాలున్న ప్రాంతాల్లో పునరావాస శిబిరాలు ఏర్పాటు చేయలేదన్నారు.వరదల్లో జనం ఇబ్బందులు పడుతుంటే అప్పుడు పునరావాసమంటూ హంగామా చేస్తున్నారన్నారు.విజయవాడలోని ఏ కాలనీకి వెళ్ళినా ఇదే పరిస్థితి కన్పిస్తోందన్నారు.వరదతో చంద్రబాబు ఇల్లు మునిగిపోయింది.తన ఇంట్లో ఉండే పరిస్థితి లేదు కాబట్టి కలెక్టరేట్‌లో ఉండి,ఎదో చేసేస్తున్నామనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించే బిల్డప్ ఇస్తున్నారన్నారు.తమ ప్రభుత్వ హయంలో రివ్వాలింగ్ వాల్ కట్టినందు వలనే కృష్ణలంక తదితర ప్రాంతాలు భారీ ముంపు నుంచి బయటపడ్డాయన్నారు.ప్రజలకు చంద్రబాబు చేసింది లేదు,వరదలపై ఆయన ప్రభుత్వ అసమర్దతను తమపై రుద్దేజల్లు చేయాలని చూడటం చోద్యమన్నారు.తప్పులు చేయడం ఇతరులుపై నెట్టడం ఆయనకు సహజగుణమన్నారు.తమ పార్టీ కార్యకర్తలు వరద ముంపు ప్రాంతాలు సహాయక చర్యలు అందిస్తున్నారన్నారు.ప్రజలకు తాము అండగా ఉంటామన్నారు.వరద సహాయక చర్యలను చంద్రబాబు ప్రచారానికి వినియోగించుకుంటున్నారు తప్పించి బాధితులకు ఎలాంటి ప్రయోజనం జరగడం లేదన్నారు.ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్,మాజీ ఎంఎల్‌ఏలు వెల్లంపల్లి శ్రీనివాస్.,సామినేని ఉదయభాను తదితర నాయకులు జగన్‌ను వెన్నంటి ఉన్నారు.



# బాణసంచా దుకాణంలో అగ్ని ప్రమాదం ఒకరు మృతి

**నెల్లూరు క్రైం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త** నెల్లూరు నగర శివారులోని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీకి వెళ్లే మార్గంలో ఉన్న ఒక బాణసంచా దుకాణంలో బుధవారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఒకరు దుర్మరణం పాలయ్యారు. పోలీసులతో పాటు స్థానికులు తెలిపిన సమాచారం మేరకు ఈ ప్రాంతంలో వాణి ట్రేడర్స్ పేరు తో బాణసంచా దుకాణం ఉంది. బుధవారం తెల్లవారుజామున దుఖాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ సమయంలో భారీ పేలుడు సంభవించినట్లు స్థానికులు తెలిఎపారు. ఈ పేలుడు శబ్దంతో చుట్టుపక్కల ప్రాంతాల వారు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. ఈ ప్రమాదంలో దుకాణంలో వాచ్ మెన్‌గా పనిచేస్తున్న చంద్రయ్య అనే వ్యక్తి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మరణించాడు.

# పురుగుల మందు తాగి ప్రియుడు, ప్రేయసి ఆత్మహత్య

**కుప్పం,రామకుప్పం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త**

వారిద్దరికీ వేర్వేరు వారితో పెళ్లిళ్లు అయ్యాయి.. పిల్లలు కలిగారు.. అయితే ఒకరిపై ఒకరు మోజు పెంచుకోవడంతో తమ కుటుంబాలను వదిలివచ్చేసిన ఓ ప్రియుడు, ప్రేయసి చివరకు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం చెలిమిచేను తాండా గ్రామం వద్ద చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికుల కథనం మేరకు వివరాలిలా.. శాంతిపురం మండలం శిలామాకులరాయికి చెందిన రామచంద్ర వివాహమై భార్య, ఇద్దరు పిల్లలు కలరు. ఇతను జీవనోపాధి కోసం కర్ణాటక రాజధాని బెంగళూరు నగరానికి వెళ్లి అక్కడ ఓ ఈచర్ వాహనం కొనుగోలు చేసి జీవనోపాధి పొందేవాడు. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లా హిందూపురంకు చెందిన గిరీష్ అతని భార్య శోభ, పిల్లలు పొట్టకూటి కోసం బెంగళూరుకు వలస వచ్చారు. గిరీష్ డ్రైవర్‌గా రామచంద్ర వద్ద పనిలో చేరాడు. ఈ నేపథ్యంలో రామచంద్ర, గిరీష్ భార్య శోభల మధ్య అక్రమ సంబంధం ఏర్పడింది. ఈ వ్యవహారం ఇరు కుటుంబాల వారికి తెలిసిపోవడంతో గత నెల 24న రామచంద్ర, శోభలు తమ కుటుంబాలను వీడి పరారయ్యారు. అదేరోజు రామచంద్ర భార్య బెంగళూరులో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 26వతేది శోభ భర్త గిరీష్ హిందూపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో ఇటీవలే గిరీష్ శిలామాకులరాయి గ్రామానికి చేరుకుని రామచంద్ర వ్యవహారాన్ని అతని తల్లికి వివరించాడు. దీంతో మనోవేదనకు గురైన రామచంద్ర తల్లి మూడు రోజుల క్రితం మృతి చెందింది.

# వైద్యుల భద్రతకు మెరుగైన రక్షణ చట్టం కల్పించండి

## - తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కోరిన ఎన్‌ఎంఒ

**పుంగనూరు, సెప్టెంబరు 4 ప్రభాతవార్త :** దేశంలో వైద్యుల పట్ల జరుగుతున్న అమానుషాలు,వైద్యులపై ముప్పు,భద్రతాలేమితో పాటూ చోటుచేసుకుంటున్న దారుణమైన సంఘటనలతో దేశంలో వైద్యుల భద్రతకు మెరుగైన రక్షణ చట్టాలను కల్పించాలని కోరుతూ నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుండ్లూరు సురేంద్రబాబు,అధ్యక్షుడు డాక్టర్‌శంకర్,కార్యవర్గసభ్యుడు డాక్టర్ రామకృష్ణల బృందం బుధవారం తెలంగాణా గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మజీను కోరింది. ఈసందర్భంగా గవర్నర్ అధికార భవనంలో ఆయన కలసిన ఎన్‌ఎంఒ బృందం ఆయనను గౌరవపూర్వకంగా సత్కరించారు.అనంతరం దేశంలో వైద్యులపై జరుగుతున్న దాడులు,ఇటీవల కోల్‌కతాలో ఆర్‌కే కేఏఆర్ మెడికల్ కాలేజిలో ట్రైనీ పిజి డాక్టర్ దారుణహత్య నేపథ్యంలో ఈబృందం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజలకు సేవ చేయడానికి జీవితాలను అంకితమిచ్చే వైద్యుల జీవితాలకు భద్రత లేకపోవడం పట్ల ఆవేదన చెందారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో పలురక్షణ భద్రతా చర్యలున్నప్పటికీ, అవి వైద్యుల వరకు వచ్చేసరికి గణనీయమైన అధమస్థాయిలో ఉన్నాయన్నారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రస్థాయి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేయాలని,వైద్యశాలలో డెడికేటెడ్ సెక్యూరిటీయూనిట్ల ఏర్పాటు,హెల్త్ ప్రొఫెనల్స్ భద్రత కోసం రౌండ్‌ది క్లాక్ భద్రతా విభాగాలు ఏర్పాటుచేయాలని,వైద్యశాలల్లో సిసి కెమెరాలు,పానిక్‌బటన్‌లు,తక్షణప్రతిస్పందనబృందాల ఏర్పాటు అత్యంత అవసరమని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వైద్యశాలల్లో ఉన్న పరిస్థితులపై వెంటనే శోధన జరగాలని, అక్కడి పరిస్థితులను గుర్తించి భద్రతాప్రమాణాలు పెంచాలని సూచించారు. ప్రభుత్వం అధ్వర్యంలో నడిచే సంస్థలలో మెడికోలకు సంస్థాగత అవసరాల ప్రకారం సౌకర్యాలు పెంచాలన్నారు. ముఖ్యంగా వైద్యరంగానికి చట్టబద్ధమైన రక్షణావ్యవస్థ ఏర్పాటుచేయాలని,వైద్యులపై హింసాత్మక చర్యలకు పాల్పడే నేరస్తులపై విచారణ రోజుల వ్యవ్యధిలోముగిసిపోవాలని,అటువంటి నేరాలకు పాల్పడేవారిపై కఠినమైన జరిమానాలు అమలుచేయాలని కోరారు. ప్రజలలో చైతన్య ప్రచారాలను ప్రోత్సహించాలని, ఆరోగ్యసంరక్షణ కార్మికులను గౌరవించడం,వారు ఎదుర్కొంటున్న ఒత్తిళ్ళు గుర్తించాలన్నారు. వైద్యవృత్తిపట్ల గౌరవం పెంచేలా ప్రశంసల సంస్కృతి పెంచడానికి చైతన్య,అవగాహన కార్యక్రమాలు రూపొందించాలని ఎన్‌ఎంఒ కోరింది. ఆరోగ్య సంరక్షకుల రక్షణ,దేశ సంరక్షకుల రక్షణతో సమానంగా భావించి గవర్నర్ కార్యాలయం అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. నేషనల్ మెడికోస్ అసోషియేషన్ అందించిన వినతిపత్రం పట్ల గవర్నర్ సానుకూలత వ్యక్తం చేశారు.


తెలంగాణ గవర్నర్ జిష్ణుజిష్ణుదేవ్‌వర్మను కలసి ఎన్‌ఎంఓ తరపున అభ్యర్థన అందచేస్తున్న శంకర్,సురేంద్ర,రామకృష్ణల బృందం

# తరుముకొస్తున్న గోదారి, తగ్గని తమ్మిలేరు

## ఉమ్మడి పశ్చిమపై అల్పపీడన ప్రభావం, మళ్లీ మొదలైన భారీ వర్షాలు

**ఏలూరు,సెప్టెంబర్,4 ప్రభాతవార్త.** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో అటు ఏర్లు ఇటు గోదావరి జనాన్ని భయపెడుతున్నాయి. అధికారులలో తీవ్ర ఆందోలన మొదలైంది.ఏలూరు జిల్లాలోని నూజివీడు నుంచి పశ్చిమలోని బియ్యపుతిప్ప వరకు రెండు జిల్లాల్లో నీళ్ళు కన్నీళ్లను తెప్పిస్తున్నాయి.బుడమేరు,తమ్మిలేరుతో పాటు గోదావరి భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను దాటింది.వేలేరుపాడు,కుక్కునూరు,పోలవరంతో పాటు వశిష్ట పరివాహక ప్రాంత మండలాలు కొల్లేరు ప్రాంత మండలాలు అన్నింటికి ఒకటే సమస్య.ముంపు ఎంత తీవ్రంగా ఉంటుంది అనే దానిపై చర్చ అందుకు తగ్గట్టుగానే వాతావరణం కూడా మారిపోయింది.పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బుధవారం వేలేరుపాడు ప్రాంతంలో లాంచీపై ప్రయాణించారు.భాదితులను కలుసుకుని వారికి ఆహార పొట్లాలను అందజేసారు. వేలేరుపాడు మండలంలోని కట్కూరు,కోయిదా పంచాయితీలలోని పేరంటాలపల్లి, టేకుపల్లి గ్రామాలలో ప్రజలను కలుసుకున్నారు.లాంఛీపై ప్రయాణించి ప్రజలకు అవసరమయ్యే ఆహారం నిత్యవసరం వస్తువులు పంపిణి చేసారు.డ్వామా పీడి వరద,ఎ.రాము తదితరులు పాల్గొన్నారు. కాగా ఏలూరు జిల్లాలోని కొల్లేరు ప్రాంతంలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి,ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్,ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ తదితర అధికారులు కొల్లేరు మండలంలోని కోమటిలంక తదితర ముంపు ప్రాంతాలలోని పర్యటించారు. వరద పరిస్థితి తీవ్రంగా ఉన్నందున మరో రెండు రోజులు భారీ వర్షాలు చెబుతున్నందున ప్రతి ఒక్కరు సురక్షిత ప్రాంతంలో ఉండాలని కలెక్టర్ కోరారు.ఉప్పుటేరు రైల్వే ట్రాక్‌పై పేరుకుపోయిన గుర్రపుడెక్కను ప్రొక్లెయితోతొలిగించాలని చింతమనేని కోరారు. కొల్లేరులో పెదఎడ్లగాడి,మలుగునూరు వద్దవంతెన ప్రాంతంలో తొలిగిస్తున్న గుర్రపుడెక్క పనిని పరిశీలించారు.బుడమేరు వరద తీవ్రంగా వస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఆర్డీఓ ఖాజావలి,తహాశీల్దార్ శ్రీనివాస రావు, ఎంపిడీఓ.ప్రణవి తదితరులు పాల్గొన్నారు.


కొల్లేరు ప్రాంతంలో కలెక్టర్ వెట్రిసెల్వి పర్యాటన.

# అనంతలో దులీప్‌ట్రోఫీ టోర్నీ భావి తరాలకు ప్రోత్సాహకరం

## - మీడియా సమావేశంలో ఇండియా టీం-సి, ఇండియా టీం-డి కెప్టెన్లు వెల్లడి

**అనంతపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త బ్యూరో** దులీప్‌ట్రోఫీ లాంటి క్రికెట్‌మ్యాచ్ అనంతపురం లాంటి ఆర్డిటి స్పోర్ట్స్ విలేజ్ మైదానంలో జరగడం భావి తరాలకు కూడా ప్రోత్సాహకరంగా ఉంటుందని, ఇండియా టీమ్ సి కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, టీమ్ డి కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వెల్లడించారు. బుధవారం ఆర్డిటి స్పోర్ట్స్ విలేజ్‌లోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. అనంతపురంలో జరుగుతున్న మ్యాచ్‌లో పాల్గొనేందుకు రావడం సంతోషంగాఉంది. ఇక్కడ క్రికెట్ మైదానాలు బాగున్నాయి. సదుపాయాలు అద్భుతంగా కల్పించారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు వారు సమాధానం ఇస్తూ ఎలాంటి వాతావరణంలో నైనా క్రికెట్ ఆడటం మాకు అలవాటే. అన్ని రకాల వాతావరణానికి ఇమిడిపోయి మ్యాచ్ ఆడటమే మా ప్రత్యేకత.

# రైల్వే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులసంఘం డివిజనల్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## - అధ్యక్షుడిగా సాయిబాబ - డివిజనల్ కార్యదర్శిగా మురళీ కృష్ణ

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** అఖిల భారత రైల్వే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కార్యవర్గ కమటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తిక్కస్వామి ప్రకటించారు. రానున్న మూడేళ్ల కాల వ్యవధికి డివిజనల్ కార్యవర్గ కమిటీని ఎన్నుకునేందుకు బుధవారం ఎన్నికలు జరగవలసి ఉంది. ఆయా పదవులకు ఔత్సాహికులైన పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఎన్నికల నియమనిబంధనలు, నియమావళికి అతీతంగా నామినేషన్లు ఉన్నందున ఎన్నికల అధికారి వాటిని తిరస్కరించి, సక్రమంగా ఉన్న నామినేషన్లను పరిగణలోకి తీసుకుని ఆయా పదవులకు ఎలాంటి పోటీ లేనందున రంగంలో ఉన్న అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తిక్కస్వామి ప్రకటించారు.


ఎన్నికల ఫలితాల డిక్లరేషన్‌ను కొత్తగా ఎన్నికైన కమిటీకి అందజేస్తున్న ఎన్నికల అధికారి తిక్కస్వామి

# రూ.300కోట్లతో తిరుపతి అంతర్జాతీయ రైల్వేస్టేషన్ పనులు

## -అండర్‌బ్రిడ్జిలు,ఫుట్‌ఓవర్‌బ్రిడ్జిలు సకాలంలో పూర్తిచేయాలి - తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి



**తిరుపతి,సెప్టెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** యాత్రాస్థలం,పుణ్యక్షేత్రం తిరుపతి నగరానికి రోజూ లక్షమందివరకు భక్తులు వస్తున్నారని, ఏడాదిలో 6కోట్లమంది యాత్రికులు,ప్రయాణీకులు ప్రయాణిస్తున్నారని తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి తెలిపారు. వీరందరికీ అనుకూలంగా ,సౌకర్యంగా సదుపాయాలు కల్పించడం జరిగే పనులు సాగుతున్నాయన్నారు. 300కోట్ల రూపాయలతో తిరుపతి అంతర్జాతీయ రైల్వేస్టేషన్‌గా తీర్చిదిద్దే పనులు వేగం పుంజుకున్నాయన్నారు. ప్రయాణీకులకు వీలుగా రైల్వే అండర్‌బ్రిడ్జిలు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణ పనులు సకాలంలో పూర్తిచేయాలని అదికారులకు ఆదేశాలిచ్చారు. బుధవారం ఉదయం తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి తిరుపతి రైల్వేస్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ, ఇంజనీరింగ్ అధికారులతో కలసి అభివృద్ధి పనులను పరిశీలించారు. రేణిగుంట సిఆర్‌ఎస్ లెవెల్‌క్రాసింగ్ 109వద్ద నిర్మించతలపెట్టిన రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మాణ పనులు ఇప్పటికే మొదలయ్యాయన్నారు. 108 లెవెల్‌క్రాసింగ్ కాటన్‌మిల్ దగ్గర, 107 లెవెల్‌క్రాసింగ్ వద్ద అండర్‌బ్రిడ్జిల నిర్మాణ కోసం కేబుల్ షిఫ్టింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. అన్ని అభివృద్ధిపనులకు సంబంధించి వేగవంతం చేయాలన్నారు. పూడి,ఏర్పేడు రైల్వేలైన్ నిర్మాణం కోసం త్వరితగతిన భూసేకరణ కోసం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతానని ఎంపి తెలిపారు.

# శ్రీకాళహస్తిలో ప్రత్యేక ఆకర్షణగా వృషభరాశి' గణపతి

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పట్టణంలో పిళ్ళారి పండగ సంబరాలకు ముస్తాబౌతుంది. ఈ నెల 7న ప్రారంభం అయ్యే వినాయకుని పండగకు దక్షిణ కైలాసం ముస్తాబబౌతుంది. ఇప్పటికే పందిళ్ళ వెలుస్తున్నాయి.గత ఏడాది కన్నా ఈ ఏడాది పిళ్ళారి పండగ నిర్వహణకు యువకుల్లో ఉత్సాహం చోటు చేసుకుంది.ఒక్క పట్టణంలోనే ఐదువందలకు పైగా వీధుల్లో వినాయకులను ఏర్పాటు చేస్తున్నారు. స్థావరాలను బ్రహ్మాండంగా తీర్చి దిద్దుతున్నారు. విఘ్నాలకు అధిపతి వినాయకునికి పూజాది కార్యక్రమాలు నిర్వహించిన తర్వాతే ఏకార్యక్రమమైన ప్రారంభించడం మన సాంప్రదాయం. అందుకే ప్రతి ఒక్కరు చేపట్టే శుభకార్యాలు శుభప్రదంగా జరగాలని మొదటి పండుగ వినాయకుని చవితి ఉత్సవాన్ని దేశావ్యాప్తంగా కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వైభవంగా జరుపుకుంటున్నారు. అయితే రూపాన్ని వివిధ ఆకృతుల్లో వైవిద్యంగా తయారుచేసి అనేక చోట్ల యువకులు చలువ పందిళ్లు వేసి ప్రతిష్టించి పూజలు జరుపుతున్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కూడా యువకులు పోటీలు పడి వినాయచవితి ఉత్సవాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

5-9Pg5exH.qxd:5-9Pg5exH.qxd 1/1/02 5:44 AM Page 1



# నేపాల్ కరెన్సీపై భారత్ భూభాగాల మ్యాప్‌లు!



## మరోసారి కయ్యానికి కాలు దువ్వుతున్న నేపాల్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారత్‌తో భూవివాదాన్ని నేపాల్ సెంట్రల్ బ్యాంక్ మరింత రాజేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. లిపులేక్, కాలాపానీ, లింపియాదూర ప్రాంతాలను కాఠ్మండుకు చెందినవిగా చెప్పుకొనే ప్రయత్నం చేస్తోంది. ఈ బ్యాంక్ ముద్రించే కరెన్సీ నోట్లపై భారత భూభాగాల మ్యాప్‌లను కూడా జతచేసింది. ఇందుకు సంబంధించి ప్రింటింగ్ ప్రక్రియ కూడా మొదలుపెట్టింది. ఆ దేశ సెంట్రల్ బ్యాంక్ ప్రతినిధి దిల్‌రామ్ పోఖ్రాల్ ఈ విషయాన్ని వెల్లడించిన నేపాల్ ఖబర్ వెబ్‌సైట్ పేర్కొంది. ఈ సరికొత్త నోట్ల ముద్రణ ఆరు నెలల నుంచి ఏడాది లోపు పూర్తవుతుందని దిల్‌రామ్ పేర్కొన్నారు. నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహల్ నేతృత్వంలోని మంత్రివర్గం సరికొత్త మ్యాప్‌తో నోట్లను ముద్రించాలని మే 3వ తేదీన నిర్ణయించింది. లిపులేక్, కాలాపానీ, లింపియా దూరా ప్రాంతాలను తమ భూభాగాలుగా పేర్కొంటు నేపాల్ 2020లో సరికొత్త మ్యాప్‌లను విడుదల చేసింది.

నాటి కెపి శర్మ వోలి ప్రభుత్వం ఈ మేరకు తీర్మానం చేసింది. ఇందుకు నాటి పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. భారత్ అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ ఆ దేశం అధికారిక పత్రాల్లో వాడే మ్యాప్‌లను సరికొత్త మ్యాప్‌లతో భర్తీ చేయడం మొదలుపెట్టింది. భారత్, నేపాల్ సరిహద్దుల్లో ఉన్న కాలాపానీతో పాటు లిపులేఖ్, లింపియాదురా ప్రాంతాలు రెండు దేశాల మధ్య వివాదంగా మారాయి. ఉత్తరాఖండ్‌లోని పితోడ్‌గఢ్ నేపాల్‌లోని దర్చులా జిల్లాలకు సరిహద్దుగా ఉంది. మహాకాళి నది ఈ ప్రాంతం నుంచి ప్రవహిస్తోంది. 1816లో సుగౌలీ ఒప్పందం ప్రకారం ఈ నదిని నేపాల్ పశ్చిమ సరిహద్దు. ఇక్కడ కాలాపానీ వద్ద అనేక ఉపనదులు కలుస్తాయి. ఇది ట్రై జంక్షన్ వలె ఉంటుంది. నేపాల్, చైనా, భారత్ సరిహద్దులు ఇక్కడ కలుస్తాయి. దీంతో రక్షణపరంగా భారత్‌కు కీలకమైంది. భూటాన్‌లోని డోక్లాంకు ఎంతటి ప్రాధానం ఉందో కాలాపానీ కూడా అంతే ఉంది. కాలాపానీలోనే మహాకాళి నది పుడుతుంది. కాబట్టి పశ్చిమభాగం మొత్తం తమకు చెందినదని భారత్ వాదిస్తోంది. తూర్పు ప్రాంతమంతా నేపాల్ కిందకు వస్తోందని ఆ దేశం కొత్త వాదనకు తెరతీసింది.



రెజ్లర్లు వినేష్ ఫొగట్ పూనియాలు బుధవారం న్యూఢిల్లీలో రాహుల్ గాంధీని కలిసిన దృశ్యం

# రాహుల్‌తో ఫొగట్, పూనియాల భేటీ

## కాంగ్రెస్‌లో చేరతారని ప్రచారం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** భారత స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగట్, భజరంగ్‌పూనియాలు ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీని కలవడం ఇపుడు హర్యానా రాజకీయాల్లోప్రకంపనలు సృష్టిస్తోంది, రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు వ్యతిరేకంగా ఉద్యమం నడిపినప్పటి నుంచి వీరిరువరికీ కాంగ్రెస్ మద్దతునిస్తూ వచ్చింది. అలాగే ఇటీవలి ఒలింపిక్స్‌లో వినేశ్ ఫొగట్‌కు ఎదురయిన చేదు అనుభవంపై కాంగ్రెస్ ఆమెకు పూర్తి మద్దతుతో నిలిచింది. ఇపుడు తాజాగా వీరిద్దరూ అక్బర్‌రోడ్డులోకి వేగంగా దూసుకువచ్చింది. అందులోఉన్న నాయకులు ఎవరన్నదానిపై పరుగులు పెట్టిన జర్నలిస్టులకు కొద్దిసేపటి తర్వాత రాహుల్‌తో వినేశ్; భజరంగ్‌లు దిగిన గ్రూప్‌ఫోటో దర్శన మిచ్చింది. హర్యానాలో మరికొద్దినెలల్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీజాట్ ఓట్లను మరింతగా రాబట్టుకునేందుకువీలుగా ఈ ఒలింపిక్స్, ప్రపంచ బాక్సింగ్ విజేతలందరినీ లాగుతున్నట్లు తెలుస్తోంది. దీనికితోడు వారుసైతం ఆనాటి ఆందోళనలో తమకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీలోనే చేరాలని భావిస్తున్నట్లు కూడా ప్రచారం జరుగుతన్న క్రమంలో వీరిరువురూ బుధవారం రాహుల్ గాంధీని కలవడం తీవ్ర చర్చకు దారితీసింది. వీరికలయికతో ఇద్దరూ ఎన్నికల రాజకీయాల్లోకి రావాలన్న పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. వారిద్దరి రాకతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలంపెరుగుతుందని పార్టీ భావిస్తోంది. ముందునుంచి కూడా రెజ్లర్లు నిర్వహించిన ఆందోళనకు కాంగ్రెస్‌పూర్తిస్థాయి మద్దతు తెలిపింది.

అలాగే 2024 ఒలింపిక్ క్రీడల్లో వినేశ్‌ఫొగట్‌ను దురదృష్టం వెంటాడిన తరుణంలోకూడా కాంగ్రెస్ మాజీసిఎం భూపిందర్ హుడా ఆమెకు రాజ్యసభ స్థానం ఇస్తామని ప్రకటించారు. అయితేఫొగట్ అప్పట్లో ఎలాంటి వ్యాఖ్యలుచేయ లేదు. ఎన్నికల్లో బిజెపి ఆమె సోదరి బబితా ఫొగట్‌ను దించినందుకు ప్రతిగా వినేశ్ రాజకీయాల్లోకి వస్తుందని అంచనా. ఏది ఎలా ఉన్నా హర్యానాలో ఈసారి అధికార పగ్గాలుచేపట్టేందుకు కాంగ్రెస్ పార్టీ అన్ని సామాజికవర్గాలను సమన్వయంచేసుకుంటున్నది.


రాహుల్‌తో భేటీ అయిన తర్వాత భజరంగ్ పూనియా పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్‌ను కూడా కలిసి చర్చలుజరపడం మరింతగా సంచలనం కలిగించింది. వీరిద్దరు పార్టీలో చేరి కాంగ్రెస్ అభ్యర్థులుగా హర్యానా ఎన్నికల బరిలో ఉంటారని పార్టీ కేడర్‌లో విస్తృత ప్రచారం జరుగుతోంది.

# కాంట్రాక్టు స్వీపర్ పోస్టులకు 3.95 లక్షల దరఖాస్తులు

## హర్యానాలోపెరుగుతున్న నిరుద్యోగం

**చండీగఢ్, సెప్టెంబరు 4:** హర్యానాలో నిరుద్యోగిత రేటు రోజురోజుకూ పెరిగిపోతోంది. ప్రభుత్వపరిధిలో స్వీపర్ పోస్టులకు ప్రకటన జారీచేస్తే 3.95 లక్షలమందివరకూ అభ్యర్థులు దరఖాస్తుచేయడం విస్మయం కలిగించింది. వీరిలో 46 వేలమందికిపైగా గ్రాడ్యుయేట్లు, పోస్టుగ్రాడ్యుయేట్లు ఉన్నారు. హర్యానా కౌశల్ రోజ్‌గార్ నిగమ్ కింద కాంట్రాక్టు శానిటరీ వర్కరుగా పనిచేసేందుకు దరఖాస్తులను ఆహ్వానించింది. ఎంపికయిన కాంట్రాక్టు ఉద్యోగులకు వివిధప్రభుత్వశాఖలు, బోర్డులు, కార్పొరేషన్లలో నియామకాలు ఇస్తారు. వారికి నెలసరి వేతనం 15 వేల రూపాయలుగా ఉంటుంది. ఈ ఉద్యోగ బాధ్యతల గురించి పూర్తిగా తెలుసుకున్నప్పటికీ నిరుద్యోగంనుంచి అధిగమించేందుకు అభ్యర్థులు దరఖాస్తులుచేసారు. శుభ్రంచేయడం, ఊడ్చడం, గార్బేజ్ తొలగింపు వంటివి చేయాలి. అదికూడా రోడ్లు, బహిరంగ ప్రాంతాల్లోను, ప్రభుత్వ భవనాల్లోకూడా చేయాల్సి ఉంటుంది. అభ్యర్థులు తాముచేసే విధినిర్వహణ గురించి తమకు పూర్తిగా తెలుసునని అంగీకార పత్రంకూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఆగస్టు ఆరోతేదీనుంచి సెప్టెంబరు 2వ తేదీలోపు 39,990 మంది పట్టభద్రులు, 6112 మంది పోస్టుగ్రాడ్యుయేట్లు ఈ పోస్టులకు దరఖాస్తులు పంపించారు. వీరికి తోడు అదనంగా 1,17,144 మంది 12వ తరగతివరకూ చదువుకున్న అభ్యర్థులు కూడా దరఖాస్తులుచేసారు. దీనితో మొత్తం ఈ పోస్టుల కోసం చేసకున్న దరఖాస్తుల సంఖ్య 3.95 లక్షలుగాఉంది. ప్రభుత్వపరిధిలోఉన్న హర్యానా కౌశల్ రోజ్‌గార్‌నిగమ్ (హెచ్‌కెఆర్ఎన్) రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు కాంట్రాక్టు ఉద్యోగ నియామకాలుచేపడుతుంది. శానిటరీ వర్కరు పోస్టుకు పోస్టుగ్రాడ్యుయేట్లుకూడా దరఖాస్తుచేసుకున్నారంటే నిరుద్యోగ సమస్యహర్యానాలో ఏస్థాయిలో ఉందో తెలుస్తోంది.

# ట్రంప్ పుస్తకం 'సేవ్ అమెరికా' అమ్మకాల్లో జోష్!



**వాషింగ్టన్, సెప్టెంబరు 4:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరింత దూకుడు పెంచారు. ఆయన రాసిన కొత్తపుస్తకం సేవ్ అమెరికా కూడా మరింత జోరుగా అమ్ముడవుతోంది. విడుదలయిన కొద్ది గంటల్లోనే అమెజాన్ బెస్ట్ సెల్లర్‌గా నిలిచింది. 92.06 డాలర్ల భారీ ధర ఉన్నప్పటికీ అమెజాన్‌లో ప్రెసిడెంట్స్ అండ్‌హెడ్స్ ఆఫ్‌ది స్టేట్‌బయోగ్రఫీస్ జాబితాలో తొలిస్థానంలో నిలిచింది. మొత్తంగా 13వ స్థానంలో ఉంది. అధ్యక్షుడిగా తన పదవీకాలం ప్రచార సమయంలోని విశేషాలను ట్రంప్ ఈపుస్తకంలో పొందుపరిచారు. జులైనెలలో పెన్సిల్వేనియాలోని బట్లర్‌పట్టణంలో ఎన్నికల ప్రచారసభలో ట్రంప్ ప్రసంగిస్తుండగా ఓ యువకుడు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. రక్తమోడుతున్న గాయంతో ఒక్కక్షణం నిర్ఘాంతపోయిన ట్రంప్ ఆ వెంటనే తేరుకుని వేదికపై పిడికిలిబిగించి ఫైట్ అంటూ నినదిస్తున్న సమయంలో తీసిన ఫోటో నెట్‌లో వైరల్ అయింది. ఆదృశ్యాన్నే ఆయన కవర్‌పేజీపై వాడారు. అప్పటి జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్,ఉత్తరకొరియా నియంత కిమ్‌జోంగ్‌ఉన్‌తో ఉన్న ఫోటోలను ఈపుస్తకంలో పొందుపరిచినట్లు అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది. అలాగే మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్‌పై విమర్శలు, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీని సమర్థించుకోవడం ఇందులో కనిపిస్తుంది తన గత పదవీకాలంతోపాటు మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైతే ఎలాంటి పాలన అందించాలని ఆయన యోచిస్తున్నారో ఈ పుస్తకంలో పేర్కొన్నారు. సేవ్ అమెరికాలో తన తొలిపాలనకు సంబంధించిన ముఖ్య ఘట్టాలను పొందుపరిచారు. పన్నులు, అంతర్జాతీయ దౌత్యం, సరిహద్దు భద్రత వంటి అంశాలను ప్రస్తావించారు. ఈపుస్తకంపై తన సోషల్ మీడియా యాప్ ట్రూత్‌లో ట్రంప్‌ప్రమోట్‌చేసుకున్నారు. అందులో పొందుపరిచిన ప్రతి ఫోటోను తానే ఎంపికచేసినట్లు చెప్పారు. దేశ భక్తులు ఈచరిత్ర తెలుసుకోవడం తప్పనిసరి అని అర్థంతో ఈపోస్టుపెట్టారు.

# అసోంలో రూ.22వేల కోట్ల ఆన్‌లైన్‌ట్రేడింగ్ స్కాం!



**గువాహతి, సెప్టెంబరు 4:** ఒకటికి పదిరెట్లు లాభం వస్తుందంటూ ప్రజలను మభ్యపెట్టి నిలువునా దోపిడీ చేస్తున్న ఆన్‌లైన్ స్కామ్‌లతో కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి. ఇదే తరహాలో అస్సాంలో ఒక భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. తాజాగా రాష్ట్రపోలీసులు రూ.22వేల కోట్ల కుంభకోణం గుట్టురట్టుచేసారు. పెట్టుబడిని రెట్టింపుచేస్తామంటూ స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్‌మెంట్ల పేరిట ప్రజలనుంచి మోసగాళ్లు భారీగా సమీకరించారు. ఈ కేసులో పోలీసులు ఇద్దరిని అరెస్టుచేసారు.ఇలాంటి మోసాలపట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అస్సాం సిఎం హిమంతబిశ్వ శర్మ హెచ్చరించారు. 22 ఏళ్ల విశాల్ ఫుకాన్, స్వప్నిల్‌దాస్‌లు అరెస్టు అయ్యారు. దిబ్రూగఢ్ నుంచి విశాల్‌ను, గువాహతినుంచి స్వప్నిల్‌ను అదుపులోకి తీసుకున్నారు. అలాగే 60 రోజుల్లో పెట్టుబడులపై 30శాతం రాబడి వస్తుందని నమ్మబలికాడు. నాలుగు నకిలీ సంస్థలను స్థాపించి అస్సాం చిత్రపరిశ్రమలో పెట్టుబడులు పెట్టాడు. పలు ఆస్తులన్ని కూడబెట్టాడు. తనకు అందిన ఫిర్యాదుల ఆధారంగా ఆతడి నివాసంలో పోలీసులు తనిఖీలుచేసారు. ఈ కుంభకోణానికి సంబంధించిన దస్త్రాలను స్వాధీనంచేసుకున్నారు.

దీనిపై హిమంత మాట్లాడుతూ ఈ ఆన్‌లైన్ ట్రేడింగ్ సంస్థల ద్వారా స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే వ్యవస్థ ఏదీలేదు. మోసగాళ్లు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండాలి. ఆ మధ్యవర్తులపై కేసులు నమోదయ్యాయి. ఆ కుంభకోణం మొత్తాన్ని కూకటివేళ్లతోపెకిలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని సీఎం తెలిపారు. పలు ఆన్‌లైన్ ట్రేడింగ్ సంస్థలు సెబీ, ఆర్‌బిఐ మార్గదర్శకాలు అనుసరించకుండా వ్యాపారం నిర్వహిస్తున్నాయని పలు నివేదికలు వెలువడిన నేపథ్యంలో ఆయన స్పందన వచ్చింది. అలాగే స్కామ్‌కు సంబంధించి మరికొన్ని అరెస్టులు చోటుచేసుకోనున్నాయని పోలీసులు తెలిపారు.

# ప్రకృతివిపత్తుపై వయనాడ్‌కు రాహుల్ నెలజీతం విరాళం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ ఇటీవల కుంభవృష్టితో తీవ్రంగా దెబ్బతిన్న కేరళలోని వయనాడ్ కోసం ఒక నెల వేతనాన్ని విరాళంగా ఇచ్చినట్లు ఆ రాష్ట్ర పార్టీ కమిటీ పేర్కొంది. దీనిని తాము బాధితుల పునరావాస కార్యక్రమాల్లో వినియోగిస్తామని బుధవారం వెల్లడించింది. కెపిసిసి ప్రధాన కార్యదర్శి ఎంలిజు ఈ విషయంపై స్పందిస్తూ బాధితుల కోసం తమ పార్టీ విరాళాలు సేకరిస్తోందని దీనికి రాహుల్ కూడా తన వంతు సాయం అందించారని వెల్లడించారు. వయనాడ్‌లో బాధితులకు కాంగ్రెస్ 100 ఇళ్లు నిర్మించాలని తలపెట్టిందని పేర్కొన్నారు. పార్టీ విరాళాల సేకరణ కోసం ప్రత్యేకంగా 'స్టాండ్ విత్ వయనాడ్, ఐఎన్‌సి' అనే యాప్‌ను తయారుచేసింది. పునరావాస కార్యక్రమాల పురోగతిని కాంగ్రెస్ ఎంపి సుధాకరన్ పర్యవేక్షిస్తున్నట్లు ఎం లిజు వెల్లడించారు. 'కాంగ్రెస్ నాయకులు, మద్దతుదారులు, నేతల నుంచి మొబైల్ యాప్ ద్వారా విరాళాలు వస్తున్నాయి. ఒక్కసారి బ్యాంక్ ఖాతాలోకి డబ్బులు చేరిన తర్వాత దాతలకు ఎస్ఎంఎస్‌లో సమాచారం అందుతుంది. కెపిసిసి అధ్యక్షుడు కె సుధాకరన్, ప్రతిపక్ష నేత విడి సతీశన్ డిజిటల్ సంతకాలతో రిసిప్ట్ కూడా వారికి చేరుతుంది అని పేర్కొన్నారు.

వయనాడ్‌లో కాంగ్రెస్ తరఫున సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు వీలుగా తొమ్మిది మందితో ఒక కమిటీ ఏర్పాటు చేశారు. విరాళాల సేకరణ నుంచి వయనాడ్ మండలం కమిటీని మాత్రం మినహాయించారు. కుంభవృష్టి కారణంగా జులై 30న వయనాడ్‌లో భారీగా మట్టిపెళ్లలు, కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 200 మందికిపైగా మృతి చెందారు. మరో 78 మంది ఆచూకీ గల్లంతైంది. వందల మంది తీవ్రంగా గాయపడ్డారు.

# ఉక్రెయిన్ కేబినెట్ పునర్వ్యవస్థీకరణ

## పలువురు మంత్రులు రాజీనామా



**కీవ్, సెప్టెంబరు 4:** రష్యాతో యుద్ధం కీలక దశలో ఉన్న సమయంలో ఉక్రెయిన్‌లో రాజకీయంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా కీలక శాఖలు నిర్వహిస్తున్న మంత్రులు రాజీనామా చేస్తున్నారు. తాజాగా విదేశాంగ శాఖ మంత్రి దిమిత్రి కులేబా రాజీనామా చేసినట్లు పార్లమెంట్ స్పీకర్ వెల్లడించారు. మంత్రివర్గ పునర్వ్యస్థీకరణలో భాగంగా కులేబాతో పాటు పలువురు మంత్రులు ఇప్పటికే రాజీనామాలు సమర్పించారు. వారిలో ఉక్రెయిన్ ఉప ప్రధాని ఓల్హా స్టెఫానిష్యాన్, వ్యూహాత్మక పరిశ్రమల శాఖ మంత్రి ఒలెక్సాండర్ కామిషిన్ ఉన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేసేదిశగా మార్పులు జరుగుతాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. రానున్నకాలం ఉక్రెయిన్‌కు అత్యంత కీలకం. ఆశించిన ఫలితాలు రావాలంటే కొన్ని విభాగాలను బలోపేతం చేయాల్సి ఉంటుంది అని తెలిపారు. ఉక్రెయిన్ అధికార పార్టీ హెడ్ డేవిడ్ అరాకామియా మాట్లాడుతూ ముందుగా చెప్పినట్లుగా ఈ వారంలో మంత్రివర్గం పునర్వ్యస్థీకరణ జరుగుతుంది. అలాగే క్యాబినెట్‌మంత్రులకు సంబంధించి 50 శాతానికి పైగా సిబ్బంది కూడా మారనున్నారు. తొలగింపులు, అపాయింట్‌మెంట్లు జరగనున్నాయి అని తెలిపారు. మరోవైపు2022 నుంచి కొనసాగుతున్న ఉక్రెయిన్, రష్యా యుద్ధంతో ఇటీవల మరోసారి దాడులు తీవ్రమయ్యాయి. ఉక్రెయిన్ దళాలు రష్యాలోకి ప్రవేశించి పలు ప్రాంతాలను స్వాధీనం చేసుకున్నాయి. ఇరుపక్షాల మధ్య డ్రోన్ల దాడులు చేసుకుంటున్నాయి. పోల్టావా నగరంపై బాలిస్టిక్ క్షిపణులతో రష్యా జరిపిన దాడిలో 51 మంది మరణించారు.

# వరదలు కట్టడిచేయలేదని 30 మందికి మరణశిక్ష వేసిన కిమ్

**ప్యాంగ్యాంగ్, సెప్టెంబరు 4:** ఉత్తర కొరియా అధినేత కిమ్‌జోంగ్ నియంతృత్వం రోజురోజుకూ పరాకాష్టకు చేరుతోంది. కఠినమైన ఆంక్షలతోపాటు చిన్నచిన్న తప్పులకే ఘోరమైన శిక్షలు విదిస్తూ ఉంటారు. ఆదేశం భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే విపత్తునిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని అధికారులపై కఠిన చర్యలకు సిద్ధం అయ్యారు. సుమారు 30 మంది ప్రభుత్వ అధికారులకు మరణశిక్ష అమలుచేయాలని కిమ్ ఆదేశించినట్లు దక్షిణకొరియా వార్తాసంస్థలు ప్రకటించాయి. అవినీతి, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న కారణంతో 20-30ప్రభుత్వ అధికారులకు గతనెల మరణశిక్ష విధించినట్లు దక్షిణకొరియా మీడియావెల్లడించింది. ఆ తర్వాత కొద్దిరోజులకే వీరికి మరణశిక్షను అమలుచేసిందని ఆ వార్తా కథనంలో ప్రచురించారు. అయితే శిక్ష అమలుపై ఎలాంటి అధికారిక స్పష్టతలేదు. ఆ అధికారులు ఎవరన్న వివరాలుకూడా బయటకు రాలేదు. చాంగాంగ్‌ప్రావిన్స్ ప్రొవిన్షియల్‌పార్టీ కమిటీ కార్యదర్శి కాంగ్ బాంగ్ హూన్‌కూడా శిక్షపడినవారిలో ఉన్నట్లు తెలుస్తోంది. విపత్తు సమయంలో అధ్యక్షుడు కిమ్ ఒక అత్యవసర సమావేశం ఏర్పాటుచేసారు. అందులో హూన్‌ను విధులనుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీచేసారు. దీనితో ఆయనకు శిక్షపడి ఉండవచ్చని ఆ వార్తకథనంలో ప్రస్తావించారు. జులై ఆగస్టు మధ్య ఉత్తరకొరియాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురిసాయి. దీనితో వరదలు, బురద చరియలు సంభవించి అనేక ఊర్లు కొట్టుకుపోయాయి. ఈ విపత్తులో దాదాపు నాలుగువేలమంది ప్రాణాలు కోల్పోగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వరదల సమయంలో స్వయంగా కిమ్ రంగంలోకి దిగి విపత్తు ప్రదేశాలను పర్యటించారు. మోకాలిలోతు నీటిలో కిమ్ కారుడ్రైవ్‌చేసుకుంటూ వెళ్లడం బోటులో వెళ్లిసహాయకచర్యలను పర్యవేక్షించిన దృశ్యాలు అప్పట్లో వైరల్ అయ్యాయి. 2019లో అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తో కిమ్ జరిపినచర్చలను సరిగా సమన్వయం చేయనందుకు గాను ఉత్తరకొరియా అణురాయ బారి కిమ్ హోక్‌చోల్‌కు మరణదండన అమలుచేసారు.

# బ్రూనే భారత్ మధ్య నేరుగా విమానసర్వీసులు

## ద్వైపాక్షిక భేటీలో ఇరుదేశాల ఒప్పందం

**బందర్‌శేరిబేగవాన్(బ్రూనే), సెప్టెంబరు 4:** బ్రూనే దేశ పర్యటన సందర్భంగా సుల్తాన్ హాజీ హసనల్ బోల్కియాతో భారత ప్రధాని నరేంద్రమోడీ ద్వైపాక్షిక భేటీ అయ్యారు.రక్షణ, వాణిజ్యం ప్రాంతీయ సహకారం వంటి ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు సుదీర్ఘ చర్చలుజరిపారు. ఈ సందర్భంగా ప్రధానిమోడీ కీలకప్రకటనచేస్తూ రెండుదేశాలమధ్య నేరుగా విమాన సర్వీసులు ప్రారంభిస్తామని ప్రకటించారు. బుధవారం ఉదయం సుల్తాన్ అధికారిక నివాసం ఇస్తానా నురుల్ ఇమాన్‌కు చేరుకు్న ప్రధాని మోడీకి బోల్కియా ఆయన కుటుంబసభునయులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఇరువురునేతలు ద్వైపాక్షిక చర్చలుజరిపారు. అనంతరం ప్రధానిమోడీ మాట్లాడుతూ భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, ఇండోపసిఫిక్ విజన్‌లో బ్రూనై మాకు ముఖ్యభాగస్వామి. ఇరుదేశాల సంస్కృతి సాంప్రదాయాలు ప్రజల భావోద్వేగాలను పరస్పరం గౌరవించుకుంటాం. ఈ పర్యటనతో రెండుదేశాలమధ్య వ్యూహాత్మక ద్వైపాక్షిక భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని విశ్వసిస్తున్నట్లు మోడీ తెలిపారు. భేటీలో ఇరుదేశాలమధ్య పలు ఒప్పందాలు జరిగాయి. రెండుదేశాలమధ్య తర్వరలోనే నేరుగా విమానసర్వీసులు ప్రారంభానికి అంగీకారం కుదిరిందని, ఈ ఏడాది చివరినాటికి చెన్నైనుంచి బ్రూనై రాజధానికి విమాన సర్వీసులను ప్రారంభించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం బ్రూనైకు భారత ప్రధాని వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇరుదేశాలమధ్య ద్వైపాక్షిక బంధానికి 40 ఏళ్లు అయిన సందర్భంగా మోడీ ఈపర్యటన చేసారు. పర్యటనలో భాగంగా ఇక్కడి ప్రవాసభారతీయులతోప్రధాని ముచ్చటించారు.

# బోకోహారాం ఉగ్రవాదుల ఘాతుకం

## బైకులపై వచ్చి జరిపిన కాల్పుల్లో 100 మంది మృతి

అబూజా(నైజీరియా), సెప్టెంబరు 4: ఉగ్రవాద దాడులతో నిరంతరం ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఆఫ్రికా దేశం నైజీరియాలో మరో ఘోరం చోటుచేసుకుంది. ఈశాన్య రాష్ట్రంయోబేలో బోకోహరామ్ మిలిటెంట్లు గ్రామాలపై విరుచుకుపడ్డారు. కనిపించినవారిని కనిపించినట్లుగా కాల్చి చొపారు. ఈ కిరాతక దాడుల్లో 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. యోబేలోని తర్మువా కౌన్సిల్ ప్రాంతంలో సుమారు 50 మంది మిలి టెంట్లు మోటారుసైకిళ్లపై వచ్చి ఈ దాడులు చేసారు. మార్కెట్లు, ప్రార్థనా స్థలాలు, ఇళ్లల్లోకి చొరబడి కాల్పులుజరిపారు. భవనాలను నిప్పు పెట్టి భీభత్సం సృష్టించి అనేకమందిని పొట్టనబెట్టుకున్నారు. ఈ ఘటనలకు బోకోహరామ్ ఇస్లామిక్ సంస్థే కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారిం చారు. ఈ దాడుల్లో ఇప్పటివరకూ 102 మృతదేహాలను పోలీసులు గుర్తించారు. ఇంకా చాలామంది ఆచూకీ తెలియరాలేదని మృతుల సంఖ్య మరింతపెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేసారు. బోకోహారాం కార్యకలాపాలపై ఈ ప్రాంత వాసులు నిఘా వర్గాలకు సమాచారం ఇచ్చారని అందుకు ప్రతీకారంగానే వారు ఈ దాడులకు తెగబడ్డారని స్థానికులు చెపుతున్నారు. గ్రామస్థులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఇటీవల భద్రతా దళాలు ఆపరేషన్ చేపట్టి అనేకమంది బోకోహారాంసభ్యులను మట్టుబెట్టినట్లు తెలుస్తోంది. 2009లో నైజీరియా ప్రభుత్వంపై తిరుగుబాటుకు దిగిన బోకోహారాం మిలిటెంట్లు తరచూ దాడులకుపాల్పడుతున్నారు. ఈ ఏడాది వీరుజరిపిన దాడుల్లో ఇప్ప టికి కనీసం 1500 మంది ప్రాణాలు కోల్పోయి నట్లు ప్రభుత్వ గణాంకాలుచెపుతున్నాయి. భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య ఘర్షణల్లో మొత్తంగా 35వేలమంది ప్రాణాలుకోల్పోయారు. కనీసం 20లక్షలమందికిపైగా వలసలు పోయారు.

# నటుడు దర్శన్‌పై 200 ఆధారాలతో చార్జిషీట్

**బెంగళూరు, సెప్టెంబరు 4:** తన మిత్రురాలిని వేధిస్తున్నాడంటూ రేణుకాస్వామి అనే అభిమానిని చిత్రహింసలకు గురిచేసి హత్యచేసిన కేసులో కన్నడ నటుడు దర్శన్ తూగుదీపపై నేడు చార్జిషీట్ దాఖలైంది. ఇప్పటికే ఈ కేసులో అతడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో పోలీసులు దాదాపు 200కు పైగా ఆధారాలను దర్శన్‌కు వ్యతిరేకంగా సేకరించారు. దర్శన్, ఇతర నిందితుల నుంచి స్వాధీనం చేసుకొన్న రక్తపు మరకలున్న దుస్తుల ఫోరెన్సిక్ నివేదికలు కూడా వారి వద్ద ఉన్నాయి. నేరంజరిగిన ప్రదేశం ఫొటోగ్రాఫ్‌లు, దర్శన్ సిసిటివి దృశ్యాలు, అతడి స్నేహితురాలు పవిత్రగౌడ వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న రక్తపు మరకల చెప్పులు వారి వద్ద ఉన్నాయి. వీటితోనే ఆమె బాధితుడిని కొట్టినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. రేణుకాస్వామిని నిందితులు అత్యంత పాశవికంగా కొట్టినట్లు తేలింది. అతడికి కరెంట్‌షాక్ కూడా పెట్టినట్లు పోస్టుమార్టం నివేదికపేర్కొంది. శరీరంపై కాల్చిన ఆనవాళ్లు, చెవి భాగం మిస్‌కావడం, అతడి మర్మాంగాలపై గాయాలు వంటివి హత్య తీవ్రతను తెలియచేస్తు న్నాయి. ఈ కేసులో దర్శన్, పవిత్రగౌడసహా 15 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

పరప్పన అగ్రహార కేంద్ర కారాగారంలో విచారణ ఖైదీగా ఉన్న దర్శన్‌ను బెంగళూరు న్యాయస్థానం ఆదేశాల మేరకు ఇటీవలె బళ్లారి జైలుకు తరలించారు. కారాగారం బ్యారక్ నుంచి అతడు బయటకు వచ్చి స్నేహి తులతో కూర్చొని కాఫీ, సిగరెట్ తాగుతున్న చిత్రం ఒకటి బయటకు వచ్చింది. ఇది తీవ్ర చర్చకుదారి తీసింది. రౌడ షీటర్ వేలు ఆ చిత్రాన్ని రహస్యంగా సెల్ ఫోన్‌లో బంధించి బయట ఉన్న తన భార్యకు పంపించినట్లు తెలుస్తోంది.

# తోడేళ్ల కోసం తొమ్మిది మంది షూటర్లు!

## రంగంలోకి దింపిన యుపి సర్కార్

**లక్నో, సెప్టెంబరు 4:** ఉత్తరప్రదేశ్‌లోని బహరాయిచ్ జిల్లాలో తోడేళ్ల దాడులు కలవరపెడుతూనే ఉన్నాయి. ఈ దాడుల్లో ఇప్పటికే తొమ్మిది మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోగా అనేక మంది గాయాలపాలయ్యారు. చర్యలు చేపట్టిన ప్రభుత్వం తోడేళ్లు కనిపిస్తే కాల్చివేయాలని ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలోనే తొమ్మిది మంది షూటర్లు రంగంలోకి దిగారు. మనిషి రక్తం మరిగిన ఆ తోడేళ్ల కోసం వేట కొనసాగిస్తున్నారు. పౌరులపై వరుస దాడులకు పాల్పడుతోన్న తోడేళ్ల కోసం యుపి ప్రభుత్వం ఆపరేషన్ భేడియా చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మూడు బృందాలుగా విడిపోయిన అధికారులు గాలింపు ముమ్మరం చేశారు. మొత్తం తొమ్మిది మంది షూటర్లు ఉన్నారని అడవిలో అవి కనిపించగానే పరిస్థితులను బట్టి బంధించడమో లేదంటే కాల్చివేసేందుకు ఆదేశాలిచ్చామని అధికారులు పేర్కొన్నారు. జిల్లాలో ఈ యేడాది మార్చి నుంచి తోడేళ్ల గుంపు స్థానికపౌరులపై దాడులు చేస్తున్నట్లు అటవీశాఖ అధికారులుగుర్తించారు. మొత్తం ఆరు తోడేళ్లు సంచరిస్తున్నట్లు గుర్తించగా వాటిలో నాలుగింటిని బంధించారు. మరో రెండింటి కోసం ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ చిక్కడం లేదు.



## కూనవరంలో మొదటి ప్రమాద హెచ్చరిక

**దాటిన గోదావరి వరద ఉధృతి -కొండ్రాజుపేట కాజ్‌వేపై 20 అడుగుల మేర వరదనీరు -గిరిజన గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు**

కూనవరం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

మళ్ళీ గోదావరి, శబరి నదులు మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ఉదృతంగా పొంగి ప్రవహిస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎన్నడూ లేని విధంగా పడ్డ భారీ వర్షాలు కారణం గానూ, గోదావరి నదికి ఎగువనున్న ప్రాజెక్టులు నిండుకుండలా ఉండటంతో గేట్లు ఎత్తివేయడంతో గోదావరి వరద తీవ్రత ఉదృతంగా పెరుగుతుందది. ఎగువ ప్రాంతమైన భద్రాచలంలో గోదావరి నీటిమట్టం బుధవారం సాయంత్రానికి మొదటి ప్రమాద హెచ్చరిక 43 అడుగులు దాటి 44 అడుగుల వద్ద ప్రవహిస్తుంది. అల్లూరి జిల్లా కూనవరంలో గోదావరి నీటిమట్టం మొదటి ప్రమాద హెచ్చరిక దాటి రెండవ ప్రమాద హెచ్చరిక చేరువులో ప్రవహిస్తుంది. వరద కారణం మండలంలోని కొండ్రాజుపేట కాజ్‌వేపై సుమారు 20 అడుగుల మేర వరదనీరు చేరడంతో గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గత నెలలో సంభవించిన వరదల కారణంగా తీవ్ర నష్టాలను, కష్టాలను ఎదుర్కొన్న ప్రజలు మళ్ళీ రెండవసారి గోదావరి వరద పెరగడంతో భీతిల్లుతున్నారు. క్రమక్రమంగా గోదావరి వరద పెరగడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల త్యాగాలను గుర్తించి మెరుగైన ప్యాకేజీతో పునరావాసం కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నారు. ఇదిలా ఉండగా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు.

## సోషల్ మీడియాలో టాప్-2గా నిలిచిన రసూల్ దంపతులకు సన్మానం

కూనవరం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త



సోషల్ మీడియా ద్వారా తెలుగుదేశం పార్టీ విధి విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసి టాప్-2గా నిలిచిన కూనవరం మండల పోలిపాక గ్రామానికి చెందిన షేక్ రసూల్ దంపతులను మండల టిడిపి ఆధ్వర్యంలో బుధ వారం ఘనంగా సన్మానించారు.మండల పార్టీ కార్యాలయంలో జరిగిన రసూల్ దంపతుల సన్మాన కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు బరపాటి ప్రకాశ్‌రావు, అధికార ప్రతినిధి యడవల్లి భాస్కర్, ప్రధానకార్యదర్శి పొడియం అప్పారావు, గడేసుల ప్రేమ్ చంద్, జనసేన అధ్యక్షులు దాసరి నరేంద్ర, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నోముల రామారావు, టిడిపి నాయకులు రచ్చ రాము. ఉమ, శ్రీను, రాంబాబు, రాజారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన హేమ ఎబోడ్స్ అధినేత బొచ్చ సురేష్

విశాఖపట్నం, సెప్టెంబర్4 ప్రభాతవార్త



బీజేపీ సభ్యత్వనమోదు కార్యక్రమం ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆధ్వర్యంలో బుధ వారం బీచ్‌రోడ్డులో గల బీజేపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి బొచ్చ సురేష్‌కు పార్టీ కండువా కప్పి పార్టీకలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు వ్యాపార రంగంలో కొనసాగుతున్నతాను రాజకీయాల్లోకి రావాలన్న సంకల్పంతో జాతీయ పార్టీ బీజేపీలోకి వెళ్ళాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సమక్షంలో విశాఖ ఉత్తర నియోజవర్గం శాసన సభ్యులు విష్ణుకుమార్ రాజు ఆశీస్సులతో బీజేపీలో చేరానని చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. థర్డ్ ఇయర్ బ్యాచిలర్స్ ఆఫ్ బిజి.ఎస్ అడ్మినిస్ట్రేషన్ చదువుతున్న తన కుమారుడు బొచ్చ వేదవ్యాస్‌తో పాటు 1500లమందికార్యకర్తలను ఆయన బీజేపీ సభ్యుత్వం చేయించారు. పార్టీలో అందరినీ కలుపుకొని పార్టీ అభ్యున్నతికి కోసం తాను పూర్తిగా కృషి చేస్తానని ఆయన చెప్పారు.



## ప్రతీ ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలి

**ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వి.మీనాక్షి**

విశాఖపట్నం, సెప్టెంబర్4 ప్రభాతవార్త

జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలలో భాగంగా బుధవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూరిటెండెంట్ డాక్టర్ వి.మీనాక్షి ఆధ్వర్యంలో బుధవారం నేత్రదానంపై అవగాహనకార్యక్రమం నిర్వహించారు. రోగులకు వారి బంధువులకి నిర్వహించారు. హెడ్ ఆఫ్‌ది డిపార్ట్మెంట్ ఆఫ్ ఆప్తాలజీ డాక్టర్ ప్రభాకర శాస్త్రి మాట్లాడుతూ నల్లగుడ్డ అంధత్వం బారిన పడి అనేక మంది చూపు కోల్పోతున్నారని ప్రతి ఒక్కరూ నేత్ర దానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ డాక్టర్ జ్యోతిర్మయి మాట్లా డుతూ ప్రజల్లో నేత్ర దానం పట్ల అనేక అపోహలు ఉన్నాయని అవి అన్ని నివృత్తి చేసేలా జిల్లా అంధత్వ నివారణ సంస్థ అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు.అని ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని చెప్పారు. హెడ్ నర్స్ రాజేశ్వరి పీఎం ఓఓలు ఉమ శ్రీనివాస్,సురేష్, కౌన్సిలర్లు పూర్ణిమ, సుజాత, పోస్టు గ్రాడ్యూయేట్‌వైద్యులు, సిబ్బంది ట్రీట్మెంట్ కోసం వచ్చిన రోగులు పాల్గొన్నారు.

## రైళ్ళు రద్దు ... దారి మళ్లింపు

జ్ఞానాపురం, సెప్టెంబరు 4, ప్రభాతవార్త

వరద ముంపు కారణంగా దక్షిణమధ్య, ఈస్ట్‌కోస్ట్ రైల్వేలు పలు రైళ్లను రద్దు చేయడం, రూటు మార్పు, సమయాలలో మార్పులు చేసి నడుపుతున్నారు. వాటిలో సికింద్రాబాద్ -విశాఖ (12740) గరీబ్‌రథ్ సికింద్రాబాద్ నుంచి బయలుదేరాల్సిన ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 4వ తేదీన రద్దయింది. విశాఖ-సికింద్రాబాద్ (12739) గరీబ్‌రథ్ విశాఖ నుంచి ఈ నెల 4వ తేదీన రద్దయింది. ఎంజీఆర్ చెన్నై సెంట్రల్- హౌరా (12840) మైలు ఎక్స్‌ప్రెస్ రైలు చెన్నై నుంచి ఈ నెల 4వ తేదీన రద్దు చేశారు తిరువనంతపురం-షాలిమార్ ( 22642) షాలిమార్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 5వ తేదీన తిరువనంతపురం నుంచి రద్దు చేయబడింది.

**రూటు మార్చి నడుస్తున్న రైళ్ల వివరాలిలా ఉన్నాయి.**

హైదరాబాద్ -విశాఖ (12728) గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు హైదరాబాద్ నుంచి ఈ నెల 4వ తేదీన బయలుదేరి పగిడిపల్లి, నల్గొండ, గుంటూరు మీదుగా నడుపుతున్నారు. ఈ రైలు గంటన్నర ఆలస్యంగా ప్రారంభం అవుతుందని రైల్వే అధికారులు తెలిపారు. మహబూబ్‌నగర్-విశాఖ (12862) సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ మహబూబాబాద్ నుంచి ఈ నెల 4వ తేదీన బయలుదేరాల్సిన రైలు పగిడిపల్లి, నల్గొండ, గుంటూరు మీదుగా నడుపుతున్నారు. లోకమాన్య తిలక్-విశాఖ(18520) లోకమాన్యతిలక్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 4వ తేదీన లోకమాన్య తిలక్ టెర్మినల్ నుంచి బయలుదేరిన పగిడిపల్లి, నల్గొండ, గుంటూరు మీదుగా నడుపుతున్నారు.

**స్పెషల్ రైళ్ళ పొడిగింపు**

కొచువెల్లి - షాలిమార్ (06081) రైలు ఈ ఏడాది నవంబరు 29వ తేదీ వరకు యథావిధిగా నడిచేందుకు రైల్వేశాఖ అనుమతించినట్లు వాల్తేరు డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె. సందీప్ తెలిపారు. ఈ రైలు దువ్వాడ స్టేషన్కు రాత్రి 11.50 గంటలకు చేరుకుంటున్నారు. అలాగే తిరుగు ప్రయాణంలో షాలిమార్-కొచివెల్లి (06082) రైలు ఈనెల 23వ తేదీ నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు నడుస్తున్నారు. ఈ రైలు దువ్వాడకు తెల్లవారుజామున 05.18 గంటలకు చేరుకుంటున్నారు. కోయంబత్తూరు-బరౌని స్పెషల్ రైలు (06059) సెప్టెంబర్ 10వ తేదీ నుంచి నవంబర్ 26వ తేదీ వరకు నడుస్తున్నారు. ఈ రైలు దువ్వాడ బయలుదేరిన మరునాడు ఉదయం 10.48 గంటలకు దువ్వాడ చేరుతుందన్నారు.కోయంబత్తూర్- ధనిబాద్ ( 06063) ఈరైలు13వ తేదీ నుంచి నవంబరు 29వ తేదీ వరకు నడుస్తుందన్నారు. ఈ రైలు బయలుదేరిన రోజు మరునాడు ఉదయం 10.48 గంటలకు దువ్వాడ చేరుకుంటున్నారు. ఈరైలు తిరుగు ప్రయాణంలో ధనిబాద్-కోయంబత్తూర్ (06064) ఈరైలె 16వ తేదీ నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు నడుస్తున్నారు.

**స్పెషల్ రైళ్ళు..**

సంత్రాగాఛి-సికింద్రాబాద్ (08845) స్పెషల్ రైలు ఈ నెల 4వ తేదీ నుంచి నవంబరు 15వ తేదీ వరకు నడుస్తుందన్నారు. ఈ రైలు బయలుదేరిన మరునాటి రోజు తెల్లవారు జామున 03.55 గంటలకు దువ్వాడ చేరుకుంటుందన్నారు.ఈ రైలు తిరుగు ప్రయాణంలో (08846) సికింద్రాబాద్ నుంచి అక్టోబరు 5వ తేదీనుంచి నవంబరు 16వ తేదీ వరకు ప్రయాణికులకు సేవలు అందించనుంది. ఈ రైలు బయలుదేరిన మరునాడు దయం 07.40 గంటలకు దువ్వాడ చేరుతుందన్నారు.




అనకాపల్లి పేరుతో చిత్ర షూటింగ్ బుధవారం ప్రారంభమైంది. ధమాక చిత్ర దర్శకుడు నక్కిన త్రినాథరావు దర్శకత్వంలో విక్కీ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ అనకాపల్లిలోనే ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, టీడీపీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ల సురేంద్ర ప్రారంభించారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)

## ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ వెయ్యివ శాఖ ప్రారంభం

విశాఖపట్నం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

భారతదేశపు బ్యాంకేతర ఆర్థిక రంగంలో ప్రముఖ సంస్థ ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ కంపెనీ లిమిటెడ్ వాసి నవీ ముంబైలో తమ వెయ్యవ శాఖ ప్రారంభిస్తున్నట్లు తెలిపింది ల్యాండ్‌మార్క్ వంటి ఈ సంఘటనలవలన దేశంలో తమ ప్రాబల్యాన్ని విస్తరించడం ప్రాప్యత తక్కువగా ఉన్న మార్కెట్లకు కూడా ఆర్థిక సేవలను అందించాల్సి వృద్ధినిచ్చినట్లు గుర్తుగా ఒక ప్రత్యేక కవరేని మై స్టాంప్‌ని విడుదల చేయడానికి ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ ఇండియా పోస్ట్‌తో చేతులు కలిపింది. ఉత్సవ సమయంలో ముంబైలోని జపాన్ కాన్సుల్ జనరల్ నుంచి కాన్సుల్ జనరల్ యాగి కోజి మహారాష్ట్ర సర్కిల్ తపాలా సేవల నిర్దేశకులు అభిజీత్ బన్సోడేలతో పాటు ఎస్ఎంఎఫ్‌జి ఇండియా క్రెడిట్ ఎమ్‌డి శాంతను మిత్రా పాల్గొన్నారు. గడిచిన క్రెడిట్ దాదాపు 300శాఖలను ప్రారంభించిందనీ వీటిలో గణనీయంగా 95శాతం శాఖలు రెండో శ్రేణి పట్టణాలు ఆర్ధగ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు అయ్యాయన్నారు.



## అపోలోలో వ్యాక్సినేషన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం

ఆరిలోవ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

అపోలో ఆసుపత్రిలో అడల్ట్ కోసం ప్రత్యేకంగా వ్యాక్సినేషన్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సెంటర్‌ను అపోలో సీవోవో రామచంద్ర సమక్షంలో ఫైజర్ వ్యాక్సిన్ డైరెక్టర్ మెడికల్ అఫైర్ డా.సంతోష్ టౌర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వయోజనుల కోసం ఈ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. న్యూమోకాకల్ వ్యాధి, ఇన్‌ఫ్లూయంజ, హ్యూమ్ ప్యాపిల్లోమా వైరస్, హెపటైటిస్ ఎ,బి తదితర వ్యాధులు రాకుండా ఇక్కడ వేక్సిన్ అందుబాటులో ఉంటుందన్నారు. ఇవి ప్రాణాంతకమైన వ్యాధులని తెలిపారు. వీటి నుంచి రక్షించుకోవడానికి ఈ వ్యాక్సిన్‌లు వేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీర్ఘకాలిక ఊపరితిత్తుల వ్యాధి, డయాబెటిస్, క్రానిక్ మార్ద్, క్రానిక్ కిడ్నీ వ్యాధి, కేన్సర్ తదితర వ్యాధులతో బాధపడేవారికి ఆయా వేక్సిన్లు తప్పనిసరన్నారు.

## గణేష్ చవితి సందర్భంగా అమేజాన్ ఇండియాలో ప్రత్యేక స్టోర్

ఆరిలోవ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

గణేష్ చతుర్ధి స్టోర్ ప్రారంభోత్సవంతో పండుగల సందర్భంగా అమేజాన్ ఇండియాలో విస్తృత శ్రేణి ఉత్పత్తులు డీల్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. భారతదేశవ్యాప్తంగా గణేష్ చతుర్థి స్టోర్స్ సంప్రదాయబద్ధమైన వస్తువుల నుండి ఆధునిక గాడ్జెట్స్ వరకు అన్ని పండగల అవసరాలకు సేవలు అందిస్తుందన్నారు. ఈ నెల 7 వరకు లైవ్‌లో ఉంటుందని, అమెజాన్ డాట్ ఇన్‌లో గణేష్ చతుర్ధి స్టోర్ సూక్ష్మంగా రూపొందించబడిన గణేషుని విగ్రహాలు పూజా అవసరాలు, సంప్రదాయబద్ధమైన మిఠాయిలు, పండుగల దుస్తులు, హెూమ్ డెకార్, సరికొత్త ఎలక్ట్రానిక్స్ వరకు విస్తృతమైన ఉత్పత్తి శ్రేణిని కలిగి ఉందన్నారు. కస్టమర్లు అన్ని శ్రేణులలో ఉత్తేజభరితమైన ఆఫర్లు పొందగలరని, స్టోర్స్ కస్టమైజబుల్ ఈ-గిఫ్ట్ కార్డ్స్ అందిస్తోందన్నారు. అమేజాన్ ప్రైమ్ సభ్యులు ప్రత్యేకమైన డీల్స్ అత్యంత-వేగవంతమైన డెలివరీ ఆప్షన్ సహా అదనపు ప్రోత్సాహకాలు ఉన్నాయని, 17 ఎంపిక చేయబడిన అమేజాన్ బ్రాండ్‌తో అందుబాటులో ఉన్నాయన్నారు.

## వరద సహాయ చర్యల్లో అవిశ్రాంతంగా పాల్గొంటున్న టీడీపీ శ్రేణులు







విశాఖపట్నం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

విజయవాడలో నెలకొన్న విపత్కర పరిస్థితి నుంచి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి సేవలదించేందుకు 1800మందికి పైగా టీడీపీ పార్టీ కార్యకర్తలు నేతలు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ కార్యరక్తలకు విజయవాడలోని వేర్వేరు చోట్ల సహాయ కార్యక్రమాలను అప్పగించామని చంద్రబాబు నింతరం ఇస్తున్న ఆదేశాలకు అనుగుణంగా ఈ కార్యకర్త_లనుపార్టీ శ్రేణులను బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని వివరించారు.విజయవాడ సెంట్రల్ విజయవాడ ఈస్ట్, వెస్ట్ మైలవరం గన్నవరం నియోజకవర్గాల్లో వివిధ సహాయ కార్యక్రమాలను అప్పగించామని చెప్పారు. 36వ వార్డులు మండలాల్లో 1761మంది కార్యకర్తలు ఎమ్మెల్యేలు మంత్రులు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని చెప్పారు. 9మాప్డ్ వలంటీర్ల బృందాలు 409మంది కార్యకర్తలతో పనిచేస్తున్నాయన్నారు. ఈ బృందాలు చాలా కష్టతరమైన వారిని గుర్తించి మరీ వారికి ప్రభుత్వ సహాయం అందేటట్టుగా సేవలు చేస్తున్నారని చెప్పారు. మూడో రోజు కొనసాగుతున్న విషయాన్ని పల్లా శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికే చాలా ప్రాంతాలు విద్యుత్ పునరుద్దరణకు నోచుకోలేని పరిస్థితులను గమనించాక విద్యుత్ సరఫరాలకు చర్యలు చేపడుతున్నారని చెప్పారు. ఇప్పటికే చాలామందికి మూడు పూటలా భోజనం ఇతర ఆహార పదార్థాలను అందిస్తున్నారని చెప్పారు. దాదాపు 150మందికిపైగా గర్భిణీలను ప్రత్యేకించి ఆసుపత్రికి తరలించి వారికి వైద్య సాయం అందుబాటులో ఉండేటట్లుగా చూస్తున్నామని చెప్పారు. క్షత్రస్థాయిలో ఈ విధులు నిర్వర్తిస్తున్న కార్యకర్తలను టీడీపీ పార్టీ ప్రత్యేకంగా గుర్తుంచుకొని అదినాయకత్వానికి వారి చోరవను తెలియజేస్తుందని శ్రీనివస్ వారికి ప్రత్యేకంగా గుర్తు చేశారు.

## ప్రతీ ఆరేళ్లకొకసారి సభ్యత్వ నమోదు..

విశాఖపట్నం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

విశాఖలో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం బుధవారం ప్రారంభించారు ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారతీయజనతాపార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఆరేళ్లకు ఒకసారి సభ్యత నమోదు ప్రక్రియను చేస్తామని వివరించారు. ఈ నేపధ్యంలో మూడు దశల్లో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం చేస్తున్నాం అని అక్టోబర్ నెల అక్కడితో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగిస్తుందని తెలిపారు. దేశంలో అవినీతి రహిత పాలన బిజెపీ మాత్రమే అందిస్తోందని అన్నారు. బూత్‌లెవెల్ ఉండే కార్యకర్తలకు సైతం న్యాయం చేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని, విశాఖ రైల్వే జోన్‌కు గత వైసీపీ ప్రభుత్వం అసలు భూమి ఇవ్వలేదు అందువల్లే రైల్వే జోన్ ఆలస్యం అయ్యిందని అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు బిజెపి ప్రభుత్వం కట్టుబడి ఉంది, స్టీల్‌ప్లాంట్ పరీక్షింయబడే మార్గాలను సైతం ఎప్పటికప్పుడు వివరిస్తూనే ఉన్నాము అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రంలోని బిజెపి పార్టీ సహకారాలు అందిస్తోందని పేర్కొన్నారు. విజయవాడ వరదలు దరదృష్టకరం విజయవాడ వరదల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, శ్రేణులు చురుగ్గా పాల్గొంటున్నారు. వరద బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు.

## భీమిలి పట్టణ ఆరోగ్య కేంద్రమును సందర్శించిన జిల్లా ఆరోగ్యశాఖాధికారి



మధురవాడ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి విశాఖ భీమునిపట్టణం ఆరోగ్యకేంద్రమును డా.పి.జగదీశ్వరరావు సందర్శించారు. అక్కడ అందుతున్న వైద్య ఆరోగ్య సేవలను అక్కడ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు వ్యాధి నిరోధక టీకాలు ఫార్మసీ డ్రగ్స్ ఎక్స్పైర్ తేదీలు పరిశీలించి తగు సూచనలు చేశారు. కీటకజనిత వ్యాధుల నుంచి జాగ్రత్త గా ఉండాలని దోమల లార్వా పెరగకుండా నీటి కుంటలు లేకుంబా చూసుకోవాలని మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులనుంచి జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేశారు. డా.బి.ఉమావతి, శశిభూషణ్ డిపిఓ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు నాగభూషణం ఎంపిహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతియుతంగా గణేష్ ఉత్సవాల నిర్వహణకు కమిటీ సభ్యులు సహకరించాలి

**జిల్లా ఎస్పీ ఎం.దీపిక**



అనకాపల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

ఈనెల 7న జరగనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసుకొనే గణేష్ పందిళ్ళు మండపాలు ఏర్పాటుకు తప్పనిసరిగా సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఎం దీపిక సెప్టెంబర్ 4న ఒక ప్రకటనలో కోరారు. వినాయక ఉత్సవాలను శాంతియుతంగా ఎటువంటి అల్లర్లు ఘర్షణలకు తావులేకుండా నిర్వహించుకోవాలని పోలీసుశాఖకు ప్రజలందరూ సహకరించాలన్నారు. ఉత్సవాలు నిర్వహించబోయే ముందుగా కమిటీగా ఏర్పాడి అనుమతులు పొందాలన్నారు. ప్రతీ ఒక్కరూ మత సామరస్యాన్ని పాటించాలని ఇతర మతాల వారికి ఎటువంటి ఇబ్బందులు గురి చయకుండా కమిటీ సభ్యులు బాద్యత వహించాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో అశ్లీల నృత్యాలు రికార్డింగు డాన్సులు నిర్వహించరాదన్నారు. ఉత్సవాలను బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించి నట్లయితే సంబంధిత పంచాయితీ లేదా మున్సిపల్ అధికారుల నుంచి అనుమతులు పొందాలని తెలిపారు. ఉత్సవాలు నిర్వహించే ప్రాంతంలో కమిటీ సభ్యులు 24/7లో అందుబాటులో ఉండాలని సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల్లో రాత్రి సమయాల్లో దీపారాధన వలన ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా అన్ని ముందస్తు భద్రత చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జనం నిర్వహించే సమయంలో ప్రమాదకరమైన రంగులు జల్లు కోవడం, బాణసంచాను వినియోగించకుండా చర్యలు చేపట్టాలని కమిటీ సభ్యులకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు బలవంతంగా వసూళ్ళు కుపాల్పడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎం.దీపిక హెచ్చరించారు.

## అలరించిన 'మ్యూజిక్ స్క్వాడ్' సినీ గీతాలు

జగదాంబ, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త

పిఆర్‌ప్రజెంట్స్ మ్యూజిక్ స్క్వాడ్ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆహుతులను అలరించింది. ఈకార్యక్రమానికి అతిధులుగా విచ్చేసిన సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సన్‌మూర్తి, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నాతిరుమలరావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వహించిన సినీ సంగీత విభావరిలో సంస్థ సభ్యులు పలు సినీ గీతాలను ట్రాక్ పై మధురంగా ఆలపించారు. ఈ సందర్భంగా బొట్టా నాగేశ్వరంావు ప్రదర్శించిన టాకింగ్ డాల్ ప్రదర్శన ఆద్యంతం అందరిని ఆకట్టుకుంది.

## ఎస్‌టిపి విద్యావతికి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు

సింహాచలం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

ఎస్‌టిపి విద్యావతి 2001డిఎస్‌సి ద్వారా 2002 జనవరిలో ఎస్‌జిటిగా రావికమతం మండలంలో అప్పలంపాలెం గ్రామంలో ఉద్యోగంలో ప్రవేశించారు.దొండపూడి ప్రాథమిక పాఠశాలలో 2007వరకు పని చేసి ప్రభుత్వ బాలుర గృహంలో ఫారిన్ సర్వీస్‌పై వెళ్ళారు. అక్కడి వీధి బాలలు బాల నేరస్తులతో సన్నిహితంగా మెలిగి అనేక మంది బాలురను సక్రమ మార్గంలో నడిపించుటకు కృషి చేశారు. 2009లో చినగదిలిలో పాత అడివివరం స్కూల్‌లో చేరారు. స్నేహబల రిసోర్స్ పర్సన్‌గా అనేక మండలాలు పర్యటించి ఉపాధ్యా యులకు దిశా నిర్దశం చేశారు. అనేక ట్రైనింగ్స్‌కి ఆర్‌పిగా ఉన్నారు. 2017లో టి.అర్జపురం ట్రాన్స్ఫర్‌లో వచ్చారు. 2021లో నాడు నేడు పనులలో మండలంలోనే మొదటి ప్రాజెక్టు క్లోజ్ చేశారు. 2021లో మండల బెస్ట్ టీచర్ అవార్డు పొందారు

## నేషనల్ హైవే ఆథారిటీ అధికారులతో సమీక్ష నిర్వహణ : విశాఖ ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

విశాఖ ఎంపీ శ్రీభరత్ నేషనల్ హైవే ఆథారిటీ అధికారులతో సమీక్షా సమావేశంలో విశాఖపట్నం పరిధిలో జరుగుతున్న పలు కీలక ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. ముఖ్యంగా సబ్బవరం షీలానగర్ 6-లైన్ రోడ్డు పనుల గతి కాన్వెంట్ జంక్షన్ నుంచి పోర్టు వరకు జరుగుతున్న హైవే పనులపై చర్చలు జరిగాయి. ఈసందర్భంగా ఆనందపురం పూల మార్కెట్ వద్ద ఉన్న సర్వీస్ రోడ్డు సమస్యలను ఎంపీ శ్రీభరత్ ప్రస్తావించారు. ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాలపై ఎన్‌హెచ్ఏఐ అధికారులు దృష్టిని అందించారు వీలైనంత త్వరగా ఈ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు. హైవేలకు సంబందించి మరిన్ని ఇతర అం శాలపై కూడా చర్చ జరిగింది. భవిష్యత్తులో మరింత మెరుగైన రవాణా సదుపాయాలు అందించడంలో ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టుల ప్రాధాన్యతను ఎంపీ పేర్కొన్నారు. అందులో భాగంగా విశాఖ నగరంలోని అనేక ప్రాంతాల్లో రహదారి విస్తరణల పనులు వేగవంతం చేయాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు.టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు గండి బాబ్జి, ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రభాత్ రంజన్‌తో పాటు విశాఖ హైవే అధికారులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన కోర్బా - విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు...

**స్టేషన్‌లో దట్టమైన పొగలు.. ఆగిన రైలుతో తప్పిన ముప్పు.. అదే ప్రయాణంలో ఉంటే పెను ప్రమాదమే .. దర్యాప్తుకు ఆదేశించిన డిఆర్‌ఎం ... సిటీ పోలీస్ కూడా దర్యాప్తు.. సిబ్బంది లోపమా ? సాంకేతిక లోపమా ..దర్యాప్తులో తేలాల్సి ఉంది.. యదావిధిగా మిగిలిన రైళ్ళు ప్రయాణాలు..**

జ్ఞానాపురం , ఆగస్టు 4, ప్రభాతవార్త

విశాఖ రైల్వే స్టేషన్‌లో మంటలు.. అగ్నికి ఆహుతైన బోగీలు ... మంటలతో దట్టంగా పొగ వ్యాపించడంతో స్టేషన్‌లో ఏమీ జరుగుతుందో అర్థంకాని పరిస్థితి. స్టేషన్‌లో నిలిచిఉన్న రైల్లో ప్రమాదం జరగడంతో ఊపిరిపీల్చుకున్న అదికారులు.. ఇదే తిరుమల వెళ్ళే మార్గంలో అగ్ని ప్రమాదం ఏర్పడితే వందలాది మంది అగ్ని ఆహుతులయ్యేవారన్న భయం ప్రయాణికుల్లో వ్యక్తమవుతోంది. రైల్వే స్టేషన్ అదికారుల నిర్లక్ష్య వైఖరితోనే ఈ ప్రమాదం జరిగినట్టు ప్రయాణికులు చెబుతున్నారు. ఉదయం వచ్చిన రైలు తిరిగి తిరుమల వెళ్ళేందుకు మద్య రైల్వే సిబ్బంది ఈ రైలును ఎందుకు పరీక్షించలేదన్న వాదన తెరమీదకొస్తుంది. రైల్వే అదికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా ఉందని పలువురు చెబుతున్నారు. ఏది ఏమైనా రైల్వే అదికారులు దర్యాప్తు చేస్తుండగా, సిటీ పోలీస్ కూడా దీనిపై దర్యాప్తు జరుపుతుంది. వివరాలిలా ఉన్నాయి. ఆదివారం ఉదయం సుమారు 830 గంటలకు కోర్బా నుంచి విశాఖ వచ్చిన (18517) రైలు స్టేషన్‌లో పట్టాలపై నిలిచిఉంది. సుమారు 0940 గంటలకు మూడో శ్రేణి శీతలీకరణ బోగీలో (ఏసీ) మంటలను రాము అనే వ్యక్తి గుర్తించి సిఆర్‌పిఎఫ్ అదకారులకు సమాచారం అందించినట్టు తెలుస్తుంది. హుటాహుటిన రైల్వే అదికార యంత్రాంగమంతా స్టేషన్‌కు వచ్చేసరికి బి6, బి7, ఎం1 బోగీలు మంటల్లో కాలుతున్నాయి. అప్పటికే అగ్నికీలలు వెలువడటంతో రైల్వే అగ్నిమాపకదళంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఆగ్నిమాపక యంత్రాలు కూడా మంటలను అదుపులోకి తెచ్చేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేశాయి.



## విమానానికి బాంబు బెదిరింపు

**అర్ధరాత్రి తర్వాత ఢిల్లీకి బయలుదేరిని విమానం**

విశాఖపట్నం, సెప్టెంబర్4 ప్రభాతవార్త

విమానాశ్రయానికి చేరుకోవడానికి ఓ ప్రయాణికుడు బాంబుబెదిరింపు కాల్ చేసిన ఘటన కలకలం రేపింది. ఈ మేరకు విమానాశ్రయ వర్గాలు ఏఐ సెక్యూరిటీ బృందాలు అప్రమత్తమయ్యాయి. దిల్లీ నుంచి విశాఖ ఎయిరిండియా విమానం మంగళవారం సాయంత్రం 5.30గంటలకు బయలుదేరగా అక్కడ ఎక్కాల్సిన ఒక ప్రయాణికుడు సమయానికి చేరుకోలేక పోయాడు, దీంతో ఎలాగైనా ఎక్కాలన్న ఉద్దేశ్యంతో ఆ విమానంలో బాంబు ఉందని కాల్ చేసి బెదిరించారు. అయితే అప్పటికే మిమానం బయలుదేరడంతో విశాఖ కు రాత్రి 8.15 గంటలకు చేరుకుంది. ఇక్కడ సిబ్బందిని అప్పటికే దిల్లీ ఏఐ సెక్యూరిటీ అప్రమత్తం చేయడంతో సీఐఎస్ఎఫ్, బాంబు స్క్వాడ్స్ బృందాలు తనిఖీలు చేపట్టారు, అయితే అందులో ఎటువంటి బాంబు సకలాలు లేవని నిర్ధారణకు వచ్చారు. భద్రతా ప్రోటోకాల్స్ అన్ని విదాలుగా సరిపోయాయని అయితే విశాఖ నుంచి రాత్రి 8.55గంటలకు దిల్లీ బయలుదేరాల్సిన విమానం అర్ధరాత్రి తర్వాత బయలుదేరడానికి అధికారులు అనుమతించారు. అనుమానాస్పద బాంబు బెదిరింపులకు పాల్పడి తప్పుడు సందేశం ఇచ్చిన ప్రయాణికుడిని దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తూంది.

## గాయకుడు 'కడలి వీరాస్వామి'కి ఘన సన్మానం

జగదాంబ, సెప్టెంబర్ 4,ప్రభాతవార్త



మెలోడిక్రియేటర్స్, శృతిలయ రసరాగమాధురి, కళాంజలి, సరిగమప సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యంలో గాయకునిగా కళారంగానికి విశేషమైన సేవలందించడమే కాకుండా ఇటీవల మద్రిపాలెంలో గల వనవిహార్లో గానగంధర్వుడు స్వర్గీయ ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం కాంస్యవిగ్రహాన్ని ఏర్పాటు చేసిన కళారాధకుడు కడలి వీరాస్వామిని ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎయు పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖలో కళాసంస్థలను ఏర్పాటు చేసి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తూ కళామతల్లికి సేవలందిస్తున్న కళాకారులందరిని ప్రశంసించారు. అనంతరం అభినందన మందారమాల పేరిట గాయకుడిగా కళారంగానికి సేవలందించిన కడలి వీరాస్వామి దంపతులను అతిధుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించి ప్రశంసలతో కూడిన చిత్రపటాన్ని అందచేసారు. గౌరవ అతిధిగా బివిపి రాష్ట్ర అధ్యక్షుడు వంకాయల సన్యాసిరాజు ప్రత్యేక ఆహ్వానితులుగా కొణతాలరాజు, కార్య నిర్వాహకులు మెలోడి క్రియేటర్స్ అధ్యక్షుడు సిహెచ్‌వి.సత్యనారాయణ, కార్యదర్శి ఎంవి.రాజశేఖర్‌వి.ప్రభాకర్, ఎంఎస్ మాధవ్,ఎం పుండరీకుమార్ సారథ్యంలో వేడుకగా సన్మానకార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గాయనీ, గాయకులు మధురంగా సినీ గీతాలను ఆలపించి అందరి మన్ననలను పొందారు.

## అయ్యన్న జన్మదినం సందర్భంగా రక్తదానాలు.. సేవా కార్యక్రమాలు

గొలుగొండ, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన పాత్రుడు జన్మదిన వేడుకలు మండలంలోని ఏ ఎల్ పురం కేంద్రంగా మాజీ జెడ్పీటీసీ చిటికెల తారక వేణుగోపాల్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లైఫ్ షేర్ బ్లడ్ బ్యాంక్ ద్వారా మెగా రక్తదాన శిబిరం విశాఖ మహాత్మా గాంధీ క్యాన్సర్ అసుపత్రి ఇచ్చి వచ్చిన సిబ్బంది ద్వారా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలకు పేదలకు దుప్పట్లు పంపిణీ ఈ మూడు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అయ్యన్న పుట్టినరోజు సందర్భంగా వివిధ పంచాయితీలు నుంచి పాల్గొన్న అభిమానులు కార్యకర్తలు 112 బ్యాగుల రక్తాన్ని అందించారు. అలాగే 160మందికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఇక అయ్యన్న బర్తడే సందర్భంగా 200మందికి దుప్పట్లను మాజీ జెడ్పీటీసీ తోపాటు మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు పేదలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎప్పుడు పేదల పక్షాన నిలుస్తూ సేవా దృక్పధంతో పనిచేస్తుందని అన్నారు. అయ్యన్నపాత్రుడు అభివృద్ధికి నిదర్శనంగా గ్రామలను అన్ని విధాల మౌలిక వసతలు కల్పిస్తూ అభివృద్ధి చేస్తూ వస్తున్నారని తెలిపారు. విజయవాడలో ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితిల్లో భాగంగా నర్సీపట్నంలో జరగాల్సిన పుట్టినరోజు వేడుకలు నిర్వహించకపోవడంతో ఏ ఎల్ పురంలో కార్యకర్తలంతా ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు.సీనియర్ నాయుకులు, చిటికెల సాంబమూర్తి, కొల్లు రాంబాబు, కొలగాన రామారావు, ఎంపీటీసీ రుత్తల రామకృష్ణ ఏఎల్ పురం టిడిపి గ్రామపార్టీ అధ్యక్షుడు బొద్దు జెమీలు, చిట్టిబాబు, లగుడు రమేష్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, మాజీసర్పంచులు, ఎంపీటీసీలు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీకి మరో ముప్పు ...

విశాఖపట్నం, సెప్టెంబర్4 ప్రభాతవార్త....

పశ్చిమ మధ్యఅనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంలో గురువారం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణ పరిస్థితులపై విపత్తుల నిర్వహణ సంస్థ ఒక బులిటెన్ విడుదల చేసింది. అయితే బుధవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం ,అల్లూరి సీతారామ రాజు, విశాఖపట్నం, అనకాపల్లి, తెఓపాటు ఉబయగోదావరి జిల్లాలో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌తోపాటు, తెలంగాణ కు మరో ముప్పు పొంచి ఉన్నట్లు అంచనాలు వేసారు. బంగాళాఖాతంలో అప్పపీడనం ఏర్పడేందుకు అనుకూల వాతావరణం కనిపిస్తోందని దీనిపై పూర్తి స్థాయిలో గురువారం వివరంగా తెలుస్తూందని తెలియజేశారు.

## అభివృద్ధి పనుల కోసం పోర్టు చైర్మన్ డా.ఎం అంగముత్తుకి వినతిపత్రం

విశాఖపట్నం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పోర్టు చైర్మన్ అంగముత్తు కి పలు అబివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఎస్ ఎల్ కాలువను ఆధునీకరించి కాలువకు ఇరువైపులా మొక్కలు నాటాలని కోరారు. 34, 35, 39, వార్డులలో పోర్టు వారి సహకారం తో సమాజిక భవనాలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కింగ్ జార్జ్ హాస్పటిల్ విక్టోరియా హాస్పిటల్ లలో నూతన భవనాలను తర్వితగతిన నిర్మాణం చేపట్టాలన్నారు. ఫిషింగ్ హార్బర్ లో వున్న ఆక్షన్ బిల్డింగ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. దక్షిణ నియోజకవర్గంలో మహిళలకు ఉపాధి నిమిత్తం కుట్టుమిషన్‌లు పంపిణీ చేపట్టాలని హార్బంలో 2 క్రేన్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. 35వ వార్డు లక్ష్మినగర్‌లో నిర్మించే ఇళ్లకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. నెహ్రూబజార్ జనతా బజార్ ఆధునీకరణలో పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈసందర్భంగా పోర్టు చైర్మన్ అంగముత్తు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణని అభినందించారు. దక్షిణ నియోజకవర్గం అభివృద్ధికి తమ వంతు భాగస్వామ్యం వుంటుందని హామీ ఇచ్చారు.

## నిర్ధేశించిన గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్

అనకాపల్లి, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

జిల్లాలో నిర్ధేశించిన గృహ నిర్మాణ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర కార్యాలయంసమావేశం మందిరంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 6,276 గృహ నిర్మాణాలను వంద రోజుల్లో పూర్తి చేయవలసిందిగా లక్ష్యంగా నిర్ధేశించడం జరిగిందని తెలిపారు. ఈనెల 20వ తేదీ నాటికి శత శాతం పూర్తి చయవలసిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. లక్ష్యసాధనలో ఆలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసికుంటామని హెచ్చరించారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 90రోజుల పని దినాల కల్పించడంపై కూడా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా చీడికాడ అచ్చుతాపురం మండలాల ఏఈలు లక్ష్యసాధనలో మరింత మెరుగైన పనితీరును కనఎరచాలని కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.శ్రీనివాసరావు డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శచిదేవి, జిఎస్‌డబ్ల్యూఎస్ ప్రత్యే అధికారి మంజుల వాణి, గృహ నిర్మాణ శాఖ డీఈలు, ఇఇలు, ఏఈలు, వర్క్ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



## జాతి నిర్మాణంలో యువత పాత్ర కీలకం

విశాఖపట్నం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

జాతి నిర్మాణంలో ప్రజాస్వామ్యం వ్యవసధను పరిరక్షించడంలో యువత పాత్ర కీలకం అని పార్లమెంట్ సభ్యురాలు డి.పురంధేశ్వరి పేర్కొన్నారు. భారత పరిశ్ర మల సమాఖ్య అనుబంధ యువజన విభాగం యంగ్ ఇండియన్స్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాల యంలో నిర్వ హిస్తున్న యంగ్ ఇండియన్స్ పార్లమెంట్ కార్యక్రమం ముగింపు సభలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సమాజం పట్ల, దేశ భవిష్యత్తు పట్ల లోతైన అవగాహన గల యువత అవసరం దేశానికి ఉందని ఆమె తెలిపారు. యువత పార్లమెంటరీ వ్యవస్థను అర్థం చేసుకోవాలని సూచించారు. రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే ఉన్నతమైన దన్నారు. యువతను చైతన్యవంతం చేయడంలో యంగ్ ఇండియన్స్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈకార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన యువతకు ఉత్తమ పార్లమెం టేరియన్ లీడర్‌షిప్ ఎక్సలెన్స్ బెస్ట్ లీడర్ ఆఫ్ ది హౌస్ బెస్ట్ అపోజిషన్ లీడర్ ఆఫ్ ద హౌస్ బెస్ట్ అవార్డు లను అందజేశారు. కార్యక్రమంలో యంగ్ ఇండియన్స్ జాతీయ అధ్యక్షుడు దర్శన్ ముతా విశాఖశాఖ అధ్యక్షుడు హర్షచందన్ డాక్టర్ బి శ్రావిణి, సదఫ్ మెహిది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి..

విశాఖపట్నం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త

చిట్టివలసలోని జెడ్పీ హైస్కూల్‌ను విశాఖ కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ బుధవారం ఉదయం సందర్శించారు. ఈక్రమంలో ఆయన చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. పదో తరగతి బాలురకు ఫిజిక్స్ క్లాస్ అమ్మయిలకు సోషల్ క్లాస్, ఆరో తరగతి విద్యార్థు లకు జాగ్రఫీ క్లాస్ చెప్పి అందరిని ఉత్సాహపరిచారు. సిబీఎస్ ఈ విధానం మధ్యా హ్నాం భోజన పథకం అమలు అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన చిన్నారులకు బాలింతలకు పోషన్ కిట్లను అంద జేశారు.ఆయన వెంట డీఈవో చంద్రకళ, స్థానిక విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు ఉన్నారు. భీమిలి యూపీహెచ్‌సీని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సందర్శించారు. చికిత్స నిమిత్తం వచ్చిన రోగులతో మాట్లాడారు. ఆసుపత్రిలో సౌకర్యాలపై ఆరా తీసారు. అక్కడ అందుతున్న వైద్య సేవలు మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఎంహెచ్‌వో పి.జగదీశ్వరరావు వైద్యాధికారులు వైద్యులు సిబ్బంది ఉన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MURTAZA S/O TAHERALI R/O FNO.2A2, ADAM MANZIL APTS., MUBARAK COLONY, YENDADA, VIZAG changing my name from MURTAZA & MURTAZA TAHERALI MALIK to MURTAZA TAHERALI MALIKWALA S/O TAHERALI henceforth being called as **MURTAZA TAHERALI MALIKWALA** for all purposes.
(Ro.No.22389)

★ I, ZAINAB W/O MURTAZA TAHERALI MALIKWALA R/O FNO.2A2, ADAM MANZIL APTS., MUBARAK COLONY, YENDADA, VIZAG changing my name from ZAINAB & ZAINAB MURTAZA MALIK to ZAINAB MURTAZA MALIKWALA W/O MURTAZA TAHERALI MALIKWALA henceforth being called as **ZAINAB MURTAZA MALIKWALA** for all purposes.
(Ro.No.22392)


★ I, FATEMA MALIKWALA D/O MURTAZA TAHERALI MALIKWALA R/O FNO.2A2, ADAM MANZIL APTS., MUBARAK COLONY, YENDADA, VIZAG changing my name from FATEMA MALIKWALA to FATEMA MURTAZA MALIKWALA D/O MURTAZA TAHERALI MALIKWALA henceforth being called as **FATEMA MURTAZA MALIKWALA** for all purposes.
(Ro.No.22402)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం, 5 సెప్టెంబరు, 2024


## శ్రీకృష్ణాష్టమి ఉత్సవాల్లో కర్రి సాయికృష్ణ



ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం మునగపాక ఎన్టీఆర్ కాలనీలో శ్రీకృష్ణాష్టమి ఉత్సవాల్లో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ, ఎలమంచిలి నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్, అనకాపల్లి పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు పాల్గొన్నారు.

– విశాఖపట్నం, ప్రభాతవార్త

## ఎన్‌హెచ్ఐ అధికారులతో ఎంపి శ్రీభరత్ సమీక్ష



6లో

## వరద బాధితులకు సిఎం రమేష్
# రూ. కోటి సాయం

● మంచి మనసు చాటుకున్న అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు



విశాఖపట్నం, సెప్టెంబర్ 4, ప్రభాతవార్త
విజయవాడ వరద ముంపు బాధితులకు టిడిపి సీనియర్ నేత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ బాసటగా నిలబడ్డారు. ప్రజలకు అంతులేని కష్టం ... అపార నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. దీంతో ఆయన ఆపన్న హస్తాన్ని అందించారు. ప్రభుత్వం సర్వశక్తులు సమీకరించుకుని సహా యక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో బాధి తులకు, ప్రభుత్వానికి చేయూతగా రూ. కోటి విరాళాన్ని ప్రకటించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తమ కంపెనీ రిత్విక్ ప్రాజెక్ట్ నుంచి అందించనున్నట్లు సీఎం రమేష్ సోదరుడు రాజేష్ కుమారుడు రిత్విక్ తెలిపారు.

## స్పీకర్ అయ్యన్న జన్మదినం సందర్భంగా ...
# రక్తదానాలు, సేవా కార్యక్రమాలు

● 160 మందికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు
● 200 మందికి దుప్పట్ల పంపిణీ





6లో

## వరద సహాయక చర్యల్లో ..
# అవిశ్రాంతంగా

● ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, శ్రేణులు



6లో

## ఏపికి .. మరో ముప్పు

- బలపడనున్న ఇంకో అల్పపీడనం



6లో

### విద్యార్థులు అన్నిరంగాల్లో
## రాణించాలి : కలెక్టర్



6లో

### అభివృద్ధి పనుల కోసం..
## పోర్టు చైర్మన్‌కు వినతి

● అందజేసిన దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
● తనవంతు భాగస్వామ్యం ఉంటుందని హామీ



6లో

### నిర్దేశిత గృహ నిర్మాణాల
## లక్ష్యాలను పూర్తిచేయాలి

● అధికారులకు అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశం



6లో

## పలు రైళ్లు రద్దు.. దారి మళ్లింపు

● డిసెంబర్ వరకు స్పెషల్ రైళ్ళ పొడిగింపు
● ప్రకటించిన దక్షిణ మధ్య, ఈస్ట్‌కోస్ట్ రైల్వే అధికారులు



6లో

## ప్రతి ఆరేళ్లకు సభ్యత్వ నమోదు ప్రక్రియ

● బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ● విశాఖ బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం



6లో

# పూడిపల్లి-జనంలోకి జన్మాన్



దేవీపట్నం, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం పూడిపల్లి గ్రామపంచాయతీలో గల నేలకోట గ్రామంలో ప్రధానమంత్రి %జీూచీహీూచీ% కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పూడిపల్లి పంచాయతీ కార్యదర్శి కె. వెంకటేష్ మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి గారు %ూఞ+౦% ఉపాసం ఈ కార్యక్రమం ప్రారంభించారని నేలకోట గ్రామం పరిధిలోగల అర్హులైన కొండారెడ్డి లు అందరూ ఈ కార్యక్రమంలో లభించే వివిధ పథకాల యొక్క లబ్ధి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పూడిపల్లి సర్పంచ్ కలుము నరసమ్మ టిడిపి మరియు కూటమి నాయకులైన సింగారాజు మరియు సోది అరుణ. పి గొందూరు నాయకులైన కలుము శ్రీనివాస్ దొర .నేలకోట స్థానిక కొండ రెడ్డిలు అయినా వలల నాగిరెడ్డి,చదల నాగిరెడ్డి,చదల ఆనందరెడ్డి మరియు పూడిపల్లి సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మళ్ళి గుట్టలెక్కుతున్న శ్రీరామగిరి పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులు

వి.ఆర్.పురం, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల్లో ఒకటైన మండలంలోని శ్రీరామగిరి గ్రామస్తులు, భద్రాచలం వద్ద గోదావరి నది మొదటి ప్రమాద హెచ్చరిక 43.అడుగులు దాటి ప్రవహిస్తుండటంతో,మళ్ళి గుట్టలెక్కుతున్నారు. ఇప్పటికే గోదావరి వరద శ్రీరామగిరి గ్రామాన్ని చుట్టుముట్టింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు గోదావరి, శబరి ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఏ క్షణమైనా గోదావరి ఉగ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని శ్రీరామగిరి గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి, పులి సంతోష్ కుమార్ గ్రామస్తులను అప్రమత్తం చేశారు. బుధవారం శ్రీరామగిరి గ్రామస్తులు కొండపై గుడిసెలను వేసుకున్నారు. పసిపిల్లలు,వృద్ధులు, మహిళలను కొండ ఎక్కించారు. ఈ సందర్భంగా పులి సంతోష్ కుమార్ విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే జూలై నెలలో సంభవించిన గోదారి వరదలకు గాను, గ్రామంలోని అనేక మంది వరద బాధితులు ఇళ్ళు కోల్పోయారని, ప్రభుత్వం అందరిలాగే ఇళ్ళు కోల్పోయిన వారికి రూ.3.వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి చేతులు దులుపుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. సరిగ్గా నెల రోజుల వ్యవధిలో గోదావరి రెండవసారి ఉప్పొంగుతుండటంతో, తమకు దిక్కుతోచటం లేదని అన్నారు. ప్రస్తుతం వరద పెరుగుతున్నందున, అధికారులు తమ గ్రామానికి రెండు మర పడవలు ఏర్పాటు చేసి, నిత్యవసర సరుకులను అందించాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే శిరీష దేవి చొరవతో సదరం సర్టిఫికెట్ అందజేత..



ఎటపాక, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎటపాక గ్రామానికి చెందిన మేకల రాము అనే వ్యక్తి గత ఐదు సంవత్సరాలుగా రెండు కాళ్లు పనిచేయ లేనటువంటి స్థితిలో ఉన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో సదరం సర్టిఫికెట్ కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఈ విషయం రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఇదివరకు స్లాట్ బుక్ చేసుకున్న జంగారెడ్డిగూడెం హాస్పటల్ వారితో మాట్లాడి వెంటనే సదరం సర్టిఫికెట్ ఇప్పించడం జరిగింది .ఈ సర్టిఫికెట్ సీనియర్ నాయకులు పొట్టీ చలపతి అబ్బిదారు.. మేకల రాంబాబుకి అందజేశారు . దీనికి లబ్ధిదారుడైన మేకల రాంబాబు కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఎమ్మెల్యే శిరీష కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సరిహద్దు వెంకన్న, దుద్దుకూరు రాము దాడి ప్రవీణ్ పాలడుగు నవీన్ బంటు వెంకన్న మేకల శేషు తదితరులు ఉన్నారు.

## ఘనంగా అయ్యన్నపాత్రుడు జన్మదిన వేడుకలు

మాకవరపాలెం సెప్టెంబర్ 4 ప్రభాతవార్త :



అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పుట్టినరోజు సందర్భంగా మాకవరపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా పుట్టినరోజు ఉత్సవాలు జరిపించారు కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు ప్రభాకర్ రాజు నివాసములో కేక్ కట్ చేసి టిడిపి సీన్లు మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోజు పండ్లు రొట్టెలు పంచారు కార్యక్రమంలో కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు శెట్టి సర్పంచ్ అల్లు రామ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల్లో టిడిపి నాయకులు కేతిరెడ్డి చిరంజీవి మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలంరాము ఎర్రంశెట్టి వెంకటరమణ సిద్దా బత్తుల శ్రీను పోతల రాంబాబు రుత్తల నందకిషోర్ మల్లజయ బాబు ఎర్ర తాతబాబు రుత్తల నందకిషోర్ కోసూరు శీను అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అన్న కోసం ప్రాణాలైనా ఇస్తా : "బోడపాటి"



నక్కపల్లి, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

పవనన్న కోసం రక్తదానమే కాదు ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నానని, ఆ నాయకుడే మా స్ఫూర్తిని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం లోని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జన సైనికులు ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో తను పాల్గొని రక్తదానం చేశారు. ఆయనతో పాటు జిల్లా కార్యదర్శి గోవిందరావు ఉన్నారు.

## తాసిల్దార్‌కు ఎంపీటీసీ "మెరుగు" వినతి..



నక్కపల్లి, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద తీనార్ల గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా వేసిన లేఔట్ పై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆ గ్రామం ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు మంగళవారం తాసిల్దార్ అంబేద్కర్ కు వినతి పత్రం అందజేశారు. మండలంలోని పెదతీనార్ల గ్రామంలో గ్రామ రెవిన్యూ పరిధిలో గల సర్వే నెం. 113-9 ఎ1, సర్వే నెం. 113-95 సర్వే నెం. 113-92 సర్వే నెం.114 లోభూములు సుమారుగా 7 ఎకరములు అనుమతులు ఎటువంటి లేకుండా లే-అవుట్ వేసారని వేసిన లేఔట్ కొంతమందికి స్థలాలు విక్రయించారని కొనుక్కున్న వారు ఇల్లు కట్టుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ సౌకర్యం గాని లేదని కన్వర్షన్ కూడా కాలేదని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేసి కొనుక్కున్న వారికి న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా చోడిశెట్టి



నక్కపల్లి గ్రామీణం(పెదబోదుగల్లం) : సెప్టెంబరు:4

ఈనెల 5 న డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని జిల్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న సీనియర్ ఉపాధ్యాయుడు చోడిశెట్టి సత్యనారాయణ ఎంపికయినట్లు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది బుధవారం స్థానిక విలేకరులకు తెలియజేశారు. స్థానిక గ్రామ సర్పంచ్ ఫాతిమున్నీషా బేగం మాట్లాడుతూ సత్యనారాయణ మాష్టారుకి ఈ అవార్డు లభించడం ఆయన అంకితభావానికి నిదర్శనం అన్నారు.భౌతిక శాస్త్ర బోధనలో విద్యార్థులకు మెలికల్లా తీర్చిదిద్దడమే కాకుండా సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడంలో ఆయన కృషి అభినందనీయమన్నారు.ఆయన ప్రతిభకు తగిన గుర్తింపు లభించడం తో బుధవారం పాఠశాలలో ఇతర ఉపాధ్యాయులు ,విద్యార్థులు ఆయనను అభినందనలతో ముంచెత్తారు. ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో మంత్రులు, శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల చేతులమీదుగా అవార్డు తీసుకోనున్నారని అన్నారు.బుధవారం ఈ సమాచారం తెలిసిన వెంటనే పాఠశాల ఉపాధ్యాయులు ఫల్గుణరావు, కుమారి, చిన్నారావు, రమేష్ బాబు, శ్రీదేవి ఆయనను అభినందించినవారిలో ఉన్నారు.

## దౌనూరు పాఠశాలకు 'విషాహార' విద్యార్థులు...!

జాయిన్ చేసిన సర్పంచ్ పొట్టిక భవాని దంపతులు

కొయ్యూరు, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



విషాహారంతో ఆసుపత్రిపాలై, చావు, బతుకుల మధ్య పోరాడి ఎట్టకేలకు సురక్షితంగా బయటపడ్డ మండలంలోని రెల్లలపాలెం గ్రామానికి చెందిన 8 మంది విద్యార్థులు బుధవారం మండలంలోని దౌనూరు ఆశ్రమపాఠశాలలో జాయిన్ అయ్యారు. అనకాపల్లి జిల్లా, కోటవురట్ల మండలం, కైలాసపట్నంలో చదువుకునే కొంతమంది విద్యార్థులు ఇటీవల జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనతో ముగ్గురు మృతి చెందగా, మిగతావారు ఆసుపత్రి పాలైన సంఘటన తెలిసిందే. వీరిలో మండలంలోని దౌనూరు పంచాయతీ, రెల్లలపాలెం గ్రామానికి చెందిన ఎనిమిది మంది విద్యార్థులు ఉన్నారు. వీరు ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రాణాలతో బయటపడ్డారు. వీరిని సర్పంచ్ పొట్టికభవాని, ఆమె భర్త పాడేరు జేసీఎస్ బూత్ ఇన్చార్జ్ పొట్టిక పోతురాజు, అలాగే అలాగే వెల్ఫేర్ అసిస్టెంట్ పనసల గోవింద్ దగ్గరుండి మరీ పాఠశాలలో జాయిన్ చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రభుదాసు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు వెయిట్ లిఫ్టింగ్, తైక్వాండోలో పతకాలు




మాధవధార, సెప్టెంబర్, 04,ప్రభాతవార్త

సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి అయిన కుమారి. షేక్ నూరున్నిష తేది 31 ఆగస్టు 2024 న జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, చిత్తూర్ జిల్లాలో జరిగిన ఖేలో ఇండియా రాష్ట్ర ఉమెన్ చాంపియన్షిప్‌లోను సీనియర్ రాష్ట్ర తైక్వాండో చాంపియన్షిప్‌లోను 57 కేజీల విభాగంలో లో స్వర్ణ పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ పోటీలు ఖేలో ఇండియా వి తమిళనాడు లో 11-9-2024 నుంచి 14-9-2024 వరకు మరియు సీనియర్ తైక్వాండో చాంపియన్షిప్ 17-10-2024 నుంచి 20-10-2024 వరకు పాండిచ్చేరి లోను జరుగుతాయి. మరియు డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి కుమారి. ఎస్. పల్లవి తేది 30 మరియు 31 ఆగస్టు 1వ తేది సెప్టెంబర్ 2024 న అనకాపల్లి లో జరిగిన 11 వ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్షిప్ పోటీలలో 71కేజీల విభాగంలో స్వర్ణ పతకం లభించింది. మరియు ఇదే పోటీలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న కుమారి. ఏ. యశస్వి 64కేజీల విభాగంలో రెండు రజిత పతకాలు, కుమారి. బి. నీరజ 45 కేజీల విభాగంలో ఒక స్వర్ణ పతకం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు జాతీయ అంతర్జీయ స్థాయి లో రాణించే విధంగా విద్యార్థులు కృషి చెయ్యాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, ఎన్ సి సి ఆఫీసర్ కెప్టెన్ ఎం సత్య వేణి, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ శ్రీ బి శూరపు నాయుడు వెయిట్ లిఫ్టింగ్ కోచ్ శ్రీ చల్లా రాము పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం : భీమిలి సీఐగా సుధాకర్ బాధ్యతల స్వీకరణ

(విశాఖ క్రైమ్/భీమునిపట్నం - ప్రభాత వార్త):



భీమునిపట్నం పోలీస్ స్టేషన్ సీఐ గా బి.సుధాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. ప్రజల రక్షణకోసం నిరంతరం పనిచేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు.అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.భీమిలి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలపరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై గట్టి చర్యలు చేపడతామన్నారు. సమాజ భద్రతకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. 2009 బ్యాచ్ కు చెందిన సుధాకర్ గతంలో విశాఖ కమిషనరేట్ పరిదిలో ఎస్ఐ గానూ తర్వాత పదోన్నతి పొంది పాడేరులో సిఐగా పనిచేసి బదిలీ పై భీమిలి సీఐ గా బదిలీ పై వచ్చారు.

## కేజీబీవీలో విద్యార్థినిలకు వైద్య పరీక్షలు



గొలుగొండ సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

స్థానిక కేజీబీవీ పాఠశాలలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పాఠశాలలో ఉన్న విద్యార్థినిలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించటంలో గైనకాలజిస్ట్ డాక్టర్ సరస్వతి ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించినట్టు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ శ్యాం కుమార్ తెలిపారు. కిషోర్ బాలికల్లో తలెత్తే గైనిక్ సమస్యలు తోపాటు ఇతర ఆరోగ్య సమస్యలపై విద్యార్థులతో మాట్లాడి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే ఆరు ఆపై తరగతుల విద్యార్థులకు స్థానిక డాక్టర్ కీర్తి వైద్య పరీక్షలు చేశారు. ప్రస్తుత ఉన్న వాతావరణ పరిస్థితుల్లో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ వి అరుణ్ కుమారి, ప్రత్యేక అధికారి గుల్ల సుధ, సిబ్బంది సహాయకు సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి-ప్రాణదాతలుకండి : మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్

విశాఖపట్నం,సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ పిలుపునిచ్చారు .. వివిమ్మార్డీయే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం వివిమ్మార్డీయే బాలల ప్రాంగణంలో జరిగిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన స్వయంగా రక్తదానం చేసి దాని ఆవశ్యకతను చాటి చెప్పారు.ఒక్కరు రక్తదానం చెయ్యడం వలన ముగ్గురి ప్రాణాలను కాపాడిన వారవుతారని అన్నారు. అలాగే రక్త దాతల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దాట్ల కీర్తి, ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, ఎస్.ఈ బలరామరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్ రామరాజు, రేంజ్ ఆఫీసర్లు శ్యామల, శివాని అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీఎంపాలెం సిఐగా గేదెల బాలకృష్ణ బాధ్యతలు స్వీకరణ



విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

విశాఖ నగరంలోని పిఎంపాలెం సీఐగా గేదెల బాలకృష్ణ బుధవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు.. ఇక్కడ పనిచేస్తున్న సీఐ రామకృష్ణను వీఆర్ కు పంపడంతో ఆ స్థానంలో బాలకృష్ణను నియమించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, ఈవ్ టీజింగ్ లపై ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు. పిఎంపాలెం పీఎస్ పరిధిలోని ప్రజలందరికీ తాను అన్నివేళలా అందుబాటులో ఉంటానని, ప్రజలు తమ వంతుగా సహకరించాలని కోరారు. డ్రగ్స్ , గంజాయి వంటి వాటిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని అన్నారు. ఎల్లవేళలా నిఘా ఉంటుందని అన్నారు.. రౌడీ ఎలిమెంట్స్, అసాంఘిక కార్యకలాపాల నిర్వహించిన వారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. పెండింగ్ కేసులను పరిష్కరిస్తానని అన్నారు. సీఐకు ఎస్సై సురేష్, స్టేషన్ సిబ్బంది ఘనంగా స్వాగతించారు.

## వీఎమ్మార్డీయే భూములను పరిరక్షించాలి : మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్

విశాఖపట్నం,సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



వివిమ్మార్డీయే భూములకు కంచె వేసి పరిరక్షించాలని మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. . మంగళవారం ఆయన క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా కొత్తవలస (భీమిలి), నిడిగట్టు, కాపులుప్పాడ, పరదేశిపాలెం తదితర గ్రామాల్లో వీఎంఆర్డీఏకు చెందిన భూములను అధికారులతో కలిసి పరిశీలించారు. కొన్ని స్థలాల విషయంలో న్యాయపరమైన చిక్కులు వల్ల కలుగుతున్న ఇబ్బందిని అధిగమించాలని ఆదేశించారు. కాపులుప్పాడ గ్రామంలో ఉన్న చెరువు పునర్నిర్మాణానికి గల అవకాశాలను స్థానిక రెవెన్యూ అధికారులు సిబ్బందితో కలిసి కూలంకుషంగా చర్చించారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో ఎస్టేట్ అధికారి లక్ష్మారెడ్డి, చీఫ్ అర్బన్ ప్లానర్ సంజయ్ రత్న కుమార్, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్ , ఎస్ఈ బలరామరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వెంకటాపురంలో మంచినీటి బోరు ఏర్పాటు



ఆనందపురం, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

ఆనందపురం మండలంలోని గొట్టిపల్లి పంచాయితీ వెంకటాపురంలో మంచినీటి బోరును ఏర్పాటు చేశారు. బంగారమ్మ దేవాలయంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు సహకారంతో బంగారమ్మ దేవాలయం వద్ద మంచి నీటి బోరును ఏర్పాటు చేయడంతో భక్తులకు ఎంతో ఉపయోగకరంగా మారింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కోరాడ నాయుడుబాబు, ఎర్ర బంగారు నాయుడు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలి

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



ప్రజల వెసులుబాటు కొరకు గణేష్ ఉత్సవాల అనుమతులకు సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిందని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. ఇప్పటికే జి.వి.ఎం.సి, ఏపీఈపీడీసీఎల్, ఫైర్, పొల్యూషన్, పోలీస్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులు , గణేష్ మండపం నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్టు ప్రభాత వార్తకు తెలిపారు . గతంలో లాగా వినాయక ఉత్సవాల అనుమతుల కోసం అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్ శాఖ , పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర (ఎన్ఓసి ) పత్రం కోపసం తిరగవల్సిన అవసరం లేదన్నారు.. ప్రజలు 'ganeshutsav.net అనే వెబ్సైట్ నందు గణేష్ మండపం ఏర్పాటు చేయదలచిన కమిటి సభ్యుల వివరాలు, మంటపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీసు స్టేషన్ పరిధి లోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, మంటపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ఠ ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయం లో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్.హెచ్.ఓ (ఎస్హెచ్ఓ ) కి వెళ్తుందన్నారు. ఎస్.హెచ్.ఓ ఆధ్వర్యంలో పురపాలక శాఖ, అగ్ని మాపక శాఖ , విద్యుత్ శాఖల సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి మంటపం ఏర్పాటు చేయు ప్రదేశమును సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సానుకూలంగా ఉంటే క్యూఆర్ కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రం జారీ చేస్తారన్నారు. . అనంతరం ఎస్.హెచ్.ఓ వాటిని పరిశీలించి వెంటనే నిరభ్యంతర పత్రమును జారీ చేస్తారన్నారు. ఈ నిరభ్యంతర పత్రాన్ని ప్రింట్ తీసి గణేష్ మంటపంలో ఉంచవలెనన్నారు. . పోలీసులు సందర్శన సమయములో క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి తనిఖీ చేస్తారని స్పష్టం చేసారు. గణేష్ ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని నగర ప్రజలను కోరారు, గణేష్ మండపం నిర్వాహకులు రాత్రి సమయంలో తప్పనిసరిగా ముగ్గురు కంటే ఎక్కువ మంది సభ్యులు మండపంలో ఉండాలని తెలిపారు, లౌడ్ స్పీకర్ల ద్వారా అధిక సౌండ్ పెట్టి సీనియర్ సిటిజన్ లకు మరియు చుట్టూ పక్కల వారికి ఇబ్బంది కలగకుండా ఉండేలా చూసుకోవాలని, రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి లౌడ్ స్పీకర్లు కు అనుమతి లేదని మండపం నిర్వాహకులుకు తెలియజేశారు, రోడ్డులపై వెళ్ళే వాహనాలను అడ్డగించి డబ్బులు అడిగిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు, నిమజ్జనం సమయంలో అనుమతించిన ప్రదేశాల్లో మాత్రమే నిమజ్జనం చేయాలని, కేవలం ఆ ప్రదేశాల్లో మాత్రమే స్విమ్మర్స్ మరియు క్రేన్ లు అందుబాటులో ఉంటాయని తెలిపారు, గణేష్ మండపం నిర్వాహకులుకు NOC జారీ చేసే ముందు సంబంధిత అధికారులు మండపం వద్దకు వచ్చి నిబంధనలకు అనుగుణంగా మండపం ఏర్పాటు చేసిన వారికి మాత్రమే ఎన్ ఓసి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నగరంలో గణేష్ మండపాలు నిర్వహించే వాళ్ళు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకొని, వేడుకల యందు ఎటువంటి శాంతి భద్రతలు, మతపర సంఘర్షణలకు , ఇతర సమస్యలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఈ ఉత్సవాలను జరుపుకోవాలని విజ్ఞప్తి చేసారు

**గణేష్ ఉత్సవ నిర్వాహకులు పాటించాల్సిన నియమాలు ఇవే ..**

1గణపతి మండపమునకు అమర్చిన విద్యుత్ తీగలు ఎవ్వరూ అనవసరముగా ముట్టకుండా చూడవలెను. షార్ట్ సర్క్యూట్ కాకుండా వైరు కనెక్షన్ సరిగా అమర్చి ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకొనవలెను. ఎక్కువ వేడిని ఉత్పత్తి చేసే బల్బులు వాడకూడదు. పైన కవర్ లేని హాలోజన్, లాంప్లను వాడవద్దు. కనీసం ముగ్గురు వాలంటీర్లు రాత్రిపూట మండపములో నిద్రించాలి. మండపముల సమీపమునకు పందులు, కుక్కలు మొదలగు జంతువుల రాకుండ నిరోధించవలెను. మండపము స్టేజి క్రింద ఖాళీ స్థలమును చెక్కతో మూసి ఉంచవలెను. మండపము వద్ద టపాకాయలు గాని, అగ్నికి కారణమగు వస్తువులను గాని ఉండనివ్వరాదు. మండపమువద్ద జరుపు కార్యక్రమములు రోడుపై పోవు వారికి అసౌకర్యము కలిగించకుండా చూసుకొనవలెను. ఒక వాలంటీర్ జనసమూహమును క్రమబద్ధీకరించునట్లు మండప నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి.మండపమును మూయుటకు ముందు ప్రతి రాత్రి విగ్రహము వద్ద వెలిగించి వున్న నూనె దీపముల విషయములో తగు జాగ్రత్తలు తీసుకొనవలయును. లేనిచో దీపము క్రిందపడి అగ్నిప్రమాదం జరిగే అవకాశమున్నదని గమనించవలెను. గణేష్ మండపము వద్ద కొత్త వస్తువులు గాని, బ్యాగ్లు కాని, బ్రీఫ్ కేసులు గాని, బొమ్మలు తదితర అనుమానస్పద వస్తువులను ఉన్నచొ . అట్టివానిలో ప్రేలుడు పదార్థాలు వుండే అవకాశం ఉంది. అందువలన మండప నిర్వాహకులు ప్రతిరోజు మండపమును సోదాచేసి వాటిని పరిశీలించి ఏదైన అవసరమున్నచో వెంటనే సంబంధిత పోలీసు వారికి తెలియపరచవలెను. గణేష్ మండపమునకు పూజ నిమిత్తం వచ్చే భక్తులు గాని, మరే ఇతర వ్యక్తులు గాని తమ వెంట తీసుకువచ్చే లగేజ్ మరియు పార్సల్ మొదలగు వాటిని అనుమతించరాదు. మండపము దగ్గరలో ఎలాంటి వాహనాలు పార్కింగ్ చేయకుండా మండవ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవలెను.మండపము వద్ద వాహనము ఒకరోజు కంటే ఎక్కువ కాలము పార్క్ చేయబడి వుండి అనుమానాస్పదముగా కనిపించినచో అట్టి విషయాన్ని పోలీసువారికి తెలియజేయవలెను.కీడు తలపెట్టే వ్యక్తులపై దృష్టియుంచి వారిని దూరముగా వుంచడమే కాకుండా అట్టి వ్యక్తుల గూర్చి మండపము వద్ద డ్యూటీలో వున్న పోలీస్ సిబ్బందికి తెలియజేయాలి.నిబంధనలకు అముగుణంగా లౌడ్ స్పీకర్లను ఖచ్చితంగా రాత్రి 10 గం? ల నుండి ఉదయం 6గం?ల వరకు వినియోగించరాదు.గణేష్ మండపముల యందు పేకాట ఆడకుండా, ఎవరూ మత్తు పదార్థములు సేవించకుండా నిర్వాహకులు జాగ్రత్తపడాలి.మండపము వద్ద ఇసుక బస్తాలను నీటి బక్కట్లను అగ్ని నిరోధకముగా ఉంచవలెను.సోషల్ మీడియా మరియు వాట్సాప్ మాధ్యమాల ద్వారా వచ్చే పుకారులను నమ్మవద్దు మరియు వాటిని ఎట్టి పరిస్థితులలో ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దు. అట్టి పుకారులను మా వాట్సాప్ నంబర్ (9493336633) ద్వారా విశాఖపట్నం సిటీ పోలీస్ కి తెలియపరచవలెను.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి ముగింపు వేడుకలు

గాజువాక, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



ముసలినాయుడుపాలెం శ్రీవంశీకృష్ణ ఆలయంలో కమిటీ చైర్మన్ కిలాని ముసలయ్య ఆద్వర్యంలో బుధవారం శ్రీ కృష్ణాష్టమి అనుపు మహోత్సవం ఘణంగా జరిగింది. ముఖ్య అతిధిగా బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో కలసి ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగ నరసింగరావు మాట్లాడుతూ శిష్ట రక్షణ దుష్ట శిక్షణ అనే గీతోపదేశం ద్వారా మానవాళికి దిశా నిర్దేశం చేసిన భగవానుడు శ్రీకృష్ణుడేనని అన్నారు. శ్రీకృష్ణ వేషధారణలో యువకుడు సందడి చేసారు. కోలాటం తప్పెట గుల్లు,గరిడి వంటి సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నాయకులు గూటూరు శంకరరావు,నాగేశ్వరావు,భక్తులు, స్థానికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి ఒక్క నెల జీతం విరాళం ప్రకటించిన స్పీకర్.

నర్సీపట్నం సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రతీ ఏటా సెప్టెంబర్ 4న తమ పుట్టిన రోజును నర్సీపట్నంలో జరుపుకునేవారు. అయితే రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత విపత్తులను దృష్టిలో ఉంచుకుని పుట్టిన రోజు వేడుకలను రద్దు చేసుకొని, ముఖ్యమంత్రి సహాయ నిధికి తమ ఒక నెల జీతం మొత్తాన్ని విరాళంగా ప్రకటించారు. అంతేకాకుండా, ప్రతి ఒక్కరిని ముఖ్యమంత్రి సహాయ నిధికి తమ సామర్ధ్యానికి అనుగుణంగా సహాయం అందచేయ్యాలని గౌరవ శాసనసభాపతి విజ్ఞప్తి చేశారు

## యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ







విశాఖపట్నం,సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

వరదల కారణంగా విజయవాడలో దెబ్బతిన్న విద్యుత్తు వ్యవస్థ పునర్నిర్మాణాన్ని విద్యుత్ సంస్థలు సమష్టికృషి తో త్వరితగతిన పూర్తి చేస్తున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ల ఆదేశాలకనుగుణంగా అస్తవ్యస్తమైన విద్యుత్ వ్యవస్థను త్వరితగతిన సరిదిద్దేందుకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది రేయింబవళ్ళు శ్రమిస్తున్నారు. కాలనీల్లో చేరిన వరదనీటిని సైతం లెక్కచేయకుండా యుద్ధ ప్రాతిపదికన విద్యుత్తును పునరుద్ధరించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఏపిఈపీడీసీఎల్ నుంచి అధికారులతో పాటు 906 మంది సిబ్బంది 90 బృందాలుగా విద్యుత్ ను పునరుద్ధరించెందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. ఏపిఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి క్షేత్రస్థాయిలో నిరంతరంగా పర్యటిస్తూ ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ.. సిబ్బంది కి అవసరమైన సూచనలిస్తూ విద్యుత్ పునరుద్ధరణ పనులను త్వరతగతిన పూర్తి చేస్తున్నారు. ఉదయం కొల్లిపర సెక్షన్‌లో అధికారులతో సమీక్షించిన సీఎండీ పృథ్వీతేజ్ అనంతరం 11%ఎజ% గాజులలంక ఫీడర్ పరిధిలోని పెసరలంక, ఆవులవారిపాలెం, 33 కెవి భట్టిప్రోలు ఫీడర్, మోపిదేవి సెక్షన్ పరిధిలోని బొబ్బరలంక గ్రామం, 11కెవి అజిత్‌సింగ్ నగర్ ఫీడర్, 11కెవి తమ్మిన దుర్గా నగర్ ఫీడర్, సింగ్ నగర్ సెక్షన్, 11కెవి లోనా ఫీడర్, ఏఎస్ఆర్ నగర్ భారతమాత ఫీడర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ చర్యల పురోగతిని అధికారుల ద్వారా తెలుసుకొని విద్యుత్ సరఫరా ను పునరుద్ధరించేందుకు సిబ్బందికి ఆదేశాలిచ్చారు. స్వల్పకాలంలో విద్యుత్ సరఫరా ను పునరుద్ధరించిన సిబ్బందిని, అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని వినియోగదారులు ప్రసంశించారు.

## పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యం

**గద్యగుడ అంగన్వాడి సెంటర్లో పౌష్టికాహార మాసోత్సవాలు**

అరకులోయ, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని గద్యగుడ అంగన్వాడి కేంద్రంలో బుధవారం పౌష్టికాహార మాసోత్సవాలు జరిగాయి. సుంకరమెట్ట సెక్టార్ పరిధిలోని కొత్త బల్లు గూడ, సుంకరమెట్ట పంచాయతీ లోని 20 అంగన్వాడి సెంటర్లకు సంబంధించిన అంగన్వాడి కార్యకర్తలు, బాలింతలు, గర్భిణీలు లతో కలిసి గద్యగుడ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిటిసి లక్ష్మి మాట్లాడుతూ,స్థానికంగా దొరికే కూరగాయలతో మెరుగైన ఆరోగ్యం లభిస్తోందన్నారు .అలాగే గిరిజన సాంప్రదాయ వంటకాలు తీసుకోవడం వల్ల మంచి ఆరోగ్యం కలుగుతుందన్నారు. రాగి, సామలు, ఆకుకూరలు, ,రాజ్మా,చిక్కుళ్ళు, బెండకాయలు, గోంగూర, వంటి వి వాడకంతో పాటు అంగన్వాడి సెంటర్ లో దొరికే పౌష్టికాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, తద్వారా గర్భిణీలు,బాలింతలు, రక్తహీనత నుంచి బయటపడవచ్చు అని ఆమె అన్నారు. ఇంటి పెరటిలో అన్ని రకాల కూరగాయలు సాగు చేసుకోవచ్చని ఆమె సూచించారు. గర్భిణీలు,బాలింతలు ఎటువంటి ఆహారం తీసుకుంటే తల్లి బిడ్డల ఆరోగ్యం బాగుంటుందో అన్నది సంపూర్ణంగా అవగాహనపరిచారు. గద్య గూడ అంగన్వాడి కార్యకర్త పొద్దు లలిత కుమారి ఆధ్వర్యంలో జరిగిన పౌష్టికాహార మాసోత్సవాల్లో కొర్రగూడ,సుంకరమెట్ట పంచాయితీల అంగన్వాడీలు, కార్యకర్తలు జ్యోతి, వెంకటలక్ష్మి లు అవగాహనపరిచారు. ఈ కార్యక్రమంలో సుంకరమెట్ట సెక్టర్ లోని 20 అంగన్వాడీ కేంద్రలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు..

## బాలిక ఆత్మహత్య..లైంగిక దాడి కేసులో యువకునికి 20 ఏళ్ళ జైలు

**రూ.50 వేల జరిమానా... - సంచలన తీర్పునిచ్చిన న్యాయమూర్తి**

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



బాలికపై శారీరకంగా లైంగిక దాడి చేసి ఆమె ఆత్మహత్యకు కారణమైన యువకునికి 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ నగరంలోని ఫోక్సో కోర్టు న్యాయమూర్తి జి ఆనంది బుధవారం సంచలన తీర్పునిచ్చారు. జైలు శిక్షతో పాటు రూ.50 వేల రూపాయల జరిమానా చెల్లించాలని, లేనిపక్షంలో అదనంగా ఏడాది పాటు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. బాధితురాలి కుటుంబ సభ్యులకు రూ.1,50,000 చెల్లించాలని, ప్రభుత్వం తరపున రూ.3 లక్షలు కూడా ఇవ్వాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసెక్యూటర్ కరణం కృష్ణ అందించిన వివరాల ప్రకారం, మృతురాలు(13) తమ కుటుంబ సభ్యులతో దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని గల్లవారిపల్లెలోని ప్రణయ్ అపార్ట్మెంట్లో ఉంటూ. నడిపూరు ప్రభుత్వ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతుండేది. ఆమె తండ్రి సత్యం విజయనగరం జిల్లా పాత పాలవలస నివాసి. నేరం జరగడానికి నాలుగేళ్ల ముందు విశాఖలోని దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రణయ అపార్ట్మెంట్లో సత్యం వాచ్మెన్ గా చేరాడు. ఎదురుగా ఉన్న ఆదిత్య రెసిడెన్సీలో దిగుమర్తి నరేష్(28) అనే యువకుడు కార్పెంటర్ పని చేస్తుండేవాడు . అదే అపార్ట్మెంట్లోని మొదటి అంతస్తులో 101 గది తీసుకుని ఉండేవాడు. ఈ నేపధ్యంలో బాలికకు, నరేష్ కి మధ్య పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం శారీరక సంబంధానికి దారితీసింది. నరేష్ తరచూ బాలికతో లైంగిక దాడికి పాల్పడేవాడు. 2021 అక్టోబరు ఐదో తేదీన అర్ధరాత్రి నరేష్ ఫోన్ చేయడంతో బాలిక అతని రూమ్ కి వెళ్ళింది. అక్కడ బాలికపై నిందితుడు లైంగిక దాడి చేసి, నరేష్ ఆమెని రూములో ఉంచాడు. ఈ లోపు బాలిక తండ్రి కూతురు కనిపించలేదంటూ వెతకడం ప్రారంభించాడు. విషయాన్ని గమనించిన నరేష్ బాలికను వెనుక భాగం నుంచి ఇంటికి వెళ్లి పోవాలని హెచ్చరించాడు. అయితే తల్లిదండ్రులకు భయపడిన బాలిక ఆదిత్య అపార్ట్మెంట్ మేడ పైకి వెళ్లి అక్కడి నుంచి కిందకు దూకేసింది. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. బాధితురాలు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి సత్యం ఫిర్యాదు మేరకు దువ్వాడ పోలీసులు ఐపీసీ376, ఫోక్సో చట్టం సెక్షన్ 12 కింద అప్పటి సీఐ పీ లక్ష్మి కేసు నమోదు చేశారు. ఏసీపి శిరీష కేసు దర్యాప్తు చేసి నేరాభియోగపత్రాన్ని దాఖలు చేశారు. కేసులో కీలకమైన సాంకేతిక నివేదికలు, వైద్య నివేదికలు ప్రధాన ఆధారాలుగా నిలిచాయి. దర్యాప్తులో 54 మంది సాక్షులను పోలీసులు ఛార్జ్ సీట్లో పేర్కొన్నారు. ఇందులో ప్రాసిక్యూషన్ 33 మంది సాక్షులను విచారించారు. పూర్తి సాంకేతిక పరిజ్ఞానంతో కేసుని దర్యాప్తు చేయగా నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పునిచ్చారు. నిందితులకు శిక్ష పడే విధంగా కృషిచేసిన పోలీస్ యంత్రాంగాన్ని పలువురు ఈ సందర్భంగా అభినందించారు.

## ఫార్మసిస్ట్ కు, శానిటరీ వర్కర్ కు షోకాజ్ నోటీసులు

**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

పాడేరు, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న శానిటరీ వర్కర్ కు, ఫార్మసిస్టుకు శోకారి నోటు అసలు జారీ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ డి ఎం %ఉ% హెచ్ ఓ డా. జమాల్ భాషను ఆదేశించారు. హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాజరు పట్టి, స్టాక్ రిజిస్టర్, ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు. అదేవిధంగా రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పారిశుధ్య నిర్వహణ, మందుల పంపిణీ కేంద్రాలను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవడం పట్ల శానిటరీ వర్కర్ పై మండిపడ్డారు. అదేవిధంగా మందులు అస్తవ్యస్తంగా పడేయడం పట్ల అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్ వారిద్దరికీ శోకజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ముందుగా గడుకుపల్లి అయితే దగ్గరకు చేరుకున్న కలెక్టర్ అక్కడ స్థానికంగా ఇసుకను అనుమతి లేకుండా త్రవ్వటం చూసి, అక్కడికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఇసుక త్రవ్వటానికి అనుమతి ఉందని అక్కడ నుండి మాత్రమే త్రవ్వాలని సూచించారు. అనంతరం నక్కపల్లిలో నిర్మించనున్న ఈఎంఆర్ఎస్ పాఠశాల స్థలాన్ని సందర్శించి, ఆ స్థలం లోపల గా ఉండటం పట్ల ప్రధాన రహదారిని ఆనుకొని స్థలం ఇస్తే పాఠశాల నిర్మాణం చేపడతామని రైతులను విజ్ఞప్తి చేశారు. రైతులు అందుకు సమ్మతిస్తూ, గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. అనంతరం గిరిజన సంక్షేమబాలుర పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో అమలు చేస్తున్న మెనూ, విద్యా బోధనపై విద్యార్థులతో ఆరా తీశారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. ఈ పర్యటనలో హుకుంపేట తహసిల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్




భీమునిపట్నం సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

స్థానిక చిట్టివలస జిల్లా పరిషత్ బాలికల, బాలుర, ఉన్నత పాఠశాల లను బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ హరీంద్ర ప్రసాద్ సందర్శించారు.6వ,10వ, తరగతి చదువుతున్న విద్యార్థులను వారు చదువుతున్న పాఠ్యాంశాల పై పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. చిప్కో మూమెంట్, సోలార్ సిస్టంపై విద్యార్థులకు ఉన్న అవగాహన పైన విద్యార్దులను అడిగి తెలుసుకోన్నారు.అదేవిధంగా రాజ్యసభ, లోక్ సభ కు సంబందించిన అంశాలను చట్టాలు చేయడానికి వాటిని అమలు చేయడానికి ఉన్న తేడాలను తెలియ జేశారు.ప్రభుత్వం కొత్తచట్టాలు అమలు ఏవిధంగా ఉంటాయో దిశా చట్టం,సివిల్ సప్లై,జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పలు అంశాల పై విద్యార్దులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజన పథకం అమలుపై ప్రభుత్వ మెనూ ప్రకారం ఇస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు తదుపరి అంగన్వాడి కేంద్రానికి వెళ్లి పరిశీ లించారు.ఆయన వెంట జిల్లా విద్యాశ్ఖాధికారిణి చంద్రకళ,భీమిలి మండల తహ శీ ల్దార్,%వీణఉ%, మరియు మండల విధ్యా శాఖ అధికారిణి లు(1%ఉ2)ూఎ% స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు.

## కెజీబీవీ లో పని చేస్తున్న జేఎంస్కూల్ టీచర్లు ను కొనసాగించాలి:

**మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ కి వినతి:**

పాడేరు, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో కేజీబీవి జేఎ ఎస్ మరియు స్కూల్ సిబ్బంది తమ సమస్యలు పరిష్కారం చెయ్యాలని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. పాడేరు డివిజన్ పరిధిలో కేజీబీవీలో జేఎ ఎస్‌గా ఆరుగురు సి ఆర్ టి లాగ నలుగురు పని చేస్తున్నాం అని నేటి వరకు మాకు విధుల్లో తీసుకోలేదని దీని వల్ల ఒక పక్క విద్యార్థులు ఇంకో పక్క నిరుద్యోగులుగా జేఎ ఎస్ మరియు స్కూల్ టీచర్లు ఇబ్బందిగా గురి అవుతున్నాం అని ప్రభుత్వం వెంటనే స్పందించి మాకు న్యాయం చేయాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ని కోరారు. ఈ సందర్భం గా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు తో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం అని కేజీబీవి సిబ్బందికి భరోసా ఇస్తూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తో పాటు టీడీపీ సర్పంచులు బాకూరు వెంకట రమణ రాజు పాంగి పాండు రంగ స్వామి హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న యూనిట్ ఇంచార్జీలు కళావతి అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## ఎందరో ఉత్తమ గురువులు.. అందరికి వందనాలు...!

### మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులు వీరే... నేడు గురుపూజోత్సవం



కొయ్యూరు, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

'ఎందరో ఉత్తమ గురువులు, వారందరికీ వందనాలు' అంటూ గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించేందుకు మండల ఉపాధ్యాయులు సమాయత్తమవుతున్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని గిరిజన భవన్ లో కార్యక్రమ నిర్వహణకు ఏర్పాట్లు చేసారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన గడుతూరు వెంకటేశ్వరరావు (ఎంపీపీ ఎస్, డి. నిమ్మలపాలెం), జల్లి లక్ష్మి ( జిపిఎస్ టి డబ్ల్యు,అంతాడ ), పోతురాజు మురళీకృష్ణ ( ఎంపీపీ ఎస్, నూకరాయి తోట ), లోతా శ్రీరామలక్ష్మి ( జిపిఎస్,ఆర్. కంటారం ), వసపరి లీలావతి( జిపిఎస్, పి. మాకవరం ), శ్యామల శకుంతల ( ఎంపీపీ ఎస్, కంటారం), దూసరి నాగమణి( ఎంపీపీ ఎస్, చింతలపూడి ), గొల్లపల్లి రాజశేఖర్( ఎంపీపీ ఎస్, ముక్కుడుపల్లి ) లను సన్మానించేందుకు మండల ఉపాధ్యాయ దినోత్సవ కమిటీ ఏర్పాట్లు చేశారు.

## హెల్మెట్ ధరించని 149 మంది వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్

మాధవధార, సెప్టెంబర్, 04,ప్రభాతవార్త



పోలీస్ శాఖ వారు నిర్వహించిన తనిఖీలలో భాగంగా హెల్మెట్ ధరించకుండా వాహనం నడుపుతున్న 149 మంది వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడం జరిగిందని, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడిపిన 227 మంది వారిపై పోలీస్ శాఖ వారు కేసులు నమోదు చేయడం జరిగిందని ఉప రవాణా కమీషనర్ రాజరత్నం అన్నారు.హెల్మెట్ ధరించని 149 మంది వాహనదారుల యొక్క డ్రైవింగ్ లైసెన్సు లను తాత్కాలిక రద్దు కొరకు రవాణా శాఖకు పంపడం జరిగిందని వాటిలో 143 మంద డ్రైవింగ్ లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని, ప్రతి రోజు తనిఖీలు నిర్వహించబడతాయని,ద్వి చక్ర వాహనం నడిపిన వారు మరియు వెనుక కూర్చున్న వాడు హెల్మెట్ ధరించాలి అని అలా ధరించక పోతే వారిద్దరి డ్రైవింగ్ లైసెన్స్ లు తాత్కాలికంగా రద్దు చేయడం జరుగుతుందని అన్నారు.

## ఏడుగురు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక..

రాజవొమ్మంగి సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏడుగురు ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపిక అయ్యారని రాజవొమ్మంగి మండల విద్యాధికారి. కె.వి.వి సత్యనారాయణ దొర తెలిపారు. పాడేరులో జరిగే కార్యక్రమంలో జిల్లా స్థాయి ఉత్తమ పురస్కారాలను నలుగురు ఉపాధ్యాయులు అందుకొనున్నారు. సింగంపల్లి ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం. పి.సుబ్రమణ్యేశ్వరి, దూసరపాము ఎంపీపీ పాఠశాల హెచ్.ఎం. సత్యవతి, లబ్బర్తి లూథరన్ స్కూల్ టీచర్ జాన్ మిల్టన్, శ్రీరామ్ నగర్ జిపిఎస్ పాఠశాల టీచర్ పుల్లి సత్యనారాయణ లు ఉత్తమ పురస్కారాలను జిల్లా కలెక్టర్ , జిల్లా విద్యాధికారి చేతులు మీదుగా అందుకోనున్నారు. రంపచోడవరం ఐటిడిఎ లో డివిజన్ స్థాయిలో రాజవొమ్మంగి ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం. ఎం. రాజదినకర్, రాజవొమ్మంగి జడ్ పి పాఠశాల ఉపాధ్యాయులు టి.బొజ్జయ్య, ఏ.బి కాలనీ ఎంపీయూపీ పాఠశాల ఉపాధ్యాయులు జె. లోవరాజు ఉత్తమ పురస్కారాలను అందుకోనున్నట్లు యం.ఇ. ఓ కె.వి.వి సత్యనారాయణ, యం.ఇ. ఓ.2 టి. సూరయ్యరెడ్డి వెల్లడించారు.

## బదిలీపై వెళుతున్న ముగ్గురు ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్స్ కు సన్మానం



రాజవొమ్మంగి సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల ఉపాధిహామీ కార్యాలయ పరిధిలో పనిచేసి అడ్డతీగల మండలానికి వెళ్తున్న ముగ్గురు టెక్నికల్ అసిస్టెంట్స్ సన్మాన కార్యక్రమం బుధవారం రాజవొమ్మంగి ఉపాధి హామీ కార్యాలయంలో ఏ. పి.ఓ సురేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్లు సుబ్బారెడ్డి, పెంటన్నదొర, శ్రీనివాస్ రెడ్డి లను ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ. పి.ఓ సురేష్ కుమార్, టి.ఏ లు, బిఎఫ్ టీలు, ఫీల్డ్ అసిస్టెంట్స్, మేట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు ఘనంగా సత్కరించారు. శాలువాలను కప్పి నూతన వస్త్రాలుతో సన్మానించారు. మండలంలో గల ఉపాధిహామీ సిబ్బందితో పనిచేసిన కాలంలో అనుభూతి లను ముగ్గురు టి.ఏ లు వెల్లడించారు. ఇదే తరహాలో అడ్డతీగల మండలంలో పని చేసి మంచి పేరుని పొందాలని ఎంపీడీఓ యాదగిరేశ్వరరావు అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరేశ్వరరావు, ఏ. పి.ఓ సురేష్ కుమార్, టి.ఏ. లు, ఫీల్డ్ అసిస్టెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్లు , మేట్లు పాల్గొన్నారు.

## వినాయక మట్టి ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు:

పాడేరు, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



మోద కిరణ్ మణికంఠ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడు పంపిణి కార్యక్రమానికి పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు ముఖ్య అతిథిగా హాజరై భక్తులకు వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశారు. పర్యావరణం పరిరక్షణకు అందరూ మట్టి వినాయకుడినే పూజించాలని ఎమ్మెల్యేవిశ్వేశ్వరరాజు సూచించారు.ఈ కార్యక్రమం లో శ్రీ మోద కొండమ్మ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబునాయుడు,మోద కిరణ్ మణికంఠ అన్నదాన ట్రస్ట్ చైర్మన్ శివాజీ శ్రీనివాస్ కుమార్,ఆలయ కమిటీ సభ్యులు బోనంగి రమణ, మాజీ ఎం పి పి రమణ మూర్తి,స్థానిక కొండలరావు,సుబ్రమణ్యం,కారం దేముడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బాగా చదివే విద్యార్థులకు ఆర్థిక సహాయం

భీమునిపట్నం సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



స్థానిక ఒకటవ వార్డు, జి వి యం సి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట నందు స్వచ్ఛతా పక్వాడ లో భాగంగా ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో తల్లిదండ్రులతో పాటు స్థానిక నాయకులు కూడా విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ యువత నాయకుడు గోనే నాగరాజు తన సొంత డబ్బులతో పాఠశాలకు స్కాలర్ షిప్ ఏర్పాటు చేశారు. ప్రతి నెల పాఠశాలలో బాగా చదివే పేద విద్యార్థులకు తన వంతుగా 500 రూపాయలు చొప్పున సహాయమందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ కమిటీ వైస్ చైర్మన్ పందిరి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు గోరే చంద్రమౌళి,తమ్మిన అశోక్, దొంతల పైడిరాజు, పందిరి నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

## రూ.7.60 లక్షల వ్యయంతో ఆధునికరించిన పాఠశాలలో భవనాలను ప్రారంభించిన ప్రాజెక్టు అధికారి అభిషేక్:

పాడేరు, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



మండలంలోని వంజంగి హిల్స్ పర్యాటక నిధులు రూ .7.60 లక్షల వ్యయంతో ఆధునికరించిన మూడు ప్రాథమిక పాఠశాల భవనాలను ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి .అభిషేక్ బుధవారం ప్రారంభించారు. వంజంగి పంచాయితీ కొత్తవలస గ్రామంలో రు.2.80 లక్షల వ్యయంతో ఆధునీకరించిన గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల భవనం, ఎస్ కొత్తూరులో రు.2.40 లక్షలు, కాడెలి పంచాయితీ వలసపల్లి రు.2.40 లక్షల వ్యయంతో ఆధునికరించిన పాఠశాల భవనాలను ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో పాడేరు ఎంపీడీఓ కె.సాయి నవీన్, తహసిల్దార్ వి. త్రినాథరావు, ఎంఈఓ సరస్వతి, వంజంగి సర్పంచ్ పంతాల బొంజు బాబు, లగిసపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ , ఎంపిటిసి లక్ష్మీ రామకృష్ణ పాత్రుడు , వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాయకరావుపేట సర్కిల్ సిఐ గా బాధ్యతలు చేపట్టిన అప్పన్న

నక్కపల్లి, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



పాయకరావుపేట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జి.ఎన్ అప్పన్న బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ సిఐ గా పని చేసిన అప్పలరాజు బదిలీ కావడంతో పాయకరావుపేట నియోజకవర్గ ఎస్. రాయవరం మండలంలో సిఐ గా విధులు నిర్వహించిన అప్పన్న పాయకరావుపేట సిఐ గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ అప్పన్న ఎస్ఐ గా కూడా బాధ్యతలు నిర్వహించారు. విధి నిర్వహణే ధ్యేయంగా బాధ్యతగా పనిచేసే అధికారిగా అప్పన్నకు మంచి పేరు ఉంది. ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా సమస్యల పరిష్కారంలో పోలీస్ స్టేషన్ కు న్యాయం కోసం వచ్చే వారికి అప్పన్న పాయకరావుపేట స్టేషన్ కు సిఐగా బాధ్యతలు స్వీకరించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా అప్పన్న మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేస్తానని చెప్పారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని చిన్నచిన్న తగాదాలకు పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని ప్రజల పట్ల అవగాహన కల్పించేందుకు అన్ని గ్రామాల్లో పర్యటిస్తానని తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ అప్పన్న మండలానికి చెందిన పలువురు అభినందించారు.

## మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కంచరపాలెం సిఐ సిఐ ఎస్ భాస్కరరావు తెలిపారు. ఈ మేరకు కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధి జ్ఞానాపురం రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ 8 లో సి.ఆర్.పి.ఎఫ్ సిబ్బంది, కంచరపాలెం పోలీసులు సంయుక్తంగా బుధవారం స్నిఫర్ డాగ్స్ స్క్వాడ్ తో విస్తృత తనిఖీలు చేపట్టారు. నగరం నుండి అన్ని వైపుల మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దృష్టి సారించామని సిఐ భాస్కరరావు తెలిపారు. ప్రజలు మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన సమాచారం అందించాలని, సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని సిఐ స్పష్టం చేశారు.

## పేపర్ బాయ్ షాబీర్ కు శబరి ప్రెస్ క్లబ్‌లో ఘన సన్మానం

చింతూరు, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



గత 25 సంవత్సరాలుగా ఏపీ ఒరిస్సా ఛత్తీస్గఢ్ లో వివిధ రకాల దినపత్రికలను పాఠకులకు అందజేస్తూ పేపర్ బాయ్ గానే కొనసాగుతున్న షాబీర్ కు, బుధవారం అంతర్జాతీయ పేపర్ బాయ్ దినోత్సవం సందర్భంగా శబరి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో చింతూరు లో పాత్రికేయులు షాబీర్ ను ఘనంగా సన్మానించారు. ప్రెస్ క్లబ్ సభ్యులు ముందుకు వచ్చి రూపాయలు నగదును ఏదిరు సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎస్.కె మస్తాన్ జానీ కార్యదర్శి సత్య పాత్రికేయులు ఎంబి దాని నక్కారవి నరేష్ ప్రకాష్ నాగరాజు బంటి,బీజేపీ నాయకులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరద సహాయక చర్యల్లో నిమగ్నమైన జీవీఎంసీ అధికారులు ,ఉద్యోగులు .



విశాఖపట్నం,సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వరద సహాయక చర్యల్లో పాల్గొనేందుకు జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు మంగళవారం అర్ధరాత్రి విజయవాడకు చేరుకొని బుధవారం వరద ముంపు ప్రాంతాల్లో పాల్గొని ప్రజలకు సేవలు అందిస్తున్నారని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ బుధవారం విజయవాడ నుండి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.విజయవాడ 64 వార్డులో "నున్న" ప్రాంతం వద్ద గల కండ్రేగ ప్రదేశాలలో వరదల్లో చిక్కుకున్న ప్రజలకు ఆహార ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ జీవీఎంసీ ఉద్యోగులతో పంపిణీ చేసే కార్యక్రమాన్ని జీవీఎంసీ కమిషనర్ గా తాను స్వయంగా నిర్వహిస్తు పర్యవేక్షణ చేస్తున్నానని ఆయన తెలిపారు. జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు విజయవాడలో గల 20వ వార్డు నుండి 64వ వార్డు వరకు పలుచోట్ల ప్రజలకు అందించే సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నారని, సహాయక చర్యల్లో ఇబ్బందులు కలుగకుండా ఉద్యోగులకు, అధికారులకు మధ్య సమాచారం నిమిత్తం జీవీఎంసీ వైర్లెస్ వాకి టాకీ సెట్ ల ద్వారా సమాచారాన్ని అందించడంలో సులభతరం చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. తనతో పాటు చైల్డ్ వెల్ఫేర్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి కూడా వరద ముంపు ప్రాంతాల్లో ఆహార పొట్లాలు పంపిణీ కార్యక్రమంలో సేవలందిస్తున్నారని కమిషనర్ తెలిపారు.

## డెంగ్యు మృతిపై జిజిహెచ్‌లో విచారణ జరిపిన జేసి

పాడేరు, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



ఇటీవల డెంగ్యు తో ఇద్దరు మృతి చెందడం పట్ల జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సీరియస్ అయ్యారు. డెంగ్యు, మలేరియా వ్యాధుల నివారణకు స0బంధించి మంగళవారంనిర్వహించిన సమీక్షలో రాజవొమ్మంగి సి హెచ్ సి, పాడేరు జిజీహెచ్ ఫరిధిలో డెంగ్యు తో ఇద్దరు మృతి చెందినట్లు తెలుసుకున్న కలెక్టర్ వెంటనే సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ ను పాడేరు మృతి పట్ల, రాజవొమ్మంగి మృతి పట్ల రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం ను వారి కుటుంభ సభ్యులు, ఆసుపత్రి సిబ్బందితో విచారణ జరిపి నివేదిక అందజేయాలని ఆదేశించిన విషయం విదితమే. ఈ నేపధ్యంలో సంయుక్త కలెక్టర్ డా. ఎం.జే. అభిషేక్ బుధవారం పాడేరు సర్వజన ఆసుపత్రిలో విచారణ జరిపారు. విచారణ నివేదికను కలెక్టర్ కు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ పర్యవేక్షకులు డా.విశ్వ మిత్ర, డిఎంహెచ్ఓ డా. జమాల్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిపాక వీరాయిగూడెం గ్రామాల మధ్య రాకపోకలు బంద్..



ఎటపాక, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

మండల పరిధిలోని నెల్లి పాక వీరా యి గూడెం గ్రామాల మధ్య గోదావరి వరదలు వల్లన రాకపోకలు బంద్ అయ్యాయి.వీరాయిగూడెం గ్రామ ప్రజలు ముప్పై ఐదు అడుగులు వరద నీరు వచ్చిందంటే బాహ్య ప్రపంచం తో సంబంధాలు తెగిపోతాయి..నెల్లిపాక గ్రామం వెళ్ళటానికి దారి ఉండదని రోడ్డు మునిగి పోతుందని గ్రామ వాసులు వాపోతున్నారు..నిత్యవసర సరుకులకు, దూర ప్రయాణాలకు,వ్యవసాయ పనులకు,చదువులకు వెళ్ళడానికి ఇది ప్రధాన మార్గం. తమ గ్రామంతో పాటు బొట్ల కుంట గ్రామ ప్రజలు కూడా ఇదే మార్గం. రెండు గ్రామాల ప్రజలకు వరదలు వస్తే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.నెల్లిపాక వీరాయిగూడెం గ్రామాల మధ్య ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా తక్షణమే పడవను ఏర్పాటు చెయ్యాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ గా డి.దీనబంధు భాద్యతలు స్వీకరణ:

పాడేరు, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



పాడేరు పోలీస్ ఇన్ స్పెక్టర్ గా డి.దీనబంధు బుధవారం భాద్యతలు స్వీకరించారు.ఈయన విశాఖ రేంజ్ విఆర్ ఓ లు ఉంటూ పాడేరు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి ట్రాఫిక్ సమస్యపై మరియు చెడు వ్యసనాలు కు యువత దూరంగా ఉండాలని డి.దీనబంధు తెలిపారు.

## ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు,, విద్యార్థులు తల్లిదండ్రులు



### వార్త కదనానికి స్పందించిన ఎంఎల్ఏ శిరీష దేవి...

రంపచోడవరం సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల లోకి విద్యార్థులు వెళ్లలేని పరిస్తితి అనే శీర్షిక కి స్పందించిన రంపచోడవరం ఎంఎల్ఏ శిరీష దేవి భర్త విజయ్ భాస్కర్ . ఎన్నాళ్ళ నుండో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు ఎంఎల్ఏ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి విద్యార్థులు సమస్యలు తీర్చడం తో విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఎల్ఏ శిరీష భర్త విజయ్ భాస్కర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు తీరుస్తున్న ఎంఎల్ఏ దొరకడం మా అదృష్టం అని తెలిపారు.

## ఆశ్రమోన్నత పాఠశాలను ప్రత్యేకాధికారి తనిఖీలు

రాజవొమ్మంగి సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలను మండల ప్రత్యేకాధికారి ఇ. జాన్ రాజ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోతరగతి విద్యార్థులు వ్రాస్తున్న పరీక్షపత్రాలను ఆయన చూసి విద్యా ప్రమాణాలను పరిశీలించారు. వంటశాల పడిపోయేలా ఉందని హెచ్.ఎం. దినకర్ ప్రత్యేకాధికారి దృష్టికి తెచ్చారు. ఈకార్యక్రమంలో హెచ్.యం.దినకర్, ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, యం.ఇ. ఓ లు కె.వి.వి.సత్యనారాయణ, సూరయ్యరెడ్డి, ఉపాధ్యాయులు యం.కృష్ణ, వజ్రపు చిన్నబ్బాయి పాల్గొన్నారు.

## ముంపు గ్రామాల్లో ఐఎఎస్,ఐపిఎస్ అధికారుల సుడిగాలి పర్యటన



వి.ఆర్.పురం, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

మండలంలోని శబరి,గోదావరి వరద ముంపు గ్రామాల్లో బుధవారం చింతూరు ఐటిడిఎ పిఒ అపూర్వ భారత్ ఐఎఎస్, రంపచోడవరం ఐటిడిఎ పిఒ కల్పశ్రీ ఐఎఎస్, చింతూరు ఎఎస్ పి పంకజ్ కుమార్ మీనా ఐపిఎస్ లు సుడిగాలి పర్యటన చేశారు. జలదిగ్బంధనం లో చిక్కుకున్న చింతరేవుపల్లి, అన్నవరం తదితర గ్రామాల వెంబడి పర్యటించారు. వరద పట్ల ప్రజలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారు భరోసా ఇచ్చారు.పర్యటనలో చింతూరు సిఐ దుర్గాప్రసాద్, ఎటపాక సిఐ కన్నపు రాజు,స్థానిక స్థానిక తహసీల్దార్ సుబ్బారావు, ఎంపిడిఒ ఫణీంద్ర, ఎస్ఐ సత్యనారాయణ, చింతూరు ఎస్సై శ్రీనివాసరావు, తదితర పోలీస్ సిబ్బంది వివిధ శాఖల అధికారులు.

## మెనూ సక్రమంగా అమలు చేయడం లేదంటూ

## రోడ్డెక్కిన కిలగాడ కేజీబీవీ విద్యార్థినులు......



ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల కిలగాడ కేజీబీవీ పాఠశాలలో మెనూ సక్రమంగా అమలు చేయడం లేదంటూ కిలగాడ కేజీబీవీ విద్యార్థినులు బుధవారం రోడ్డెక్కి రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు.మెనూ సక్రమంగా అమలు చేయాలని అడిగితే ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ భయభ్రాంతులకు గురి చేస్తున్నారంటూ కేజీబీవీ విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ జ్యోతి నిత్యం ఇబ్బందులు పెడుతూ నరకం చూపిస్తున్నారు అంటూ విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం సరైన భోజనం పెట్టడం లేదని నెల రోజుల నుండి ఉప్పులేని కూరలు పెడుతూ ఉండడంతో వాటిని తినలేక ఆకలితో ఉండలేక తామంతా అర్ధాకలితో ఉంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమను ఇబ్బందులకు గురిచేస్తున్న కేజీబీవీ ప్రిన్సిపల్ జ్యోతి, అకౌంటెంట్ పుష్ప వీరిద్దరిని తక్షణమే మార్చేసి వారి నుండి తమకు విముక్తి కలిగించాలంటూ కిలగాడ కేజీబీవీ విద్యార్థులు బుధవారం ముంచంగిపుట్ నుండి పెదబయలు వెళ్లే మార్గంలో గల ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఉడికి ఉడకని అన్నం , రుచి పచీ లేని కూరలు ఇదేమిటని ప్రశ్నిస్తే ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ భయభ్రాంతులకు గురి చేయడం దీంతో దిక్కు తోచని పరిస్థితుల్లో ఏది పెడితే అది తింటూ వచ్చిన విద్యార్థినిలు ఎంతకాలం మాకీ అవస్థలు అనుకున్న విద్యార్థినిలు రోడ్డెక్కితే గాని తమ సమస్యలు పరిష్కారం కావనుకున్న విద్యార్థినులు ఈ నిర్ణయానికి వచ్చారు. వారం రోజులుగా అర్ధాకలితో విద్యార్థినిలు కడుపు మండి చివరకు రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. ముంచంగిపుట్టు మండలంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 274 మంది విద్యార్థినిలు మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదంటూ తరగతులు బహిష్కరించి బుధవారం కిలగాడ జంక్షన్ వద్ద రోడ్డుపై బైఠాయించి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. మెనూ సక్రమంగా అమలు చేయడం లేదని అన్నం సరిగ్గా ఉడకడం లేదని, ఉప్పులేని కూరలు తినలేక పోతున్నామని, మాకు ప్రిన్సిపల్ జ్యోతి అకౌంటెంట్ పుష్పాలు వద్దంటూ పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ వారం రోజులుగా సరైన భోజనం పెట్టడం లేదని రుచి పచీ లేని పెడుతున్నారని వాటిని తినలేక అర్ధాకలితో ఉంటున్నామని, మెనూపై ప్రశ్నిస్తే దురుసుగా ప్రవర్తిస్తూ తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడం, మరుగుదొడ్ల సమస్యతో నిత్యం అవస్థలు పడుతున్నామని తనిఖీల పేరుతో వచ్చే మండల స్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి అధికారుల మాతో మాట్లాడకుండానే ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ తో మాట్లాడి భోజనం చేసి వెళ్ళిపోతున్నారని వారన్నారు. నా సమస్యలు వినేది పట్టించుకునేది ఎవరు లేకపోవడంతో తమ సమస్యలు పరిష్కారానికి రోడ్ ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు వాపోయారు. మా ఇబ్బందులను తల్లిదండ్రులకు చెప్పవద్దంటూ ఉపాధ్యాయులు పలుమార్లు బెదిరిస్తున్నారని విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేశారు. కచ్చితంగా ప్రిన్సిపల్ జ్యోతిని అకౌంటెంట్ పుష్పని తక్షణమే మార్చేసి వారి నుండి తమకు విముక్తి కలిగించాలని లేకుంటే తామంతా పాఠశాలను విడిచిపెట్టి ఇళ్లకు వెళ్లిపోతామని జిల్లా కలెక్టర్ వస్తే తమ బాధలు చెప్పుకుంటామంటూ జిల్లా కలెక్టర్ వచ్చేవరకు ఆందోళన విరమించేది లేదంటూ విద్యార్థినిలు రోడ్డుపై భీష్మించు కూర్చున్నారు. ప్రిన్సిపల్ జ్యోతి తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు వచ్చి ఆందోళన విరమించి పాఠశాలకు వెళ్లాలని వారు కోరినప్పటికీ విద్యార్థినులు ఆందోళన విరమించలేదు. సిపిఎం మండల నేతలు కొర్రా. త్రినాద్, ఎం ఎం శ్రీను లు విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపి సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ విషయం తెలుసుకున్న ముంచంగిపుట్టు ఎంపీడీవో కిరణ్ కుమార్, ఎస్సై కే. రవీంద్ర లు అక్కడకు చేరుకుని విద్యార్థినులతో చర్చలు జరిపారు ఉన్నతాధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని వారు హామీ ఇవ్వడంతో విద్యార్థినిలు ఆందోళన విరమించి పాఠశాలలకు చేరుకున్నారు. అనంతరం పాఠశాలకు వెళ్లి పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యార్థినులతో మాట్లాడి కేజీబీవీ లో పరిస్థితులపై క్షుణ్ణంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ కేజీబీవీ విద్యార్థినుల సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని రానున్న రోజుల్లో విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రిన్సిపల్, ఉపాధ్యాయులతో మాట్లాడడం జరిగిందని పాఠశాల పరిస్థితులపై ఉన్నతాధికారుల దృష్టికి సైతం తీసుకువెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ విషయంపై ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడం జరుగుతుందని అప్పుడప్పుడు సరుకులు రావడం ఆలస్యం అయితే చిన్నచిన్న ఇబ్బందులు వస్తున్నాయని విద్యార్థినులను తాము జాగ్రత్తగా చూసుకుంటున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, మండల విద్యాశాఖ అధికారి కృష్ణమూర్తి సీఆర్పీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

అరకులోయ, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త




అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాలకు చెందిన జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ నేడు పర్యావరణం చాలా కలుషితమవుతుందని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్, పాదరసం, సీసం, రసాయన రంగులు, థర్మకోల్ వంటివి వాడి తయారు చేసిన వినాయక విగ్రహాల వలన జలవనురులు కలుషితమవుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే పుష్పరాజు మాట్లాడుతూ జీవ వైవిధ్యమును నాశనం చేసే విగ్రహాల కంటే, పర్యావరణహిత వినాయకుడు మేలు అన్నారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు పి.నాగబాబు,వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను పూజించాలని, విద్యార్థులు గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు, అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్ ,పి సుందరి రాణి ,ఎస్ రాజు, బి లచ్చన్న, వి కామేష్ ,ఎస్ అప్పారావు, ఎస్ సోంబాబు, కె అంబికా బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మహిళలు, బాలికల భద్రత దృష్ట్యా ప్రత్యేక "ఉమెన్ సేఫ్టీ సెల్"

### సేఫ్టీ సెల్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

అనకాపల్లి, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త




అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆధ్వర్యంలో మహిళలు, బాలికలకు భద్రతకు ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ ను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో గౌరవ మినిస్టర్ , కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ మహిళలుగా ఉండడం ప్రత్యేకత సంతరించు కుందన్నారు. మహిళా సాధికారత సాధించేందుకు ఇటువంటి మంచి కార్యక్రమంలో భాగస్వామి అయినందుకు సెయింట్ గోబిన్ సంస్థను అభినందించారు. మహిళపై జరిగే గృహహింస, చైల్డ్ మ్యారేజ్ తదితర నేరాలను అరికట్టేందుకు మరియు ప్రజల్లో మార్పు తెచ్చేందుకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులకు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి ప్రచార పోస్టర్లను జిల్లా ఎస్పీ, సెయింట్ గోబిన్ సంస్థ ప్రతినిధులు గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి లకు అందజేశారు. జిల్లా ఎస్పీ ఎమ్.దీపిక మాట్లాడుతూ స్కూల్స్, కాలేజ్ లు, మహిళలు పనిచేసే ప్రదేశాల్లో మహిళా చట్టాలైన పోక్సో యాక్ట్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గృహహింస, సైబర్ క్రైమ్స్ తదితర చట్టాలపై ప్రచార వాహనం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలకు కౌన్సిలింగ్ నిర్వహించడం, బాధిత మహిళలకు ధైర్యాన్నిచ్చి మార్గదర్శకత్వం అందించడం జరుగుతుందన్నారు. మహిళల భద్రత సమస్యలపై ఇతర శాఖల సమన్వయంతో పనిచేయడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లాలో సున్నితమైన ప్రాంతాల్లో మహిళలు, బాలికలు వేధింపులకు, హింసకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అత్యవసర సమయాల్లో మహిళలకు, విద్యార్థిని లకు హింస మరియు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురయ్యే వారికి మహిళా పోలీసులు బాసటగా నిలిచి తక్షణ సహాయం అందించడం జరుగుతుందన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, తరచూ ఇటువంటి ఘటనలు జరిగే ప్రదేశాలు, వ్యక్తులను గుర్తించి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళా పోలీసులకు సంబంధిత నిపుణులతో శిక్షణ ఇచ్చి మహిళలకు భరోసా కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి సెయింట్ గోబిన్ సంస్థ కంప్యూటర్లు, ప్రింటర్లు తదితర సామాగ్రి కి సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా సహకారం అందించి తద్వారా మహిళలు మరియు బాలికల రక్షణకు ఇది ఎంతో ఉపయుప్తంగా ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా సెయింట్ గోబిన్ సంస్థ అచ్యుతాపురం, ప్లాంట్ హెడ్ సర్వన్ కుమార్, ప్లాంట్ హెచ్.ఆర్ మేనేజర్ శివప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, కె.లక్ష్మణమూర్తి, ఎస్.లక్ష్మణమూర్తి, వినోద్ బాబు, ఎస్సైలు రఘువర్మ, యమున, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతూరు ఏరియా ఆసుపత్రిలో

## అపెండిక్స్ శస్త్ర చికిత్స విజయవంతం

### వైద్యాధికారులకు మన్య ప్రాంతవాసులు అభినందనలు

చింతూరు, సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



చింతూరు ఏరియా ఆసుపత్రి లో బుధవారం ఒక వ్యక్తికి అపెండిక్స్ శస్త్ర చికిత్స (24 గంటల కడుపు నొప్పి) నిర్విహించారు. చింతూరు మండలం రామన్న పాలెం గ్రామానికి చెందిన పి.రవికి అపెండిక్స్ (24 గంటల కడుపు నొప్పి) రావడంతో కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్రం లోని భద్రాచలంలోని ఒక ప్రయివేటు ఆసుపత్రి కి తీసుకువెళ్ళారు. అక్కడి వైద్యులు వెంటనే ఆపరేషన్ చేయాలని సూచించారు. చేతిలో డబ్బులు లేకపోవడంతో చేసేదిలేక చింతూరు ఏరియా ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. అక్కడి వైద్యులు వెంటనే ఆపరేషన చేయాలని తెలిపారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, ఎనస్థీషియా డా. ఎంవీ కోటిరెడ్డి నేతృత్వంలో బుధవారం నాడు కూనవరం ఆసుపత్రి సూపరింటెండెంట్,జనరల్ సర్జన్ డా.మహేష్ బాబు రవికి ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. చింతూరు ఏరియా ఆసుపత్రిలో అపెండిక్స్ (24 గంటల కడుపు నొప్పి) విజయవంతంగా ఆపరేషన్ నిర్వహించినట్లు సూపరింటెండెంట్ డా.ఎం వీ కోటిరెడ్డి తెలిపారు. గతంలో ఇదే ఆసుపత్రి లో సిజేరియన్లు, ఆర్థోఫెడిక్, హిస్టక్టమీ కేసులకు ఆపరేషన్లు చేసామని, అపెండిక్స్ కేసు ఇది రెండవదని ఆయన తెలిపారు. భద్రాచలం ప్రయివేటు ఆసుపత్రి లో జరిగే ఆపరేషన్లు చింతూరు ఏరియా ఆసుపత్రి లో కూడా నిర్విహించడం ఆనందంగా ఉందని ఇందుకు ఇక్కడి స్పెషలిస్టు డాక్టర్ లు వైద్య సిబ్బంది సహకారంతోనే సాధ్యమవుతుందని తెలిపారు. పేషెంట్ రవి ఆరోగ్యం మంచిగానే ఉంన్నారు. ఈ కార్యక్రమం లో హెడ్ నర్స్ కుమారి ఆపరేషన్ థియేటర్ స్టాఫ్ కుమారి వినయ్ కనక తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ అయ్యన్న జన్మదినం సందర్భంగా 68 మొక్కలు నాటిన టిడిపి నేతలు.

నర్సీపట్నం సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం ఉత్తరవాహిని వద్ద ఉన్న శ్రీవీరవెంకట సత్యనారాయణ స్వామి దేవాలయం సమీపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 68వ జన్మదిన పురస్కరించుకొని నర్సీపట్నం టిడిపి ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ ఆధ్వర్యంలో 68 మొక్కలను టిడిపి నేతలు నాటారు. ముందుగా సత్యనారాయణ స్వామి ఆలయంలో స్పీకర్ అయ్యన్న, ఆయన మనవడు శివన్ పాత్రుడు పేర్ల మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ముందుగా ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకి మనవడు శివున్ పాత్రుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నర్సీపట్నం అభివృద్ధి ప్రదాత అయిన స్పీకర్ అయ్యన్న మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి నర్సీపట్నం మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ స్వామి ఆలయ వంశపారంపర్య ధర్మకర్త శెట్టి మోహన్, కౌన్సిలర్ రామరాజు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, ఆలయ ఈఓ దివ్య, ఆలయ అర్చకులు భద్రాచల రామం, మురళి, స్వామి, లాయర్ సత్యనారాయణ, గోవింద్, శంకర్ రెడ్డి, వరహాలు నాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అయ్యన్న అభిమానులు పాల్గొనారు.

## స్పీకర్ అయ్యన్న పుట్టినరోజు సందర్భంగా బాలసదనం విద్యార్థినిలకు మిఠాయిలు, బహుమతులు పంపిణీ.





నర్సీపట్నం సెప్టెంబర్, 04, ప్రభాతవార్త

స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 68వ పుట్టినరోజు సందర్భంగా నర్సీపట్నం బీసీ కాలనీలో గల బాలసదనం విద్యార్థినులకు నూతన రెడీమేడ్ బట్టలు, స్వీట్స్ అందజేశారు. అయ్యన్నపాత్రుడు చిన్న కోడలు చింతకాయల దివ్య రాజేష్, కుటుంబ సభ్యులు వెళ్లి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్య రాజేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా ఇంట్లో ఏ కార్యక్రమం జరిగినా బాలసదనం విద్యార్థినిలతో పంచుకోవడం అనవాయితీగా వస్తుందన్నారు. ప్రతీ సంవత్సరం అయ్యన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగేదని, ఈసారి విజయవాడ తుఫాను విపత్తుతో వేడుకలకు దూరంగా ఉన్నట్లు తెలిపారు. అయ్యన్నపాత్రుడుతన ఒక నెల జీతం తుఫాన్ బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధికి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈరోజు ఎటువంటి కేకులు కట్ చేయడం గాని, అభిమానులు వేడుకలు నిర్వహించడం గాని ఎక్కడా చేయలేదని, స్వచ్ఛంద కార్యక్రమాలు మాత్రమే చేశారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో దాబాల శ్రీను, ఫోటోలు శ్రీను, రుత్తల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ.

నర్సీపట్నం సెప్టెంబర్, 04, ప్రభాతవార్త



రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 68వ పుట్టినరోజు సందర్భంగా నర్సీపట్నం మున్సిపాలిటీ టీడీపీ నాయకులు బుధవారం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్, పండ్లు, జ్యూస్ అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు మాట్లాడుతూ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన మనవడు శివన్ పాత్రుడులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అకాల వర్షాల వల్ల విజయవాడ, గుంటూరు తదితర ప్రాంతాలు వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న వేళ అయ్యన్న తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించవద్దని సూచించినట్లు తెలిపారు. అందువల్ల, ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించే వేడుకలు ఈ సంవత్సరం నిర్వహించడం లేదని తెలిపారు. ఈ కారణంగా, హాస్పిటల్లో చికిత్స పొందుతున్న రోగులకు తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తలు, అభిమానులు బ్రెడ్, పళ్ళు, జ్యూస్ అందజేశామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంఎపన నాగేంద్ర రాజు, వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్, లాలం మురళీ, రావాడ నాయుడు, పైల గోవిందు, జాలమూరి రాజకుమార్, నడకల శ్రీకాంత్, మార్కెట్ రాజా, దాబాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాల నిర్వహణకు అనుమతులు తప్పనిసరి : సిఐ



చీపురుపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : ఈ నెల 7నుంచి గ్రామాల వారీగా ఏర్పాటు చేస్తున్న శ్రీ సిద్ధి వినాయక చవితి ఉత్సవాలకు సంబం దించి ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని చీపురుపల్లి సిఐ శంకరరావు కోరారు. బుధవారం చీపురుపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లా డారు. ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్న కమిటీలు ఊరేగింపులకు సంబందించి అదేవిధంగా బాణా సంచాల కాల్పులకు సంబందించి కూడా అనుమతులు తీసు కోవాలన్నారు. ఉత్సవాల్లో డీజీ సౌండ్స్ ఏర్పాటు కోసం కూడా అనుమతులు తప్పవన్నారు. పబ్లిక్ ఇబ్బంది లేకుండా ఉత్సవ కమిటీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రత్యేకించి ఉత్సవ విగ్రహాల వద్ద ఏర్పాటు చేస్తున్న విద్యుత్ కనెక్షన్లు కూడా అనుమతులు తీసుకోవాలన్నారు. ఉత్సవ మండపాలు వద్ద ఇటువంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందుస్తు చర్యలను తీసుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది మొబైల్ పార్టీల ద్వారా ఎప్పటికప్పుడు ఉత్సవ విగ్రహాలు ఉన్న ప్రాంతంలో పర్యటన చేస్తారన్నారు. మండపాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కమిటీ నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సర్కిల్ పరిధిలో స్టేషన్ వారీగా అనుమతులు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా ఆలయ ధ్వజస్తంభం చెట్టు ఊరేగింపు

శృంగవరపుకోట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : ఎస్.కోట ప్రాంతంలోని పుణ్యగిరి వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి బుధవారం కన్యాకుమారి నుంచి 45 అడుగుల బారీ ధ్వజస్తంభం చెట్లను తీసుకొచ్చారు. ముందుగా స్థానిక సాయిబాబా గుడి నుంచి ధ్వస్తంభం చెట్టును వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా దేవిబొమ్మ జంక్షన్ వద్ద ఉన్న దుర్గాదేవి, వినాయక దేవాలయాలు వద్దకు తీసుకొచ్చారు. అక్కడ ధ్వజస్తంభం చెట్టుకు భక్తులు పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ద్వజస్తంభం చెట్టును పుణ్యగిరి వెంకటేశ్వరస్వామి ఆలయానికి తీసుకెళ్ళారు. ఊరేగింపు కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ సేవా సంఘం సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మట్టి గణపతినే పూజించండి : టౌన్ సిఐ



సాలూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : ప్లాస్టిక్ ప్యారిస్ అలాగే రంగులు వలన పర్యావరణానికి చాలా ప్రమాదమని అందువల్ల వినాయకచవితి సందర్భంగా అందరూ మట్టి వినాయకున్ని పూజిద్దామని పట్టణ సిఐ అప్పల నాయుడు అన్నారు. బుదవారం ఉదయం జనసేన పార్టీ నాయకులు పర్యావరణాన్ని రక్షించు కోవడంలో భాగంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వద్దు మట్టి గణపతే ముద్దు అనే కార్యక్రమంలో టౌన్ పోలీస్ స్టేసన్‌కి వెళ్ళి సిఐకు మట్టి గణపతిని బహూకరించారు. కాలుష్యానికి ఇబ్బంది లేని మట్టి గణపతులనే పూజించడం ద్వారా నీటిని కలుషితం కాకుండా చూడటం ప్రతి ఒక్కరి బాద్యతని అలాగే ఇలాంటి కార్యక్రమం చేసినందుకు జన సైనికులను సిఐ అభినందించారు. పట్టణ ఎస్.ఐ సీతారాం, జేనసేన శివ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై అవగాహన ర్యాలీ

కొత్తవలస, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : ఐసిడిఎస్ పరిధిలో గల తుమ్మికాపల్లి క్లస్టర్‌లో పౌష్టికాహారంపై అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు హెల్త్ అసిస్టెంట్ ఎల్.సత్యారావు తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, కిశోర్ బాలికలు ఆరోగ్య వంతంగా ఉండాలంటే ప్రోటిన్స్, కార్బొహైడ్రేట్స్, ఫిట్స్ సమపాలలో తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. రక్తహీనత రాకుండా రాగిమాల్ట్, పప్పు చెక్కీలు, మునగాకు, దానిమ్మ పండు, గుమ్మిడి గింజలు, నువ్వు ఉండలతో ఐరన్ పుష్కలంగా ఉంటుందని తెలిపారు. ప్రతి గర్భిణీ 180 ఐరన్ మాత్రలు, 180 కాల్షియం, బి.కాంప్లెక్స్ 180, వంద గ్లాసులు పాలు వంద గుడ్లు వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎస్ ఈశ్వరరావు, ఎం.ఎల్.హెచ్.పి కామేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఈశ్వరరావు, అంగన్వాడీ వర్కర్స్, తులసి, నారాయణమ్మ పాల్గొన్నారు.



## దేవుని భూములు ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు



రామభద్రపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : మండల పరిధిలోగల తాతాపురం గ్రామ సరిహద్దులు దేవుని భూములు అక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తహాశీల్దార్ సులోచనరాణికి వినతి పత్రం అందజేశారు. దీనిపై సమగ్ర విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. చర్యలు చేపట్టకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వారి వెం బెవిర చిన్నయ్య, పొట్టంగి తమ్మినాయుడు, బెవర లక్ష్మణ, శ్రీకాంత్, ఎక్కుడు లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే రోగ నిరోధకశక్తి పెరుగుతుంది

దత్తిరాజేరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : గర్భిణీలు బాలింతలు పిల్లలు పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటే రోగ నిరోధకశక్తి పెరుగుతుందని సర్పంచ్ శ్యామల, ఎంపిటిసి హైమావతి అన్నారు. మండలంలో పాచలవలస ఎం.లింగాలలస అంగన్వాడీ కేంద్రం లో పౌష్టిక వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భినీలకు సీమం తాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రక్తహీనత నివారనఖు గుడ్లు పాలు ఆకుకూరలు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే సరుకులు గర్భినీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సుజాత, రావులమ్మ మహిళా సంరక్షకురాలు వరలక్ష్మి, ఎం.ఎల్.హెచ్.పి శిరీష ఆశ తల్లులు పాల్గొన్నారు.



## రూ. 2 కోట్లు ఖర్చు... ప్రాణ భయంతో రవాణా..!

### - కాజ్‌వే నిర్మాణంలో లూపభూయిష్టం!



బొబ్బిలి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : బొబ్బిలి మండలం పారాధి వేగావతి నదిలో 100 సంవత్సరాలు పైబడి నదిపై బ్రిడ్జి శిధిలావస్థకు చేరు కోవడంతో జాతీయ రహదారి పైవాహాలరాకపోకలకు తీవ్ర అంతరాయి కలిగింది. 2కోట్ల రూపాయులు ఖర్చుతో కాజ్‌వే నిర్మించారు.వందేళ్ళ చరిత్ర కలిగిన పారాది వేగావతి నది వద్దున బ్రిడ్జి నిర్మించారు. ఇప్పుడు ఆ బ్రిడ్జి శిదిలావస్థకు చేరుకొవడంతో గత తెలుగు దేశం ప్రభుత్వం ఉన్నపుడు 12 కోట్లుతో అప్పటి మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు చేతులపై శిలాఫలకం ఆవిస్కరించారు. పనులు ప్రారంభించారు. అప్పటిలో ఆదేనెలలో ప్రభుత్వం మారి వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చి రివర్స్ టెండరింగ్‌తో అపనులు నిలుపుదల చేసి 5 సంవత్సరాలు గడిపేసారు. దానినితో బ్రిడ్జి ముందుబాగంలో బలమైన వాహనం డీకొట్టడంతో ముందుబాగం పూర్తిగా దెబ్బతిన్నాది .దీనితో రాకపోకలకు నానాఅవస్థలు పడడం మొదలైయింది. దీనికి 2కోట్లుతో కాజ్‌వేనిర్మాణం ప్రారంభించారు. బారీ వాహానాలు కాజ్‌వేగుండా ప్రయాణం సాగించేవారు బ్రిడ్జి మరమ్మతులకు గురికావడంతో ఒడిసా, చత్తీస్‌గడ్ నుంచి వచ్చే వాహనాలు బారీ కావడంతో పోలీసులు . వాహనదారులు నానాఅవస్థలు పడేవారు. బొబ్బిలి నుంచి గొల్లపల్లిమాదుగా కారాడ మీటర్‌లోతు గోతులు తయారై బొబ్బిలి -రాజాం వెళ్ళాలంటే నరక యాతన పడవలసివస్తుంది.అయిన ప్రయాణం తప్పదు కదా , కాజ్‌వే నిర్మించారు. ఆదిలోనే కొట్టుకుపోయింది.అయిన ప్రస్తుత ఎమ్మెల్యే చాలాసార్లు పరిశీలించారు. కాని దాని మర్మత్తులకు ఉపక్రమించకపోవడంతో నేడు వాహానాలు రవాణా మొదటికి చేరింది. అప్పటి కాజ్‌వే నిర్మాణం చేపట్టడం లోపభూయిష్టంగా చేయడమే దీనిని ప్రధాన కారణం అని అరోపణలు వినిపిస్తున్నాయి. రెండు కోట్లు రూపాయులు ఖర్చు చేసి అధికార్లు జేబులు నింపుకున్నారని పలు ఆరోపణలు వినవస్తున్నాయి.ప్రజాధనం వృదా తప్ప ప్రయోజనాలు కనిపించలేదని అంటున్నారు. ఎమ్మెల్యే పూర్తి స్థాయి చొరవ తీసుకొని రహదారులుపై దృష్టి సారించి పరిష్కారం చూపాలని వాహనదారులు కోరుతున్నారు.

## స్వచ్ఛందంగా కాలువ పూడికతీతలు చేపట్టిన రైతులు

మక్కువ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : వెంగళరాయనగర్ 15 ఎల్ కాలువలో కన్నంపేట, కొండ రేజేరు, బల్ల కృష్ణాపురం వెళ్ళే కాలువ సుమారు 75 మంది రైతులు స్వచ్ఛందంగా పూడికలు తొలగించారు. రైతులు కాలువను శుభ్రం చేయడంతో చుట్టు పక్కల ఆకట్టు గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేశారు.



## వరద బాధితులకు అండగా ఉంటాం : మంత్రి సంధ్యారాణి



సాలూరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : భారీ వర్షాలతో ముంపునకు గురైన విజయవాడలో సోమవారం ఉదయం మహిళ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కలెక్టర్లతో కలిసి పర్యటించారు. అనంతరం పునరావాస కేంద్రాలలో ఉన్న వరద బాదితులకు చీరలు, దుప్పట్లు, వస్త్రాలు బాధితులకు మంత్రి సంధ్యారాణి అందించారు. అనంతరం పునారావ కేంద్రాల్లో అనారోగ్యంతో ఉన్న వరద బాధితులకు ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసి కేంద్రాలను పరిశీలించి, మందుల కొరత ఉంటే సత్వరమే నా దృష్టికి తెలియ జేయాలని, ఎవ్వరికి ఏ ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను మంత్రి సంధ్యారాణి ఆదేశించారు.

## కొండపల్లి వలసకు సిసి రోడ్డు వేయాలి

మక్కువ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : శంబరలో అంతర్భాగంగా ఉన్న కొండపల్లి వలసకు సిమెంటు రోడ్డు వేయాలని గిరిజన సంఘం మండల కార్యదర్శి తాడంగి ప్రభాకర్ అన్నారు. కొండపల్లి వలసను పరిశీలించిన ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ఆదినారాయణ మాట్లాడుతూ శంబరలో అంతర్భాంగా ఉనన కొండపల్లి వలసలో 40 గిరిజన కుటుంబాలు ఉన్నాయని శంబరలో అన్ని వీధులకు ఎప్పుడో సిసి రోడ్డు వేశారని కానీ గిరిజనులు ఉన్న కొండపల్లి వలసకు మాత్రం సిసి రోడ్డు వేయలేదన్నారు. సిసి రోడ్డుతో గ్రామాలు అభివృద్ధి అయిపోతునానయని చెప్పడం తప్ప గిరిజనులు దళితులు ఉన్న గ్రామాలకు వివక్ష తప్పడం లేదంటునానరు. శంబర పంచాయతీ ఎస్.టి రిజర్వేషన్ కేటగిరికి చంఎదిన షెడ్యూల్ పంచాయతీ అయినప్పటికీ గిరిజనులకే రోడ్డు వేయడం లేదని ఇప్పటకైనా కొండపల్లి వలసకు సిమ్మెంటు రోడ్డు వేయాలని లేకపోతే ఆందోళన చెస్తామని హెచ్చరించారు.



## ఓటర్ల జాబితాపై ఇంటింటి పరిశీలన



గజపతినగరం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : మండలంలోని చేపడుతున్న ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని ఈఆర్వో ప్రమీల గాంధీ బుధవారం తనిఖీ చేశారు. గజపతినగరంలోని పలు పోలింగ్ కేంద్రాల పరిధిలో, అలాగే కొన్ని 58వ పోలింగ్ కేంద్రం పరిధిలో చేపడుతున్న కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఓటర్ల జాబితాలో చిరునామా, స్పష్టం లేని పోటోలు వంటి మార్పులకు సంబందించి అడిగి తెలుసుకున్నారు. దీనికి సంబందించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ బొంతు రత్నకుమార్, ఎన్నికల ఉప తహశీల్దార్ సతీష్, సీనిర్ నాయకులు పొట్నూరు మురళి, విఆర్ఒలు పాల్గొన్నారు.

## ముగడ గ్రామంలో పొలంబడి కార్యక్రమం

బాడంగి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : మండలంలోని ముగడ గ్రామంలో పొలంబడి కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి కె.శిరీష పాల్గొని రైతులకి ప్రస్తుతం వరి పంటలో ఎరువులు, చీడపీడలు యాజమాన్యంపై అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువులు తగ్గించి ప్రత్యామ్నయంగా జీవామృతం వాడాలని తెలిపారు. రాబోయే మూడు రోజుల్లో తుఫాన్ హెచ్చరికలు ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని, వర్షపు నీరు బయటకు పోయే మార్గాలు చేసుకోవాలని తెగుళ్ళు ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున గట్లు మీద కలుపు గడ్డి లేకుండా చేసి గట్లు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కోరారు. ఈ పంట నమోదుకే ఈ నెల 15వ తేదీ ఆఖరి కాబట్టి ప్రతి రైతు తప్పనిసరిగా సాగు చేసి పంటలు వివరాలతో ఆర్.బి.కె సిబ్బంది వద్ద పంటలు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విఎఎస్ ప్రసాద్, సాయికుమార్, రైతులజట్టు నుంచి ఈశ్వరరావు, ప్రకృతి వ్యసాయ సిబ్బంది, పొలంబడి రైతులు పాల్గొన్నారు.



## పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి

### - ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆల్లి జ్యోతి

నెల్లిమర్ల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త : గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పోషక విలువలు ఉన్న పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆల్తి జ్యోతి అన్నారు. మండలంలోని రామతీర్థ, టొంపలపేట గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం పౌష్టిక మాసోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి ముఖ్య అతిధిగా హాజరై గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారంపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఐరన్, కాల్షియం ఉన్న ఆహార పదార్ధాలను, ప్రొటీన్‌లు ఉన్న పాలు,గుడ్లును ఎక్కువగా తీసుకోవాలని ఆమె సూచించారు. కేంద్రంలో పిల్లలను అన్నప్రాసన కార్యక్రమం కూడా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆట పాటలతో విద్య ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయిలను ఖర్చుచేస్తున్నాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను మహిళలు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ బోధకులు రమాదేవి, దువ్వాడ కనకమ్మ, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.




## రామలింగాపురం రహదారికి మోక్షం లేదా?



చీపురుపల్లి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : మండలంలోని రామలింగాపురం గ్రామానికి చెందిన రహదారి నరకాన్ని తలపిస్తున్నప్పటికీ సంబందిత పాలకులు గాని అధికారులు గాని పట్టించుకోవడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ప్రత్యేకించి చీపురుపల్లి మండల పరిషత్ అధ్యక్ష పదవిలో కొనసాగుతున్న ఎంపిపి సొంత గ్రామానికి ఏర్పాటైన ఈ రహదారి గతకులమయం కావడంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణీకులు నరకయాతన పడుతున్నారు. ఈ రహదారిలో ఇటీవల కాలంలోనే ఉత్తరాంధ్రకు ప్రసిద్దిగాంచిన శ్రీ మానసా దేవి ఆలయం ఉండటంతో భక్తులతో నిత్యం ఈ రహదారి రద్దీగా ఉంటుంది. ప్రతి మంగళవారం శుక్రవారం మానసా దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండటంతో భక్తులు తాకిడి ఎక్కువగా ఉంటూ రహదారి వినియోగించుకుంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి గతుకులమయం కావడంతో వాహనాల్లో ప్రయాణించే ప్రయాణీకులతో పాటు కాలిబాటన నడుస్తున్న ప్రయాణీకులు సైతం గురుకుల కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. గతుకుల మయమైన రహదారిపైన అధికారులు పాలకులు దృష్టి సారించి రహదారి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## మట్టి విగ్రహాలను పూజిద్దాం

శృంగవరపుకోట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దామని ఎస్.కోట జూనిర్ సివిల్ కోర్టు జడ్జి సబ్బవరపు వాణి తెలిపారు. బుధవారం ఎస్.కోటలో గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియా) ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడిజ సబ్బవరపు వాణి పాల్గొని పలువు రుకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్లాస్టర్ ఆప్ పారిస్, పాదరసం, సీసం, రసాయాల రంగులు దర్మాకోటి వంటివి వాడి తారు చేసిన వినాయక విగ్రహాల వలన జలవనరుల కాలుష్మవుతున్నాయి. అందువల్ల మట్టి వినాయక విగ్రహాలజనే పూజిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకెండ్ క్లాస్ ప్రత్యేక న్యాయమూర్తి గండి అప్పల నాయుడు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.సూరిదేముడు, కార్యదర్వి బి.సత్యనారాయణ, కోశాధికారి బి.త్రిమూర్తులు, జియో వ్యవస్థాపకుడు బి.రామకృష్ణ, కోర్టు సూపరింటెండెంట్ ఉపేంద్ర, కె.శ్రీనివాసరావు, న్యాయవాదులు సిబ్బంది పాల్గొన్నారు.



### గిరిజన ఆశ్రమ పాఠశాల హెచ్ఎం సూర్యనారాయణకు

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



నెల్లిమర్ల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త : మండల కేంద్రం నెల్లిమర్లలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్రి సూర్యనారాయణ జిల్లా స్థాయి ఉత్తమ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో జరుగునున్న ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేతుల మీదుగా సూర్యనారాయణ పురస్కారాన్ని అందుకోనున్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## ఫేకర్ కాలనీకి ఏపీఈపీడీసీఎల్ విద్యుత్ సరఫరా చేయండి

గరివిడి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : శ్రీరాంనగర్ ఫేకర్ కాలనీకి ఏపీఈపీడీసీఎల్ ద్వారా విద్యుత్ సరఫరా చేయాలని చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకట్రావు ఏపీఈపీడీసీఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్‌కి విన్నవించారు. ఈ మేరకు లిఖిత పూర్వక లేఖను ఆయన పంపించారు. ఎమ్మెల్యే కళా వెంకట్రావు విన్నవించిన లేఖను గరివిడి మండల టీడీపీ నాయకులు విశాఖ పట్నంలో గల ఏపీ ఈపీడీసీఎల్ సీఈఓకి నివేదించారు. ఫేకర్ కాలనీలో గల 310 ఇళ్లలకు ఇంతకాలం యాజమాన్యం విద్యుత్ సరఫరా చేస్తుంది. ఫేకర్ సంస్థ దా్రా సరఫరా అయ్యే విద్యుత్ నిలుపుదల చేయనున్నట్లు యాజమాన్యం ఇటీవల పేర్కొంది. ఈ నేథ్యంలో కాలనీ వాసులు విద్యుత్ సరఫరా విషయంలో తమకు ఇబ్బందులు తలేత్తే ప్రమాదం ఉందని మదనపడుతున్నారు. ఎన్నికల ముందు ఎమ్మెల్యే కాలనీ వాసులకు న్యాయం చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చార. ఎమ్మెల్యే హామీ మేరకు కార్మికుల కాలనీకి ఈపీడీసీఎల్ విద్యుత్ సరఫరా చేయాలని అధికారులుకి ఆయన విన్నవించారు. ఏపీ ఈపీడీసీఎల్ సీఈవోకి ఎమ్మెల్యే లేఖను అందించిన వారిలో టీడీపీ నాయకులు బలగం వెంకటరావు, పాకలపాటి వర్మరాజు, గొట్టిముక్కల సత్తిరాజు, బొడ్డేపల్లి ప్రసన్నకుమార్, సూప్పడు, తదితరులు ఉన్నారు.



## ప్రజా సమస్యలను పరిష్కరించే బాధ్యత యాజమాన్యానిదే



వేపాడ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : క్వారీల నిర్వహణలో ప్రజలకు వచ్చే సమస్యలను దృష్టిలో పెట్టుకుని యాజమానం పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి అనిత సూచించారు. వేపాడ మండల వీలుపర్తి పంచాయతి శివారు కొలికిపాలెం గ్రామానికి సమీపంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సరిత ఆధ్వర్యంలో బుధవారం క్వారీ ఏర్పాటుపై ప్రజాభిప్రాసేకరణ సదస్సు నిర్వహించారు. సర్వే నెంబర్ 7లో ఉన్న 200 హెక్టార్లలో రోడ్లు నిర్వహించనున్నారు. ఆ మేరకు గ్రామంలో ప్రజలతో పాటు పరిసర గ్రామ ప్రజలు క్వారీ నిర్మానానికి ఆమోదం తెలిపారు.ఈ మేరకు క్వారీ నిర్మించ తలపెట్టనున్న యాజమానులు ప్రజలకు మౌళిక సౌకర్యాలు కల్పిస్తామని అధికారులు సమక్షంలో అంగీకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఈఈ సరిత, మండల తహశీల్దార్ సన్యాసినాయుడు, గ్రామ సర్పంచ్ భర్త శానపతి అప్పారావు, గ్రామ పెద్దలు గోకాడ అచ్చంనాయుడు, నాగభూషణం, కొటాన అర్జునరావు, కొప్పల అపాపరావు, ఉగ్గిన ఈశ్వరరావు, వార్డు మెంబర్ కాపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులు శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

దత్తిరాజేరు, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : పదోతరగతి విద్యార్ధులు శతశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కష్టపడాలని రాష్ట్ర మన బడి మన భవిష్యత్ ఇన్‌చార్జి కోఆర్డినేటర్ నాగేశ్వరరావు తెలిపార. మండలంలోని గొబ్యాం, చౌదంతివలస, రామభద్రపురం పాఠశాలలను బుదవారం తనిఖీ చేశారు. పాఠశాల, హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు చెప్పిన సిలబస్‌పై విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు క్రమశిక్ష స్కూల్లో మౌలిస సదపాయాలపై ఆరా తీశారు. ప్రపంచ దేశ్యాలతో పోటీ పడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు తెలిపారు. అలాగే స్కూల్లో విద్యార్థులకు బోజనాలు సక్రమంగా వండి పెట్టాలని తెలిపారు. ఎం.ఆర్.సి రూమ్‌ను, సచివాలయ భవనంలోకి మార్చాలని ఎంపిడివోకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓల వెంకటరావు సుధాకర్ సిఆర్పీ చిన్న పాల్గొన్నారు.



## నెల్లిమర్లలో వినాయక మట్టి ప్రతిమల పంపిణీ



నెల్లిమర్ల, సెప్టెంబరు 4 ప్రభాతవార్త : రానున్న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సమితి కార్యదర్శి తిరుమలరాజు జగన్నాధరాజు ఆధ్వర్యంలో నెల్లిమర్లలో బుధవారం పలు చోట్ల మట్టి వినాయక ప్రతిమల పంపిణీ జరిగింది. నెల్లిమర్లలోని రామకృష్ణ ధ్యానమందిరం వద్ద, కొండపేట, గాంధీనగర్ కాలనీ, షిరిడి సాయిబాబా మందిరం, స్టేట్ బ్యాంకు, మిమ్స్ ఆసుపత్రి, స్వామి వివేకానంద విగ్రహం ప్రాంతాల్లో ఈ మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.

APGVB
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
రీజనల్ ఆఫీస్, హిమగిరి & సప్తగిరి థియేటర్స్ ప్రక్కన, విజయనగరం - 535005

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (నెం.54, 2002) క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్థుల అమ్మకము)

SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి / ఆస్తులను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ అధీకృత అధికారిగా దిగువ సంతకం దారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన కేసులలో తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఉన్నది అక్కడ" ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది వుంటే అది అను పద్దతి" పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. వెబ్ పోర్టల్ (https://www.bankeauctions.com) వద్ద ఏర్పాటుచేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారము ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకము నిర్వహించబడును.

కంటోన్మెంట్ బ్రాంచ్, విజయనగరం, ఫోన్: 94901 53761

ఋణగ్రహీత పేరు చిరునామా: 1. శ్రీ దేవరపల్లి రవీంద్రుడు, తండ్రి : డి. ఆంధ్రూస్ (లేటు), 2. శ్రీ దేవరపల్లి వినోద్ బాబు, తండ్రి : డి. రవీంద్రుడు, ఎమ్ఐజి - 113, అలకనంద కాలనీ, కంటోన్మెంట్, విజయనగరం, విజయనగరం జిల్లా - 535003. వేరొక చిరునామా: ఫ్లాట్ నెం.504, హెచ్ఎస్ఆర్ ఎంపైర్, రైతు బజార్ దగ్గర, ఆర్ & బి కంటోన్మెంట్, విజయనగరం జిల్లా - 535003. (హెచ్ ఎల్ & టిఎల్ అకౌంట్ నెం.73099143533 & 73121974054). డిమాండ్ నోటీసు తేదీ: 15-11-2021
స్వాధీనత నోటీసు తేదీ: 10.06.2022, స్వాధీనత నోటీసు దినపత్రికల యందు ప్రచురించిన తేదీ.15-06-2022
బకాయి మొత్తం: తేదీ.08-11-2021 నాటికి రూ.17,38,291/- (అక్షరాల పదిహేడు లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే) + తేదీ.09-11-2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు మొదలుగునవి.

స్థిరాస్తి వివరములు:
"ఎ" షెడ్యూలు : విజయనగరం జిల్లా మరియు విజయనగరం వెస్ట్ సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, విజయనగరం మున్సిపాలిటీ, విజయనగరం టౌన్, వార్డు నెం.1, కంటోన్మెంట్, రైల్వే క్వార్టర్స్ రోడ్డు వద్ద, రహదారికి దక్షిణం వైపు ఆనుకొని ఉన్న టౌన్ సర్వే నెం.658-ఎ2 పార్ట్ లోని 888 చ॥గ॥ల ఖాళీ స్థలం మొత్తంలో 44.40 చ॥గ॥లు లేదా 37.12 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణం గల యావత్తు ఆస్తి, కొలతలు, విస్తీర్ణం మరియు హద్దులు దిగువ తెలుపబడినవి. డోర్ నెం.1-8/1-11. కొలతలు: తూర్పు నుండి పడమర : 72 అ॥లు (21.94 మీ॥లు), ఉత్తరం నుండి దక్షిణం : 111 అ॥లు (33.83 మీ॥లు). విస్తీర్ణం : 888 చ॥గ॥లు (745.92 చ॥మీ॥లు). హద్దులు : తూర్పు : యార్లగడ్డ బాబురావు గారికి చెందిన ఆర్‌సిసి స్లాబ్ భవనం, పడమర : టి.కె. మహంతి గారికి చెందిన ఆస్తి, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు, దక్షిణం : రోడ్డు.
"బి" షెడ్యూలు : "హెచ్.ఎస్.ఆర్. ఎంపైర్" అను పేరు గల ఆర్.సి.సి. స్లాబ్ బిల్డింగ్ 4వ అంతస్తు నందు 1,100 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో సహా), 65 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల ఆర్‌సిసి స్లాబ్ ఫ్లాట్ నెం.504 ఆస్తి. ఫ్లాట్ హద్దులు : తూర్పు : డక్ట్, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : వరండా.

రిజర్వు ధర : రూ.38,00,000/- ధరావత్తు : రూ.3,80,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేది & సమయం : తేది.05-10-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు

ధరావత్తు NEFT/RTGS ద్వారా ఖాతా నెం: 95243022635, IFS కోడ్: APGV0002263 నకు చెల్లించవలెను.
చెక్కులు/డిమాండు డ్రాఫ్టులు స్వీకరించబడవని దయచేసి గమనించగలరు.

బయానా, డాక్యుమెంట్లు దాఖలు చేయటకు చివరి తేది మరియు సమయము: తేది.03-10-2024 సాయంత్రం 05.00 గం.ల వరకు

నియమ నిబంధనలు: 1. అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానము మేరకు ఈ ఆస్తికి ఎట్టి తాకట్టు ఋణ భారములు లేవు. అయినసూ వేలము వేయుచున్న ఆస్తి/ఆస్తుల టైటిల్ మరియు ఆస్తికి చెందిన క్లెయిములు/హక్కులు/బకాయిలకు సంబంధించి బిడ్లు దాఖలకు ముందుగా తమ సొంత ఆసక్తిపై వ్యక్తిగత విచారణలు చేసుకొనవలెను. ఇ-వేలము ప్రకటన ఏ విధముగానూ బ్యాంకు తరుపు ఎట్టిప్రాతినిధ్యము లేక బాధ్యతనూ సూచింపనేరదు. బ్యాంకునకు తెలిసిన మరియు తెలియని అన్ని ప్రస్తుతము ఉన్న మరియు భవిష్యత్తులోని తాకట్టు ఋణభారములతో ఆస్తి విక్రయించబడుచున్నది. ఏ విధమైన మూడవ పార్టీ క్లెయిములు/హక్కులు/బకాయిలకు అధీకృత అధికారి/సెక్యూర్డు క్రెడిటారు ఏ విధముగానూ బాధ్యులు కాజాలరు.
2. ఆస్తులు ఖచ్చితంగా "ఎక్కడ ఉన్నది అక్కడ" ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది వుంటే అది" అను ప్రాతిపదికన" వేలం వేయబడును.
3. బిడ్డు దాఖలు చేయుటకు ముందుగా ఆస్తి మరియు నిర్దేశనములు గురించి తనిఖీ చేసి మరియు తమను సంతృప్తి పరచుకొనుట బిడ్డర్ల బాధ్యత. బయానా, డాక్యుమెంట్లు దాఖలు చేయు చివరి తేదీ వరకు బ్యాంకు పనిదినములలో ఉ॥10.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు సైట్ల వద్ద ఆస్తులను తనిఖీ చేసుకొనుటకు ఆసక్తిగల బిడ్డర్లు అనుమతించబడుదురు.
4. లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ ద్వారా వెబ్ పోర్టల్ :https://www.bankeauctions.com ద్వారా ఆసక్తిగల బిడ్డర్లు తమ బయానా వివరాలు దాఖలు చేయవలెను. (యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌లు https://www.bankeauctions.com తో తమ పేరు నమోదు చేసుకొనుట ద్వారా ఉచితముగా పొందవచ్చును.
5. అధీకృత అధికారి గారు బిడ్ ధర అనుమతించిన వెంటనే, విజేత అయిన బిడ్డురు వేలం పూర్తి అయిన రోజున, ధరావత్తు సరిచూచుకొని అమ్మకం ధరకు 25% విలువ అగునట్లు సొమ్ము చెల్లించవలెను. మిగిలిన 75% సొమ్మును అధీకృత అధికారి గారు వ్రాతపూర్వకంగా అనుమతించిన తేదీలోగా లేదా అమ్మకం తేదీ నుండి 15 రోజులలోగా పూర్తిగా చెల్లించవలెను.
6. లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ కల్పించుకొనుట, డేటా అప్‌లోడింగ్, బిడ్‌దాఖలు, ఇ-బిడ్డింగ్ విధానంపై శిక్షణలలో సహాయము పొందగోరు ఆసక్తిగల బిడ్డర్లు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సి-104, సెక్టార్-2, నోయిడా-201301 (యూపి), హెల్ప్‌లైన్ నెం.91-124-4302000/21/22/23/24, లేదా పి.ధరణీకృష్ణ మొబైల్:+91-9948182222, హెల్ప్ లైన్ ఇ-మెయిల్ ఐడి:support@bankeauctions.com, dharani.p@c1india.com వారిని సంప్రదించగలరు. మరియు ఏదేని ఆస్తికి చెందిన విచారణకు అధీకృత అధికారి, శ్రీ రామకృష్ణరాజు దంతులూరి (రీజనల్ మేనేజర్), మొబైల్ నెం.94901 53758 మరియు e-mail Id: rmvizianagaram@apgvbank.in పనిదినములలో కార్యాలయ పనివేళలలో సంప్రదించండి.
7. తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి వెబ్ పోర్టల్ https://www.bankeauctions.com పై లభించు ఇ-వేలపు నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరబడియున్నారు.
8. బ్యాంక్ వారు ఎలాంటి కారణం లేకుండానే ఇ-వేలం వాయిదా లేదా రద్దు చేసే హక్కు కలదు.

ఆస్థి తనిఖీ, మరిన్ని వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 94924 68186, 7075505505

తేది : 05-09-2024, ప్రదేశం: విజయనగరం
అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

అంబేద్కర్ ఒక కులానికి కాదు..

## ప్రపంచానికే మార్గదర్శనీయుడు



- ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్

రణస్థలం, సెప్టెంబరు 4ప్రభాతవార్త : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఒక కులానికి కాదు... యావత్ ప్రపంచానికే మార్గదర్శనీయుడని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండలంలోని తెప్పల వలస గ్రామంలో భీమ్ భవన్ నిర్మాణ కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆయన బుధవారం అవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిసిని జగన్నాథంనాయుడు, లంక శ్యామలరావు, లంక ప్రభాకరరావు, మండపాక కనకారావు, పిన్నింటి భానోజినాయుడు, ముక్కు ఆదినారాయణ, దుంగ కృష్ణమూర్తి, దన్నాన హరి, కొయ్య సోములరెడ్డి, భీమ్ భవన్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు దువ్వాన అప్పలసూరి, సభ్యులు సింక అప్పారావు, నేతల కృష్ణ, దండాసి జాన్, లింగాల ఈశ్వరరావు, దుప్పాడ బంగారి, బిర్లంగి సాయి తదితరులు పాల్గొన్నారు.

**దురదృష్టవసాత్తు తండ్రి కోల్పోయిన ఘగన్‌ను తానే చదివిస్తా.. :**

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠ సమయంలో దురదృష్టవసాత్తు ప్రమాదానికి గురై మరణించిన తెప్పలవలస గ్రామానికి చెందిన యాగాటి రామప్పడు తనయుడు ఘగన్ చదువు బాధ్యతను తాను వహించి తన సొంత విద్యాసంస్థ ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఉచితంగా చదవిస్తానని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు తెలియజేయడంతో గ్రామస్తులు, కూటమి నాయకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

## మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు మనమంతా మట్టి గణపతిని పూజిద్దామని స్థానిక గాంధీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రుచి హెల్త్ డ్రిక్స్ సంస్థ అధినేత డాక్టర్ హెచ్. సతీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో డాక్టర్ రుచి డ్రిక్స్ సంస్థ ఏజెంట్ ద్వారా ఉచితంగా 18 వేలు మట్టి వినాయకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పీఓపి, సింథటిక్ రంగులు, ప్లాస్టిక్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలు వాడటం వల్ల అనారోగ్యంకు, క్యాన్సర్ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అందుకే ప్రతి ఒక్కరు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే వాడాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మేము ఉచితంగా పంపిణీ చేసే వినాయక విగ్రహాల్లో పండ్ల విత్తనాలు మట్టిలో కలిపి తయారు చేశామని, వీటిని ఎక్కువ నీరు ఉన్న దగ్గర నిమజ్జనం చేస్తే పండ్ల మొక్కలు పుడతాయని ఆయన తెలిపారు.

## ఎట్టకేలకు మరువాడకు బస్సు పునరుద్ధరణ



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : సంతబొమ్మాళి మండలం తీర ప్రాంతానికి ఆనుకుని ఉన్న మరువాడ పంచాయతీకి ఆర్టీసీ బస్సు ఎట్టకేలకు పునరుద్ధరించారు. గతంలో ఈ పంచాయతీ ప్రజలకు టెక్కలి, నరసన్నపేట బస్సులు నడిచేవి. అయితే గత ప్రభుత్వ హయాంలో నరసన్నపేట తిరిగే బస్సు నిలిపి వేశారు. దీనితో ఈ ప్రాంతం మత్స్యకారులకు తీవ్ర ఇబ్బందులు వచ్చాయి. పలుమార్లు ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టిలో పెట్టినా సమస్య తీరలేదు. కాగా ఇటీవల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి స్థానిక సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి, దాసురాజు, మాజీ వైస్ ఎంపీపీ సూరాడ భీమారావులు తీసుకు వెళ్లి బస్సు నడపాలని కోరారు. ఈ మేరకు మంత్రి ఆదేశాలతో మరువాడ పంచాయతీకి బుధవారం 2 గంటలకు అదే బస్సు పునరుద్దరణ చేశారు. దీంతో మరువాడ పంచాయతీ ప్రజలతో పాటు చుట్టుప్రక్కల ప్రజానీకం కూడా హర్షం వ్యక్తం చేశారు.

## సంఘాలు ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా మెలగాలి

ఎంఎంఎస్ అధ్యక్షురాలు ధనలక్ష్మి



ఆముదాలవలస, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : మహిళా సంఘాలు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మెలగాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి కోరారు. బుధవారం మండల సమాఖ్య కార్యాలయం పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి మహిళా లక్షాధికారి కావాలన్న ఆశయంతో ప్రభుత్వం ఉమెన్ లెడ్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో సంఘాలలో గల మహిళలకు వ్యక్తిగతంగా అందిస్తున్న రుణాలను సద్వినియోగపర్చుకుని ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి సంఘం తమ పొదుపు నిల్వలను ఇంటర్నల్ లెండింగ్ చేసుకుని తర్వాత మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం గ్రామ సంఘాల ద్వారా శ్రీనిధి రుణాలు వినియోగించుకోవాలన్నారు. ఎపిఎం పైడి కూర్మారావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వినియోగించుకుని ప్రతి మహిళ తమ పిల్లలను చదివించుకోవడంతో పాటు, కుటుంబ ఆదాయాన్ని మెరుగుపర్చుకునే ప్రణాళికలు తయారు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ప్రతినిధులు వేణమ్మ, రేణుక, అకౌంటెంట్ రోజాతో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్లు అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కంచమ్మతల్లి దేవస్థాన నూతన కార్యవర్గం ఏర్పాటు



కంచిలి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : శ్రీశ్రీశ్రీ కంచమ్మతల్లి దేవస్థాన నూతన కార్యవర్గం బుధవారం ఏర్పాటైంది. దేవస్థాన చైర్మన్‌గా వంకల సోమేష్, దేవస్థాన వైస్‌చైర్మన్‌గా లింగవారి క్రాంతి కుమార్, దేవస్థాన సెక్రటరీగా గుడియా శ్రీను, వైస్ సెక్రటరీగా సేనాపతి రుషి, కోశాధికారిగా నాగేంద్ర పట్నాయక్, గౌరవ అధ్యక్షులుగా మురళీమోహన్ పట్నాయక్, గౌరవ అధ్యక్షులుగా గుమ్మడి రాందాస్, కన్వీనర్లుగా గుడియా దుయా స్వామి, ఎర్ర ప్రవీణ, పాలిన సోమేష్‌లు ఎన్నికయ్యారు.

## పౌష్టికాహారం సక్రమంగా అందేలా చూడాలి



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందేలా చూడాలని 23వ వార్డు కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్ అన్నారు. ఇచ్ఛాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో 22 మరియు 4 వార్డులలో గల దాసన్నపేట, గంబీరువీధి, రామలింగేశ్వరవీధి, బెల్లుపడ కాలనీ అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగరాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గేదెల శేఖర్, సూపర్‌వైజర్ సుజాత, మల్లా వైకుంఠరావు, శోభారాణి, నందిని, పుష్పాంజలి, లాలిత్య, కమలాంగి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పౌష్టికాహార బ్యాగ్‌లను అందజేశారు.

## శ్రీరామ్ ఫైనాన్స్ జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హై బయాజ్ ప్రారంభం

టెక్కలి, సెప్టెంబర్ 4, ప్రభాత వార్త : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ రాబోయే పండుగ సీజన్‌కు ముందు కస్టమర్లకు సులభంగా మరియు సౌకర్యవంతంగా నిధులను అందజేసే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్‌లో 'జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హి బయాజ్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. శ్రీరామ్ ఫైనాన్స్, ఈ కార్యక్రమానికి మద్దతుగా, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తన శాఖల్లో మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేసి గోల్డ్ లోన్ శాఖలుగా మార్చడానికి పెట్టుబడి పెడుతుంది. ప్రస్తుతం, ఆంధ్రప్రదేశ్‌లోని 304 శాఖల్లో 184 శాఖలు గోల్డ్ లోన్‌లను అందిస్తున్నాయి. క్యూ1 ఎఫ్ వై25 నాటికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొత్తం ఏయుఎం రూ.22,198.21 కోట్లు అందులో రూ.1,273.26 కోట్లు గోల్డ్ లోన్ పోర్ట్‌ఫోలియో నుండి వచ్చాయని శ్రీరామ్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎలిజబెత్ వెంకటరామన్ తెలిపారు. "కస్టమర్‌లతో మా పరస్పర చర్యల ద్వారా, కస్టమర్‌లు తమ విభిన్న ఆర్థిక అవసరాల కోసం గోల్డ్ లోన్‌లను సాధారణ క్రెడిట్ రూపంలో ఉపయోగించడాన్ని తాము గమనించామన్నారు. అవసరాన్ని బట్టి బంగారాన్ని తాకట్టు పెట్టడం రీడీమ్ చేయడం వంటివి జరుగుతున్నాయని, ఈ ఫీచర్ చాలా కీలకమైనది, ముఖ్యంగా హాలిడే సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో ఇది చాలా సహాయకారిగా ఉంటుందని చెప్పారు.

## కాకినాడలో 'జేకే పేపర్స్' జాబర్స్ మీట్

అరసవల్లి, ఆగస్టు 4, ప్రభాత వార్త : భారతదేశంలో అగ్రగామి కాగితం కంపెనీ, ఫొటో కాపియర్ మార్కెట్లో నెంబర్ వన్‌గా ఉన్న 'జేకే పేపర్స్' లిమిటెడ్ కాకినాడలో జాబర్స్ మీట్ నిర్వహించింది. ఈ జాబర్స్ మీట్ జేకే కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా జరిగింది. జేకే కనెక్ట్ కార్యక్రమం దేశ వ్యాప్తంగా ఉన్న టైర్ 2 & 3 నగరాలలో నిర్వహించబడుతుంది. ముఖ్యమైన భాగస్వాములతో జాబ్బర్లు, స్టేషనర్లు, రిటైలర్లు వంటి ప్రధాన భాగస్వాములతో సంబంధాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. తద్వారా జేకే దేశవ్యాప్త వ్యాప్తిని మరింత బలపరుస్తుంది.

## నారువ హైస్కూల్ ప్రధానోపాధ్యాయునిపై ఫిర్యాదు



రణస్థలం, సెప్టెంబరు 4 ప్రభాతవార్త : మండలంలోని నారువ హైస్కూల్ ప్రదానోపాద్యాయులు ఎమ్.భాస్కరరావు గ్రామ రాజకీయాల్లో జోక్యం చేసుకొని గ్రామంలో వివాదాలకు కారణ మౌతున్నారని గ్రామస్తులు విలేకర్లకు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడంతో పాటు మండల విద్యాశాఖాధికారి ఎ.త్రినాధ రావుకు కూడా పిర్యాదు చేశారు. ప్రదానోపాద్యాయులు సమయపాలన పాటించడం లేదని, ఇటీవల జరిగిన విద్యాకమిటీ ఎన్నికల్లో ఒకవైపే కొమ్ముకాసారని, 6 ఏళ్లుగా స్కూల్‌లో ఆయాగా పని చేస్తున్న దళిత మహిళను ఎటువంటి కారణం లేకుండా తొలగిస్తున్నారని, గత ప్రభుత్వం హయాంలో నాడు..నేడు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన స్కూల్ అభివృద్ధి పనుల్లో ప్రదానోపాద్యాయుడు సమక్షంలో అవకతవకలు జరిగినట్లు పిర్యాదులో పెర్కొన్నారు.

**వివరణ :** ఈ విషయంపై నారువ హైస్కూల్ ప్రదానోపాద్యాయులు ఎమ్ భాస్కరరావును 'ప్రభాతవార్త' వివరణ కోరగా తాను ఎవరికి కొమ్ముకాయలేదని, తాను ఎటువంటి అవకతవకలకు పాల్పడలేదని, విద్యాకమిటీ చైర్మన్ ఆదేశాలకు లోబడి చేస్తున్నామని తెలిపారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : మండలంలోని సైలాడ సచివాలయాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రవికుమార్ సచివాలయంకు వెళ్లినప్పటికి వెల్ఫేర్ అసిస్టెంట్ ఒక్కరే ఉన్నారు. మిగతా సిబ్బంది ఎక్కడ ఉన్నారని ప్రశ్నించడంతో పొంతన లేని సమాధానం చెప్పడంతో వెంటనే ఎమ్మెల్యే రవికుమార్ ఈఓపీఆర్‌డి డి.గోవిందరావుకు సమాచారం ఇవ్వడంతో ఆయన వెంటనే సచివాలయానికి వచ్చి వివరణ ఇచ్చారు. అనంతరం మరో 10 నిమిషాల తర్వాత సచివాలయ ఇన్‌చార్జ్ కార్యదర్శి వచ్చారు. సచివాలయ సిబ్బంది సంతకాలు పెట్టి తమ సొంత పనులు చూసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. సచివాలయ సిబ్బందిని అప్పటి వైకాపా ప్రభుత్వం నియమించింది. ఏ మండలం ఉద్యోగులు ఆ మండలంలో పని చేయడం వల్ల ఉద్యోగులు ఎఫ్ఆర్ఎస్ వేసి ఇంటికి వెళ్లి సొంత పనులు చేసుకుంటున్నారని విమర్శలు గత కొన్ని నెలల నుంచి వినిపిస్తున్నప్పటికీ మండలస్థాయి అధికారులు పట్టించుకోకపోవడం వల్ల ఈ సచివాలయ వ్యవస్థ భ్రష్టు పట్టిందని ఆయా గ్రామ ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఏ సచివాలయం చూసినా హాజరు మాత్రం ఉంటుంది. కానీ సచివాలయానికి ఎవరు వెళ్లినా సంబంధిత సిబ్బంది కనించరని ఆయా గ్రామాల ప్రజల ఆరోపణ. ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేయడంతో సచివాలయంలో ఉన్న లోపాలను బయటపడ్డాయని పరిసర ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయంపై సాయంత్రం ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే రవికుమార్ సచివాలయ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. సచివాలయ సిబ్బంది అందుబాటులో లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తానని, అందుబాటులో లేని సిబ్బందిపై చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ విషయంపై ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావుని వివరణ కోరగా సమయానికి రాని సిబ్బందిపై మెమోలు జారీ చేస్తానని వారిచ్చిన సమాధానంపై చర్యలు ఉంటాయని అన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థులు



రణస్థలం, సెప్టెంబరు 4 ప్రభాతవార్త : మండలంలోని కొండములగాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ (వృత్తి, నైపుణ్య విద్య) చదువుతున్న 30మంది విద్యార్థులకు 1992 సంవత్సరం నుంచి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా వారి ఆర్థిక సౌజన్యంతో ప్రతీ విద్యార్థికి రెండు జతల చొప్పున యూనిఫామ్ దుస్తులను కళాశాల ప్రిన్సిపాల్ జె.విజయలక్ష్మి చేతుల మీదగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు సామాజిక బాధ్యతగా మెలిగి ప్రస్తుత విద్యార్థులకు యూనిఫామ్ దుస్తులను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కళాశాలలో గత 30 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఒకేషనల్ అధ్యాపకులు కె.జగదీష్ పాత్రో, వై.శ్రీనివాసరావులు కళాశాల అభివృద్ధికి, విద్యార్థులను కళాశాలలో చేర్పించేందుకు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో వారు ముందు వరుసలో ఉంటారని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చదువు విలువ తెలిసిన మేము ఎన్నో రంగాల్లో స్థిరపడ్డామని కళాశాల రుణం తీర్చుకోవాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అలాగే పూర్వ విద్యార్థి డి.కుమారస్వామి కళాశాలకు కంప్యూటర్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరావు, బి.సురేంద్ర, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## సినిమాహాల్‌లో సౌకర్యాలు లోపిస్తే థియేటర్లు సీజ్



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : సినిమాహాళ్లలో సౌకర్యాలు లోపిస్తే థియేటర్లు సీజ్ చేస్తామని పలాస ఆర్డీఓ భరత్ నాయక్ హెచ్చరించారు. ఆయన స్థానిక ఎల్‌మ్యాక్స్ థియేటర్ మరియు ఎం.తోటూరు పూర్ణ థియేటర్‌ను తనిఖీ చేశారు. హాళ్లలో పారిశుధ్యం మెరుగుపర్చాలని, తాగునీరు అందుబాటులో ఉండాలని, టాయ్‌లెట్లు పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. ప్రేక్షకులకు అసౌకర్యాలు కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో తహశీల్దార్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. పూర్ణ థియేటర్ యజమాని పూర్ణ చంద్ర రౌళో, ఎల్‌మ్యాక్స్ యజమాని దేవిదత్ త్రిపాఠి (తుట్టు)లకు తగు సూచనలు చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో ఈ-పంట నమోదుపై వీఆర్వోలు, వ్యవసాయాధికారులు, వ్యవసాయ సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలు మృతి



బూర్జ, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన మజ్జి నర్సమ్మ (65) అనే వృద్ధురాలు శ్రీకాకుళం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించారు. స్థానికుల కథనం ప్రకారం నరసమ్మ సిఎస్‌పి రోడ్డుపై నడిచి వెళ్తుండగా వెనుక నుంచి అతి వేగంతో వస్తున్న ద్విచక్ర వహనం ఢీకొనడంతో ఆమె తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వడంతో ఆ వాహనంలో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ వైద్యులు చికిత్స నిర్వహించారు. పరిస్థితి విషమించిందని చెప్పడంతో ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

## వైస్ చైర్‌పర్సన్ ఇంటిపై గుర్తు తెలియని వ్యక్తులు చేష్టలు




ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి ఇంటిపై గుర్తు తెలియని వ్యక్తులు కుర్రచేష్టలు చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. ఇంటి పక్కన ఉన్న షెడ్‌లో గల కారు వెనుక వైఎస్సార్ సీపీ రంగులతో ఉన్న లాబాల అనే అక్షరాలపై నల్లరంగు పూసారు. ఫకీరుపేట రోడ్డువైపు ముఖద్వారంగా ఉన్న ఇంటి గోడపై గల ఆంజనేయుడు, వినాయకుడు చిత్రపటాలపై నలుపురంగు పూసారు. గోడలపై మృత మరియు ఎక్స్ అని రాసారు. తన ఇంటి ఎదురుగా ఉన్న టాక్సీ ఆపరేటర్ల సంక్షేమ సంఘం విశ్రాంతి భవనం నిర్మిస్తుండడంతో ఇక్కడ ఏం పని చేస్తున్నారని ప్రశ్నించగా కొంత మంది డ్రైవర్లు తనతో వాగ్వివాదానికి దిగారని అన్నారు. ఎవరైనా ఎదురుగా తలపడాలని ఇటువంటి బెదిరింపులకు పాల్పడితే సహించేది లేదని చెప్పారు.

## వరద బాధితులకు 'చారిటీ బాక్సు' సాయం



విశాఖపట్నం, సెప్టెంబరు 4, ప్రభాత వార్త : విజయవాడను వరదలు ముంచెత్తాయి. వేలాది కుటుంబాలు వరదలలో చిక్కుకున్నాయి. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. వీరందరికి ఆహార పంపిణీ కోసం ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు తమవంతు పాటుపడుతున్నాయి. చారిటీ బాక్సు కూడా ఈ సేవలో భాగం కావాలని భావించింది. అందులో భాగంగా వరద ప్రభావిత ప్రాంతాలలో ఆహారం సరఫరా చేస్తున్న అక్షయ పాత్రకు చారిటీ బాక్సు తమవంతు సహాయం చేసింది. చారిటీ బాక్సు ప్రతినిధులు ఆ సంస్థ ప్రతినిధి యదురాజా దాసకు రూ.11116 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చారిటీ బాక్సు కోశాధికారి పొట్నూరు వెంకట శివ ప్రసాద్ మాట్లాడుతూ ఇది అతిపెద్ద విపత్తు అన్నారు. ఎవరూ ఊహించనదన్నారు. మానవతా దృక్పథంతో వరద బాధితులకు ఆహారం అందించడం తక్షణ కర్తవ్యం అన్నారు. అందుకే ఆహార పంపిణీలో భాగం కావాలని భావించామన్నారు. చారిటీ బాక్సు తరుపున తమవంతు సహాయంగా ఈ చెక్కును అందజేశామన్నారు. మూడేళ్ల క్రితం గోదావరికి వరదలు వచ్చినప్పుడు కూడా సహాయం చేశామన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా చారిటీ బాక్సు ప్రతినిధి వెంకట రమణ మాట్లాడుతూ చేసే సహాయం చిన్నదా, పెద్దదా అని ఆలోచించకుండా, అది ఎంతవరకు అర్హులకు అందుతున్నది అన్నదే ప్రాధాన్యత అన్నారు. ఇంతవరకు అలానే చేస్తూ వచ్చామన్నారు. భవిష్యత్తులో కూడా ఈ పంథాను కొనసాగిస్తామన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే శక్తిని ప్రసాదించాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొంతం శ్రీకాంత్, అధ్యక్షులు లక్కోజు నూకరాజు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## రక్తహీనత లేని జిల్లాగా ఎదగాలి : కలెక్టర్ శ్యాంప్రసాద్



వీరఘట్టం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : రక్తహీనత లేని జిల్లాగా ఎదగాలని, రక్తహీనతను నియంత్రించేందుకు అన్ని వర్గాలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు. రక్తహీనత పరిస్థితిని ఎదుర్కొనేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామని చెప్పారు. వీరఘట్టం మండలంలో బుధవారం శ్యాంప్రసాద్ పర్యటించి హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన మన బడి మన తోట కార్యక్రమం, సంపూర్ణ పోషణ, అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మన బడి మన తోట కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో కలిసి విత్తనాలు నాటే కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయం నేర్చుకునేలా పిల్లలను ప్రోత్సహించాలన్నారు. జిల్లా గ్రామ పంచాయతీ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 1 నుంచి 7వ తేదీ వరకు సంపూర్ణ పోషణ అభియాన్ కార్యక్రమాన్ని ఆశావాహ జిల్లా కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై అన్ని స్టాల్స్‌ను పరిశీలించారు. స్టాల్స్‌లో పోషక విలువలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రక్తహీనత నియంత్రణ లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు. రక్తహీనత ఉన్న వారిని గుర్తించి సమస్యను పరిష్కరించడానికి శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. గర్భిణీల నమోదులో జాప్యం చేయరాదని, తద్వారా సమస్యను సులభంగా పరిష్కరించవచ్చని తెలిపారు. గ్రామాల్లో సిహెచ్‌డబ్ల్యులు, ఎఎన్ఎంలు, అంగన్వాడీ వర్కర్లు, గర్భిణీలను గుర్తించడంతో పాటు సంపూర్ణ పోషణ కింద పౌష్టికాహారం అందించాలని సూచించారు. అలాగే వీరఘట్టంలోని కంపోస్టు యూనిట్ (సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్)ను పరిశీలించారు. సిబ్బంది కృషిని అభినందించి మోడల్ యూనిట్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. మండల సమాఖ్య స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా మార్టును జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ విక్రయిస్తున్న వస్తువులను పరిశీలించి సభ్యులతో ముఖాముఖి మాట్లాడారు. విక్రయాలు, ఇతర మౌళిక వసతులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి గార పగడాలమ్మ, ఇన్‌చార్జ్ జిల్లా గ్రామ పంచాయతీ అధికారి కె.రామచంద్రరావు, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.సత్యంనాయుడు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం.వినోద్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారిణి ఎంఎన్‌రాణి, తహశీల్దార్ చందక సత్యనారాయణ, ఎంపీడీఓ వై.వెంకటరమణ, ఎంఈఓలు ఆనందరావు, గౌరునాయుడు, ఏపీఓ జిసత్యంనాయుడు, ఏపీఎం శివుని నాయుడు, ఐసిడిఎస్ పీఓ సిమ్మాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల పాటు విద్యుత్ అంతరాయం

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : మున్సిపాలిటీ మరియు మండలం పరిధిలో ఎఎస్‌పేట, పురుషోత్తపురం గ్రామాలు మరియు ముచ్చింద్ర, కేదారిపురం గ్రామాల్లో రెండు రోజుల పాటు విద్యుత్ అంతరాయం ఉంటుందని పలాస ఈఈ పి.యోగేశ్వరరావు చెప్పారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు కారణంగా గురు మరియు శుక్రవారాల్లో ఉదయం 9నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## వృద్ధురాలికి ఆశ్రమం కల్పించిన సీతయ్య ఫౌండేషన్



కంచిలి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : కవిటి మండలం కుసుంపురం గ్రామానికి ఆనుకుని ఉన్న గుసురుపుట్టుగకు చెందిన వృద్ధురాలు గుసురు జోగమ్మ (80) తన కాయకష్టంతో ఇంత కాలం నిరాధర జీవితాన్ని కొనసాగించింది. నా అనేవాళ్లు లేక ఒంటరై వయోభారంతో శేష జీవితాన్ని గడుపుతున్న వృద్ధురాలు పరిస్థితిని చూసి తోటి గ్రామస్తులు సీతయ్య ఫౌండేషన్‌కు వృద్ధాశ్రమం వారికి తెలియజేయగా మానవతా దృక్పథంతో స్పందించిన సీతయ్య ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ బుధవారం ఆ వృద్ధురాలికి ఆశ్రయం కల్పించి అన్నదాన సేవతో పాటు ఆమెకు సహాయంగా కావల్సిన వస్తువులను సమకూర్చారు. వృద్ధురాలికి ఆశ్రయం కల్పించి సేవలో తరించిన సహచర సభ్యులు సానా గణేష్‌కు సీతయ్య ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నారాయణవలస గ్రామ సమస్యలపై

## స్పందించిన సర్పంచ్ బావాజీనాయుడు



నరసన్నపేట, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : నరసన్నపేట మండలం కరగాం గ్రామ పంచాయతీ పరిధిలోని నారాయణవలస ప్రజల సమక్షంలో సర్పంచ్ పంగ బావాజీనాయుడు గ్రామంలో గల రోడ్లు, మురుగు కాలువలు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణవలస గ్రామంలో రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చడానికి గాను మరియు స్కూల్ భవనం వద్ద నడకదారిని ఏర్పాటు చేయుటకు గాను సుమారు 20 లోడుల గ్రావెల్ మరియు 20 లోడుల స్టోన్ క్రషర్ డస్ట్ అవసరం ఉందని గుర్తించి ఈ పనులన్నింటిని వారం రోజుల్లోగా పూర్తయ్యే విధంగా తగిన ఏర్పాటు చేస్తామని నారాయణవలస ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, గ్రామపెద్దలు, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ షెడ్స్ పరిశీలన




కంచిలి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : మండలంలోని కత్తివరం, పెద్దశ్రీరాంపురం, మండపల్లి గ్రామ పంచాయతీల్లో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ (ఎస్‌డబ్ల్యుపిసి) షెడ్స్‌ను ఎంపీడీఓ పరిశీలించి వీటిని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందున త్వరితగతిన పూర్తి చేసి అన్ని గ్రామ పంచాయతీల్లో అక్టోబర్ 2 నాటికి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలని దీనికి అందరు పంచాయతీ సర్పంచ్‌లు సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఎన్.వినోద్ కుమార్, బి.చైతన్య, సర్పంచ్‌లు బి.సుమన్, కత్తివరం సర్పంచ్ ప్రతినిధి డి.ధర్మారావు పాల్గొన్నారు.

## మహల్పడ లేఅవుట్‌ను పరిశీలించిన ఆర్డీఓ

కంచిలి, సెప్టెంబర్ 4 ప్రభాతవార్త : కంచిలి మండలం బొగాబెణి పంచాయతీ గల మహల్పడ లేఅవుట్‌ని పలాస ఆర్‌డిఓ భరత్‌నాయక్ కంచిలి తహశీల్దార్ వై.జయలక్ష్మిలు పరిశీలించారు. లేఅవుట్ ఆనుకుని ప్రభుత్వ భూమి కూడా ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గనప సింహాచలం, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవకు చిరునామా వరం కుటుంబం

- రిమ్స్ అన్నపూర్ణ సేవకు రూ.25 వేలు విరాళం - చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, సెప్టెంబర్ 4, ప్రభాత వార్త : దివంగత మాజీ మున్సిపల్ చైర్మన్ అంధవరపు వరహానర్సింహం కుటుంబ సభ్యులు నిస్వార్థ సేవకు చిరునామా నిలుస్తున్నారని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. వరం జయంతిని పురస్కరించుకొని నగరంలోని రిమ్స్ ఆసుపత్రి ఆవరణలో నిర్వహిస్తున్న రిమ్స్ అన్నపూర్ణ సేవకు వరం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గొండు శంకర్ ద్వారా రూ.25వేలు చెక్కును బుధవారం అందజేశారు. వరం పేరిట ప్రతీ ఏడాది విరాళం అందిస్తున్నందుకు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రోగుల సహాయకులకు మధ్యాహ్నం, రాత్రి రెండు పూటలా నిస్వార్థంగా గత 12 ఏళ్లుగా ఆహారం అందజేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ రోగులకు, గర్భిణులకు, బాలింతలకు వేడినీటిని అందించడం, వారికి తోడుగా వచ్చే సహాయకులకు ఆహారం అందించడం గొప్ప విషయమని కొనియాడారు. అన్నదానం మహాదానంతో సమానమని చెప్పారు. మనిషి కడుపారా అన్నం తిని సంతృప్తి చెందుతాడని దానికి మించిన సేవ మరొకటి లేదని పేర్కొన్నారు. రిమ్స్ అన్నపూర్ణ సేవకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వరం కుటుంబ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతి, కుమారులు అంధవరపు ప్రసాద్, అంధవరపు సంతోష్‌తో పాటు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యుఎస్ ఓపెన్‌లో బోపన్న ఔట్



**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ యూఎస్ ఓపెన్-2024లో సెమీస్‌కు చేరి ఆశలు రేకెత్తించిన భారత్ వెటరన్ టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న జోడీ తీవ్ర నిరాశ మిగిల్చింది. భారత్ కాలమానం ప్రకారం మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ సెమీ ఫైనల్లో 8వ సీడ్ బోపన్న- ఇండోనేషియాకు చెందిన లల్దిలా సుత్జిజాది ద్వయం 3-6, 4-6 తేడాతో అమెరికా జంట డోనాల్డ్ యంగ్ టేలర్ టౌన్ సెండ్ జోడీ చేతిలో ఓటమిపాలైంది. ఈ పరాజయంతో రోహన్ బోపన్న పోరాటం ముగిసింది. ఇప్పటికే పురుషుల డబుల్స్‌లోనూ బోపన్న నిష్క్రమించాడు. క్వార్టర్స్‌లో 8వ సీడ్ బోపన్న-సుజియాది ద్వయం 7-6 (7-4), 2-6, 10-7తో నాలుగో సీడ్ ఆస్ట్రేలియాకు చెందిన మాథ్యూ ఎబ్డెన్-చెక్ రిపబ్లిక్‌కు చెందిన క్రెజికోవా జోడీపై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో బోపన్న జోడీ 6 ఎస్‌లు, 27 విన్నర్లు కొట్టింది. కాగా మహిళల, పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్లు ముందంజ వేశారు. జానెక్ సినర్, ఇగా స్వియెటెక్ క్వార్టర్ ఫైనల్స్‌లో అడుగు పెట్టారు. నోవాక్ జొకోవిచ్, అల్కారజ్ నిష్క్రమణతో టైటిల్‌పై అంచనాలున్న వరల్డ్ నెంబర్ వన్ సినర్ అతి కష్టం మీద ప్రీ కార్వర్టర్స్ దాటాడు. 14వ సీడ్ టామీ పాల్‌తో జరిగిన పోరులో తొలి రెండు సెట్లను టైబ్రేకర్‌లో గెలుచుకున్న సినర్ చివరకు 7-6 (7/3), 7-6 (7/5), 6-1తో గట్టెక్కి ఊపిరి పీల్చుకున్నాడు. సెమీస్ బెర్త్ కోసం మాజీ విజేత డానిల్ మెద్వెదవ్‌తో సినర్ అమీతుమీ తేల్చుకోనున్నాడు. ఇక మహిళల సింగిల్స్‌లో 6వ గ్రాండ్‌స్లామ్ వేటలో ఉనన నెంబర్ వన్ క్రీడాకారిణి స్వియటెక్ 6-4, 6-1తో 16వ సీడ్ లుడ్మిలా సామ్‌సనోవాను ఓడించి క్వార్టర్స్‌కు క్వాలిఫై అయింది. ఈ క్వార్టర్స్‌లో 6వ సీడ్ జెస్సికా పెగులాతో తలపడనుంది.

## భారత్ క్రికెట్ సెలక్షన్ కమిటీలో అజయ్

**ఢిల్లీ:** భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) పురుషుల సెలెక్షన్ కమిటీలో కీలక మార్పు చోటు చేసుకుంది. అజిత్ అగార్కర్ సారథ్యంలోని ఈ సెలెక్షన్ కమిటీలో క్రికెట్ అడ్వైజరీ కమిటీ ఆఫ్ బిసిసిఐ ఎంపిక చేసింది. ఒక సభ్యుడిని మార్చింది. సెలెక్షన్ కమిటీకి మాజీ వికెట్ కీపర్‌ను తీసుకుంది. టీమిండియా మాజీ వికెట్ కీపర్ అజయ్ రాత్రాను సెలక్టర్‌గా ఎంపిక చేసింది. ప్రస్తుత సెలెక్టర్ సలీల్ అంకోలా స్థానంలో అజయ్‌ను భర్తీ చేసింది.
టీమిండియా చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, సలీల్ అంకోలా ఇద్దరూ వెస్ట్ జోన్‌కు చెందినవారే కావడం విశేషం. అజయ్ రాత్రా నార్త్ జోన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అంతర్జాతీయ మ్యాచ్‌లతో పాటు, దేశవాళీ క్రికెట్ ఆడాడు. భారత్ తరపున 6 టెస్ట్‌లతో పాటు, 12 వన్డేలకు ప్రాతినిధ్యం వహించాడు. హర్యానుకు చెందిన అజయ్ 90 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి 4,000 పరుగులు చేశాడు. వికెట్ కీపర్‌గా 200 డిస్‌మిసల్స్‌లో భాగమయ్యాడు.

## ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్ షెడ్యూల్ విడుదల

### అక్టోబరు 18న హైదరాబాద్‌లో ప్రారంభం

ఢిల్లీ: ప్రీమియర్ కబడ్డీ లీగ్ (పికెఎల్)-2024 సీజన్ 11కు సంబంధించి షెడ్యూల్ విడుదలైంది. అక్టోబరు 18వ తేదీ నుండి ఈ లీగ్ ప్రారంభం కానుంది. గత సీజనులో 12 వేర్వేరు నగరాల్లో నిర్వహించగా, ఈ సారి మాత్రం ఈ సారి ఈ మెగా టోర్నీ మూడు ప్రాంతాల్లోని వేదికల్లో ఈ కబడ్డీ లీగ్ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. ప్రొ కబడ్డీ లీగ్-2024 సీజను మ్యాచ్‌లు హైదరాబాద్, నోయిడా, పుణె వేదికగా జరగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం 12 జట్లు పాల్గొనున్నాయి. మొదటి అంచె పోటీలు అక్టోబరు 18వ తేదీ నుండి హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానున్నాయి. ఆ తర్వాత నవంబరు 10 నుండి నోయిడాలో, డిసెంబరు 3 నుండి పూణెలో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు.అయితే ప్లేఆఫ్ తేదీలు, వేదికను ప్రకటించలేదు.

# మెగా ఆక్షన్‌కు సన్ రైజర్స్ రెడీ

## నలుగురు ప్లేయర్ల రిటైన్

## ఆర్టీఎమ్ కింద అభిషేక్ లేక ట్రావిస్

### ఐపిఎల్‌కు హైదరాబాద్ ఫ్రాంచైజీ ప్లాన్




**ఢిల్లీ:** ఐపీఎల్-2025 సందర్భంగా త్వరలో జరగనున్న మెగా వేలానికి సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ సమాయుత్తమవుతోంది. ఇందుకు అనుగుణంగా ఆ ఫ్రాంచైజీ సిఇఒ కావ్యమారన్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. ఐపీఎల్-2024 సీజనులో అసాధారణ ప్రదర్శనతో ఫైనల్‌కు చేరి తృటిలో టైటిల్ చేజార్చుకున్న సన్ రైజర్స్ రన్నరప్‌గా నిలిచింది. 2016, 2018 సీజన్ల తర్వాత సన్ రైజర్స్ హైదరాబాద్ మెరుగైన ప్రదర్శన ఈ ఐపీఎల్ 2024 సీజనులోనే చేసింది. ప్యాట్ కమిన్స్ సారథ్యంలో సన్ రైజర్స్ దుమ్మురేపింది. విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆల్‌టైమ్ రికార్డు స్కోరు నమోదు చేసింది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, నితీస్ కుమార్‌రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక స్కోర్ రికార్డు అందుకుంది. ఈ అసాధారణ ప్రదర్శన నేపథ్యంలోనే మెగా వేలాన్ని సన్ రైజర్స్ హైదరాబాద్ వ్యతిరేకించింది. కనీసం 8 మంది ఆటగాళ్లను అయినా రిటైన్ చేసుకునే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేసింది. కానీ మెగా వేలం నిబంధన ప్రకారం నలుగురిని మాత్రమే రిటైన్ ( జట్టులో అట్టిపెట్టుకోవడం) చేసుకుప అవకాశం ఉంది. ఇప్పటి వరకూ అయితే భారత్ క్రికెట్ బోర్డు ఇంకా రిటెన్షన్ పాలసీని ప్రకటించ లేదు. ఇక నలుగురికి మాత్రమే అవకాశం ఇస్తే సన్ రైజర్స్ హైదరాబాద్ తమ టీమ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌తో పాటు, అనామక ప్లేయర్ నితీస్ కుమార్‌రెడ్డి, విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ, హెన్రీచ్ క్లాసెన్‌లను రిటైన్ చేసుకునేందుకు ఫ్రాంచైజీ దాదాపు ఒక నిర్ణయానికి వచ్చింది. విదేశీ ఆటగాళ్ల కోటాలో (ఆర్‌టీఎం) మరో ప్లేయర్‌ను తీసుకునే అవకావం ఇస్తే నటరాజన్, ట్రావిస్ హెడ్‌ల్లో ఒకరిని తీసుకోనుంది. ఇక సన్ రైజర్స్ రిటైన్ చేసుకునే తొలి ప్లేయర్ ప్యాట్ కమిన్స్. అప్‌కమింగ్ సీజనులోనూ అతన్నే కెప్టెన్‌గా కొనసాగించనుంది. అయితే సన్ రైజర్స్ రిటైన్షన్‌కు కమిన్స్ కమిట్ అవుతాడా లేదా అనేది ప్రశ్నార్థకంగానే ఉంది. మెగా వేలం సమయంలో ప్యాట్ కమిన్స్ దూరంగా ఉండటం సర్వసాధారణంగా చేస్తుంటాడు. మినీ వేలం సందర్భంగ రీ ఎంట్రీ ఇస్తూ భారీ ధరను సొంత చేసుకోవడం కమిన్స్ లాజిక్. ఇక రిటైన్షన్ లిస్ట్ ఓ అనామక ప్లేయర్‌ను తీసుకోవాలనే రూల్ ఉంది. అది ఈసారి కూడా అమలు చేస్తే సన్ రైజర్స్ ఆ ఆప్షన్ కింద నితీష్ కుమార్‌రెడ్డిని ఎంచుకుంటుంది. నాలుగో ప్లేయర్‌గా అతడిని రిటైన్ చేసుకుంటుంది. అలాగే మూడో రిటైన్షన్‌గా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మను సన్ రైజర్స్ ఎంచుకోనుంది. ఈ ఏడాది జరిగిన ఐపీఎల్‌లో అతను అసాధారణ ప్రదర్శన కనపరిచాడు. కాగ విధ్వంసకర వికెట్ కీపర్ హెన్రీచ్ క్లాసెన్‌ను కూడా కొనసాగించాలని నిర్ణయించుకుంది. విధ్వంసకర బ్యాటింగ్‌తో పాటు, వికెట్ కీపింగ్ జట్టుకు కలిసి రానుందని భావిస్తోంది.

## భారత్‌కు మరో రజతం




### షాట్‌పుట్‌లో సచిన్‌కు పతకం

**ఢిల్లీ:** పారాలింపిక్స్‌లో భారత్ షట్లర్ల హవా కొనసాగుతోంది. దీంతో భారత్ ఖాతాలో పతకాల జోరు సాగుతోంది. పారాలింపిక్స్ తాజా ఎడిషన్‌లో భారత్ ఖాతాలో పతకాల సంఖ్య 21కి చేరింది. వీటిలో 3 స్వర్ణ పతకాలు, 8 రజత పతకాలు, 10 కాంస్య పతకాలు ఉన్నాయి. ఇక పారా ఒలింపిక్స్‌లో బుధవారం ప్రపంచ ఛాంపియన్ సచిన్ జలారి పురుషుల షాట్‌పుట్ ఎఫ్46 ఈవెంట్‌లో రజతం గెలిచాడు. ఈ ఈవెంట్లో కెనడాకు చెందిన గ్రెగ్ స్టువర్ట్ 16.38 మీటర్ల దూరం షాట్ విసిరి స్వర్ణం గెలవగా, సచిన్ 16.32 మీటర్లు దూరం విసిరి రెండో స్థానంలో నిలిచాడు. తద్వారా పారాలింపిక్స్‌లో భారత్ ఖాతాలో 21వ పతకం చేరింది. ఇక ఇదే ఈవెంట్లో సచిన్‌తో పాటు, పోటీ పడిన భారత్ అథ్లెట్లు మొహ్మద్ యాసిర్, రోహిత్ కుమార్ వరుసగా 8, 9వ స్థానాల్లో నిలిచారు. కాగా పారాలింపిక్స్‌లో ఇప్పటి వరకూ పతకాలు గెలిచిన భారత్ అథ్లెట్లు స్వర్ణ పతకాలు:అవని లేఖరా-ఉమెన్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్, నితీశ్ కుమార్-బ్యాడ్మింటన్ మెన్స్ సింగిల్, సుమతిత్ అంటిల్-మెన్స్ జావెలిన్ త్రో, రజతం: శరద్ కుమార్-మెన్స్ హై జంప్, అజిత్ సింగ్-మెన్స్ జావెలిన్ త్రో, సుహాస్ యతిరాజ్-బ్యాడ్మింటన్ మెన్స్ సింగిల్స్, తులసిమతి మురుగేశన్-బ్యాడ్మింటన్ ఉమెన్స్ సింగిల్స్, యోగేశ్ కతూనియా-మెన్స్ డిస్కస్ త్రో, మనీశ్ నర్వాల్-పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్, కాంస్యం: మరియప్పన్ తంగవేలు-మెన్స్ హై జంప్, సుందర్‌సింగ్ గుర్జార్-మెన్స్ జావెలిన్ త్రో, దీప్తి జివాంజి-ఉమెన్స్ 400 మీటర్ల పరుగు, మనీషా రామదాస్-బ్యాడ్మింటన్ ఉమెన్స్ సింగిల్స్, శీతల్ దేవి, రాకేశ్‌కుమార్-మిక్స్‌డ్ కాంపౌండ్ ఓపెన్ ఆర్చరీ, మోనా అగార్వాల్-ఉమెన్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్, ప్రీతి పాల్-ఉమెన్స్ 100 మీటర్ల పరుగు, రుబీనా ఫ్రాన్సిస్-ఉమెన్స 10 మీటర్ల ఎయిర్ పిస్టర్, ప్రీతి పాల్-ఉమెన్స్ 200 మీటర్ల పరుగు.

## టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పాక్‌కు షాక్

### టాప్ 3లో భారత్

**ఢిల్లీ:** టెస్ట్ ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. 56 ఏళ్ల తర్వాత అప్పటి స్థానం మళ్లీ రిపీట్ అయింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) బుధవారం టెస్ట్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఇందులో పాక్ స్థానం దిగజారిపోయింది. ఇప్పటికే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పట్టికలో 8వ స్థానానికి పడిపోయిన పాక్ టీమ్‌కు మరోసారి షాక్ తగిలింది. ఐసీసీ విడుదల చేసిన ర్యాకింగ్స్‌లో ఏకంగా 8వ పొజిషన్‌కు దిగజారింది.అయితే 1965 తర్వాత ఈ ర్యాంకింగ్స్‌లో పాక్‌ఇప్పుడు ఈరకంగా కిందకుపడిపోవడం గమ నార్హం. స్వదేశంలో సిరీస్ ఓటమి కారణంగా పాకిస్థాన్‌కు పాయింట్లు తగ్గిపోయాయి. బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌కు ముందు పాక్ ఆరోస్థానంలో ఉండేది. అయితే వరుసగా రెండు మ్యాచ్‌ల్లోనూ ఓటమి వల్ల 2 పాయింట్లు కిందికి దిగజారిందని ఐసీసీ ఒక ప్రక టనలో వెల్లడించింది. అయితే ప్రస్తుతం 76 పాయింట్లతో పాకిస్థాన్ 8వ ర్యాంకులో ఉండగా, ఆస్ట్రేలియా 124 పాయింట్లు, భారత్ 120 పాయింట్లు, ఇంగ్లాండ్ 108 పాయిట్లతో టాప్ 3 స్థానంలో ఉన్నాయి. లార్డ్స్ వేదికగా 2025 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ జరగనుంది. ఈ నేపథ్యంలో పాయింట్ల పట్టికలో టాప్-2లో నిచిన జట్లు ఫైనల్‌లో తలపడేందుకు బరిలోకి దిగుతాయి. అలా చూస్తే ఇప్పుడు ఈ లిస్ట్‌లో భారత్ 68.52 శాతం, ఆస్ట్రేలియా 62.50 శాతంతో తొలిరెండు స్థానాలను కైవసంచేసుకున్నాయి. ఇక న్యూజిలాండ్ 50 శాతంతో మూడో స్థానానికి పరిమితమవ్వగా, బంగ్లాదేశ్ ఏకంగా 45.83 శాతంతో నాలుగో సాథనానికి చేరుకుంది. ఇక ఇంగ్లండ్ 45 శాతంతో ఐదో పొజిషన్‌కు చేరుకోగా, పాకిస్తాన్ 19.05 శాతంతో ఏకంగా ఎనిమిదో స్థానానికి పడిపోయింది. ఈ పరిస్థితుల్లే వచ్చే ఏడాది మార్చి, ఏప్రిల్ నాటికల్లా ఏ రెండు జట్లు ఈ పాయింట్ల పట్టికలో ముందంజలో ఉంటాయో అవే టెస్టు ఛాంపియన్‌షిప్ కోసం బరిలోకి దిగుతాయి.

# వాణిజ్యం

# సెబి బాస్‌పై అధికారుల ఫిర్యాదు!

**ముంబై, సెప్టెంబరు 4:** సెబి చీఫ్ మాధబి పురీ బుచ్ వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. మొన్నటి వరకు అదాని షేర్ల వ్యవహారంతో, ఐసిఐసిఐ బ్యాంకు జీతభత్యాల విషయంలో వార్తల్లో నిలిచిన ఆమె తాజాగా సెబి అధికారులు చేసిన ఫిర్యాదులతో మరోసారి వివాదాల్లో నిలిచారు. బుచ్ ఆధ్వర్యంలోని కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ కార్యాలయంలో పని సంస్కృతిపై ఏకంగా సెబిఅధికారులే ఆమెపై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. టాక్సిక్ వర్క్ కల్చర్ గురించి సెబి అధికారులు ఆర్థిక మంత్రిత్వశాఖకు ఫిర్యాదు చేశారని పేర్కొంది. సమావేశాల్లో అరవడం, తిట్టడం, బహిరంగంగా అవమానించడం ఆనవాయితీగా మారిపోయిందని ఆ లేఖలో పేర్కొన్నారు. గ్రూప్ సభ్యులపై అసభ్య పదజాలం ఉపయోగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ప్రతీ నిమిషం టీమ్ సభ్యుల కదలికలను పర్యవేక్షిస్తున్నారని, అవాస్తవ లక్ష్యాలను విధిస్తున్నారన్నారు. దీంతో మానసిన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని, వర్క్ లైఫ్‌ని బ్యాలెన్స్ చేయలేకపోతున్నామని వాపోయారు. ఈ విషయంపై మేనేజ్‌మెంట్‌కు ఫిర్యాదు చేసినా ఏ విధమైన స్పందనా లేకపోవడంతోనే ఆర్థిక మంత్రిత్వ శాఖకు లేఖ రాసినట్లు వారు తెలిపారు. ఉద్యోగులేం మర మనుషులు కాదు కీ ఇవ్వగానే ఎక్కువ పని చేయడానికి అని లేఖలో రాసుకొచ్చారు. ఇంతకుముందు ఆఫీసులో ఉన్న మానసిక ఆరోగ్య సలహాదారు వద్దకు చాలా తక్కువ మంది వెళ్లేవారు. ఇప్పుడు ఆ సంఖ్య పెరిగిందన్నారు. గత 2-3యేళ్లలో సెబీపై ఉద్యోగులకు విశ్వాసం పోతోందని, భయం పెరుగుతోందని పేర్కొన్నారు. సెబి చరిత్రలోనే ఉద్యోగుల స్నేహపూర్వక విధానాలపై అధికారులు ఆందోళన వ్యక్తం చేయడం బహుశా ఇదే మొదటిసారి కావచ్చు. అయితే ఈ విషయంపై సెబి స్పందించింది. పని సంస్కృతిలో భాగంగా సమీక్షాసమావేశాలు నిర్వహించడంలో మార్పులు తీసుకొచ్చాం అని పేర్కొంది.



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఎగుమతిదారులకు వడ్డీ ప్రయోజనాలను అందించే వడ్డీ ఈక్వలైజేషన్ పథకాన్ని మరో నెల వరకు పొడిగించారు. ఈ పథకం సాధారణంగా ఆగస్టు 31తో ముగిసింది. దేశం నుంచి ఎగుమతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం షిప్‌మెంట్‌కు ముందు, తర్వాత రూపాయి ఎగుమతి క్రెడిట్‌పై వడ్డీ సమీకరణ పథకాన్ని సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(డిజిఎఫ్‌టి) ఒక నోటీసులో పేర్కొంది. అయితే ఈ పొడిగింపు ఎంఎస్ఎంఇ తయారీ ఎగుమతిదారులకు మాత్రమే

## ఎగుమతిదారులకు వడ్డీ సమీకరణ పథకం మరో నెల పొడిగింపు

వర్తిస్తుందని ప్రభుత్వం పేర్కొంది. ఇప్పుడు తాజా పెంపుదలతో ఎగుమతిదారులకు ప్రయోజనాలు కలగనున్నాయి. పలు రాయితీలు కూడా పొందుతారు. ఈ పథకం ఏప్రిల్ 1, 2015న ప్రారంభించగా, మార్చి 31, 2020 వరకుఐదేళ్లపాటు చెల్లుబాటుఅయింది. తర్వాత కేంద్ర మంత్రివర్గం డిసెంబర్ 8, 2023న, జూన్ 30 వరకు పథకం కొనసా గింపు కోసం రూ.2,500 కోట్ల అదనపు కేటాయింపులకు ఆమోదం తెలిపింది. మళ్లీ రెండు నెలల పథకాన్ని పొడిగించగా, అది ఆగస్టు 31తో ముగిసింది. ఇప్పుడు మరో నెలపాటు పొడిగించారు. ఈ పథకం ద్వారా వ్యక్తి గత ఎగుమతిదారులకు ప్రయోజనాలు సంవత్సరానికి రూ.10




కోట్లకు పరిమితం చేయబడ్డాయి. మరోవైపు జులైలో భారతదేశ ఎగుమతులు 1.5శాతం తగ్గి 33.98 బిలియన్ డాలర్లకు చేరుకోగా, వాణిజ్య లోటు 23.5 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-జులై మధ్య కాలంలో ఎగుమతులు 4.15 శాతం పెరిగి 144.12 బిలియన్ డాలర్లకు చేరుకోగా, దిగుమతులు 7.57 శాతం పెరిగి 229.7 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

## భారత్‌లో సింగపూర్ క్యాపిటా ల్యాండ్ పెట్టుబడులు..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:** ఆసియాలోని అతి పెద్ద విభిన్నమైన రియల్ ఎస్టేట్ సంస్థ సింగపూర్‌కు చెందిన క్యాపిటా ల్యాండ్ భారత్‌లో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా 2028 నాటికి భారత దేశ నిర్మాణ రంగంలో తమ వాటాను రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారత్‌లో 7.4 బిలియన్ సింగపూర్ డాలర్లు అంటే భారతీయ కరెన్సీలో 90,280 కోట్లకు పెంచాలని యోచిస్తోంది. భారత్‌లో తమ పెట్టుబడులు రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సింగపూర్ క్యాపిటా ల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూప్ సిఇఒ లీ చీ కూన్ ప్రకటించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. 2028 నాటికి 200 బిలియన్ సింగపూర్ డాలర్ల ఎఫ్‌యుఎంను సాధించాలనే కంపెనీ ప్రపంచ లక్ష్యానికి ఇది దోహదం చేస్తుందని తెలిపారు. నాణ్యమైన రియల్ నిర్మాణాల కోసం గ్లోబల్ కార్పొరేషన్లు, సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి భారత్ ఆకర్షిస్తోందని గ్రూప్ సిఇఒ లీ చీ కూన్ అన్నారు. భారతదేశంలో పునరుత్పాదక ఇంధనం, రియల్ ఎస్టేట్ ప్రైవేట్ క్రెడిట్ విభాగాల్లోకి ప్రవేశించడానికి అవకాశాలను తమ కంపెనీ అన్వేషిస్తుందని కూన్ తెలిపారు. క్యాపిటా ల్యాండ్ ఆసియాలోని అతిపెద్ద విభిన్నమైన రియల్‌ఎస్టేట్ గ్రూపులలో ఒకటి. సింగపూర్ కేంద్రంగా పని చేసే క్యాపిటా ల్యాండ్, పోర్ట్‌ఫోలియో కార్యాలయ భవనాలు, షాపింగ్ మాల్స్, పారిశ్రామిక పార్కులు, పారిశ్రామిక, లాజిస్టిక్స్ రియల్ ఎస్టేట్ వంటి అనేక రకాల రియల్ ఎస్టేట్ వర్గాల్లో విస్తరించి ఉంది. వాణిజ్య సముదాయాలు, పట్టణాభివృద్ధి, సర్వీస్ అపార్ట్‌మెంట్‌లు, హోటళ్లు, దీర్ఘకాలిక అద్దె అపార్ట్‌మెంట్‌లు, నివాస భవనాలు నాణ్యమైన నిర్మాణాలు చేపడుతోంది. 30కిపైగా దేశాల్లోని 240 కంటే ఎక్కువ నగరాల్లో విస్తరించింది క్యాపిటాల్యాండ్. దాని ప్రధాన మార్కెట్‌లుగా సింగపూర్, చైనాలపై దృష్టిసారిస్తుంది. అయితే ఇది భారతదేశం, వియత్నాం, ఆస్ట్రేలియా, యూరప్, యునైటెడ్ స్టేట్స్ వంటి మార్కెట్‌లలోకి మెల్ల మెల్లగా విస్తరిస్తూనే ఉంది. ఇదిలా ఉండగా, గత నెలలో కంపెనీ భారతదేశంలో బిజినెస్ పార్క్ అభివృద్ధి కోసం ఒక నిధిని ప్రారంభించింది. ఇది నిర్వహణలో ఉన్న దాని నిధులకు 700 మిలియన్ సింగపూర్ డాలర్ల నిధులను విడుదల చేసింది.




## 'ఎక్స్' విలువ భారీ పతనం

**వాషింగ్టన్, సెప్టెంబర్ 4:** సామాజిక మాధ్యమం ఎక్స్ విలువ భారీగా పతనం అయినట్లు అమెరికా ఒక కథనంలో వెల్లడించింది. ఎలాన్ మస్క్ ఆయన ఇన్వెస్టర్ల గ్రూప్ మొత్తం నష్టం 24 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా వేసింది. 2022 అక్టోబర్‌తో పోలిస్తే దాదాపు 72 శాతం విలువ తగ్గిపోయింది. ఎక్స్ కొనుగోలులో కీలక పాత్ర పోషించిన ఎనిమిది అతిపెద్ద పెట్టుబడిదారులు మస్క్ పగ్గాలు చేపట్టిన తర్వాత మొత్తంగా 5 బిలియన్‌డాలర్లు కోల్పోయినట్లు పేర్కొంది. వీటిలో జాక్‌డోర్సె, లారీ ఎల్సిసన్, సైకియాకేపిటల్స్ పెట్టుబడులు ఉన్నాయి. ఎక్స్‌లో మాస్క్ తర్వాత అతిపెద్ద పెట్టుబడిదారుగా కింగ్ అల్వీద్ బిన్ తలాల్ నిలిచారు. ఆన వాటాల విలువ 1.9 బిలియన్ డాలర్లు. భవిష్యత్తులో ఎక్స్ నుంచి ఆదాయ వనరులు గణనీయంగా పెరుగుతాయని ఆయన విశ్వసిస్తున్నట్లు వాషింగ్టన్ పోస్టు పేర్కొంది. ఎక్స్ తీవ్ర నష్టాల బాట పట్టడానికి వాణిజ్య ప్రకటన దారులు దూరం కావడమే బలమైన కారణంగా తెలుస్తోంది. వాక్ స్వేచ్ఛపై తేలిగ్గా వ్యవహరించడంతో ఎక్స్‌కు పలు నియంత్రణ సంస్థల నుంచి సమస్యలు మొదలయ్యాయి. ఇలాంటి కారణాలతోనే బ్రెజిల్‌లో ఈ వేదికపై నిషేధం వేటు పడింది.



## ఐపిఒ బంపర్ లిస్టింగ్

**ముంబై, సెప్టెంబరు 4:** మార్కెట్లు పతనంలో కొనసాగుతున్నప్పటికీ, ఐపిఒలు మాత్రం గ్రాండ్ లిస్టింగ్ నమోదు చేస్తున్నాయి. దీంతో పెట్టు బడిదారులు డబ్బుల వర్షంలో మునిగి తేలుతున్నారు. ఏరోన్ కాంపోజిట్‌కంపెనీ షేర్లు 20శాతం ప్రీమియం ధర రూ.150 వద్ద విజయవంతంగా సబ్‌స్క్రిప్షన్ నమోదు చేసింది. వాస్త వానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఏరోన్ కాంపోజిట్ ఒక్కో షేరును రూ.125 గరిష్ట ధరకు ఇష్యూ చేయగా, రూ.150కి జాబితా అయ్యాయి. లిస్టింగ్ తర్వాత కూడా బలమైన పెరుగుదలను చూస్తోంది. ఇన్వెస్టర్లు షేర్ల కొనుగోలుకు దిగటంతో లిస్టింగ్ తర్వాత గరిష్టంగా రూ.157.50 స్థాయికి చేరుకుంది. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా మార్కెట్ల నుంచి రూ.56.10 కోట్లకు విజయవంతంగా సమీకరించింది. ఈ క్రమంలో ఐపిఒ ఆగస్టు 30 వరకు తెరిచి ఉంది. ఈ క్రమంలో కంపెనీ ప్రైస్ బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.121-125గా నిర్ణయించింది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.15.17 కోట్లను విజయవంతంగా సమీకరించిన కంపెనీ ఐపిఒలో మొత్తంగా 44.88 లక్షల తాజా షేర్లను విక్రయించింది. ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి సైతం మంచి స్పందనను పొందింది. ఐపిఒ నుంచి సేకరించిన నిధులను కంపెనీ సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం, అదనపు ఉత్పత్తి యూనిట్లను ఏర్పాటు చేయడానికి కంపెనీ ఉపయోగించాలని చూస్తోంది. ఫైబర్ గ్లాస్ రీన్ఫోర్స్డ్ పాలిమర్ ఉత్పత్తుల వ్యాపారంలో ఉన్న కంపెనీ




గత ఆర్థిక సంవత్సరంలో 29 ఫిబ్రవరి 2024 వరకు 9.42 కోట్ల రూపాయలు పన్నుల తర్వాత లాభాన్ని చూసింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో నష్టాల్లో ప్రారంభమైన మన సూచీలు, తర్వాత కాస్త కోలుకుని భారీ నష్టాల నుంచి గట్టెక్కాయి. ఇప్పటికే సూచీలు గరిష్ట స్థాయిలకు చేరిన నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు నష్టపోయాయి. ముఖ్యంగా ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టి వంటి షేర్లతో పాటు బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీలపై పడింది. చివరికి సెన్సెక్స్ 202.80 పాయింట్లు నష్టపోయి 82,352.64 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 81.15 పాయింట్లు క్షీణించి 25,198.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.98గా ఉంది. ఐసిఐసిఐ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇన్ఫోసిస్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్ అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.